ప్రచురణార్హమైన

భారత దేశ సర్వోన్నత న్యాయస్థానము
సివిల్ అప్పీలు అధికార పరిధి
సివిలు అప్పీలు నంబర్లు /2023

(యస్.యల్.పి.(సి) నంబర్లు.2373-2377/2020 నుండి ఉత్పన్నమైనది)

మెసర్స్ ట్రినిటీ ఇన్ ఫ్రాంవెంచర్స్ లిమిటెడ్ మరియు ఇతరులు ఇ.టి.సి.

.... అప్పీలుదారు(లు)

వర్సెస్

యం.యస్.మూర్తి మరియు ఇతరులు ఇ.టి.సి.

... ప్రతివాదు (లు)

సహితంగా

**సివిల్ అప్పీలు నంబరు. /2023**

(యస్.యల్.పి.(సి)నంబరు.24098/2022 నుండి ఉత్పన్నమైనది)

**సివిల్ అప్పీలు నంబర్లు. /2023**

(యస్.యల్.పి.(సి)నంబర్లు.8884-8887/2022 నుండి ఉత్పన్నమైనది)

**సివిల్ అప్పీలు నంబరు. /2023**

(యస్.యల్.పి.(సి)నంబరు.2203/2022 నుండి ఉత్పన్నమైనది)

**సివిల్ అప్పీలు నంబరు. /2023**

(యస్.యల్.పి.(సి)నంబరు.256/2022 నుండి ఉత్పన్నమైనది)

**సివిల్ అప్పీలు నంబర్లు. /2023**

(యస్.యల్.పి.(సి)నంబరు.8888-8891/2022 నుండి ఉత్పన్నమైనది)

**సివిల్ అప్పీలు నంబరు. /2023**

(యస్.యల్.పి.(సి)నంబరు.1584/2022 నుండి ఉత్పన్నమైనది)

**సివిల్ అప్పీలు నంబరు. /2023**

(యస్.యల్.పి.(సి)నంబరు.980/2022 నుండి ఉత్పన్నమైనది)

**సివిల్ అప్పీలు నంబరు. /2023**

(యస్.యల్.పి.(సి)నంబరు.8872/2022 నుండి ఉత్పన్నమైనది)

**సివిల్ అప్పీలు నంబరు.   /2023**

(యస్.యల్.పి.(సి)నంబరు./2022 నుండి ఉత్పన్నమైనది)

( డైరీ నంబరు.19266/2022 నుండి ఉత్పన్నమైనది)

తీర్పు

వి. రామసుబ్రమణియన్, న్యాయమూర్తి

స్పెషల్ లీవ్ పిటిషన్లు దాఖలు చేయడానికి డైరీ నంబరు.19266/2022లో అనుమతి మంజూరు చేయబడింది.

2. ఆలస్యం మాఫీ చేయబడింది.

3. అనుమతి  మంజూరు చేయబడింది.

4. బ్యాచ్ అర్జీలు దాఖలైన సివిల్ దావాలో వివేకవంతులైన సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును  తెలంగాణ హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం అంతర్-కోర్టు (ఇన్ట్రా-కోర్టు) అప్పీళ్లను ఖాయపరుస్తూ వెలువరించిన ఉమ్మడి ఉత్తర్వు పట్ల వ్యధిత తెలంగాణ రాష్ట్రం మరియు తృతీయ పక్షం వ్యక్తులతో సహా వివిధ పార్టీలు ఈ సివిలు అప్పీళ్లు దాఖలు చేయడం జరిగింది.

5.  ప్రస్తుత అప్పీలుదారులైన ఒక పక్షం వ్యక్తుల (మరియు తాము డిక్రీ ద్వారా హక్కులు కలిగి యున్నట్లుగా పేర్కొనేవారు) తరపున విద్యావంతులైన సీనియర్ న్యాయవాది శ్రీగోపాల్ శంకర్ నారాయణన్ వాదనలు  , డిక్రీ అమలును అడ్డుకునే (క్లెయిమ్ పిటిషనర్లు) మరియు హైకోర్టులో జయించిన వారి తరపున విద్యావంతులైన సీనియర్ న్యాయవాదులు శ్రీబి.ఆది నారాయణ రావు , శ్రీచందర్ ఉదయ్ సింగ్  , శ్రీరంజిత్ కుమార్ మరియు విద్యావంతులైన సీనియర్ న్యాయవాది శ్రీ సంతోష్ కృష్ణన్ , తెలంగాణ రాష్ట్ర తరపున విద్యావంతులైన సీనియర్ న్యాయవాది శ్రీ సి.యస్. శ్రీ వైద్యనాథన్ వాదనలు  , మరియు తృతీయ పక్షం వ్యక్తుల తరపున విద్యావంతులైన సీనియర్ న్యాయవాదులు శ్రీవి.వి.యస్.రావు  , శ్రీహేమేంద్రనాథ్ రెడ్డి మరియు విద్యావంతులైన సీనియర్ న్యాయవాది శ్రీకె.యస్. మూర్తి వాదనలు  , మరియు జోక్యం కోరుతూ దరఖాస్తు చేసుకున్న అసెట్

రీకన్స్ట్రక్షన్ కంపెనీ తరపున విద్యావంతులైన సీనియర్ న్యాయవాది శ్రీ దుష్యంత్ దవే వాదనలను విన్నాము.

## వాస్తవాల నేపథ్యం:

6. "ఆపరేషన్ పోల్" గా పేరు గాంచిన సైనిక చర్య ద్వారా 18-09-1948 తేదీన హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనమయ్యే వరకు హైదరాబాద్ ఒక రాచరిక రాష్ట్రంగా ఉండేది. అప్పటి వరకు హిజ్ ఎగ్జాల్టెడ్ హైనెస్ (హెచ్ ఈ హెచ్) నిజాం దాని పాలకుడు. ఔట్సోర్సింగ్ అనేది ఇరవయ్యవ శతాబ్దంలో మాత్రమే మనకు బాగా తెలిసిన విషయం అయితే ,హిజ్ ఎగ్జాల్టెడ్ హైనెస్ (హెచ్ ఈ హెచ్) నిజాం 200 సంవత్సరాల క్రితమే రక్షణ సేవలలో కూడా ఔట్ సోర్సింగ్ పద్ధతిని అవలంభించినట్లు తెలుస్తోంది. సాయుధ దళాలను అందించేందుకు మరియు వాటి నిర్వహణ కోసం ప్రజలకు కొన్ని భూముల్ని మంజూరు చేసే పద్ధతి నిజాంకు ఉన్నట్లు తెలుస్తోంది. అలా మంజూరు చేసిన భూములను "పాయిగా ఎస్టేట్" అనేవారు. ప్రస్తుత వివాదం ఖుర్షీద్ జా అనే పేరు గల వ్యక్తికి మంజూరు చేసిన పాయిగాకు సంబంధించినది మరియు ఆ మంజూరీ ఖుర్షీద్ జా పాయిగాగా గుర్తించబడింది. ప్రస్తుత వివాదం యొక్క స్వభావం మరియు స్వరూపం తెలుసుకోవడానికి చరిత్రలోకి తొంగిచూడటం సుసంగతం.

7. మీర్ ఖుమృద్దీన్ ఖాన్ (ఇతనికి అసఫ్ జా అన్న బిరుదు ప్రదానం చేయబడింది) మొగలుల భూస్వామ్య నాయకులలో ఒకరని మరియు 1713 నుండి 1721 వరకు దక్కన్ గవర్నరుగా ఉన్నారని తెలుస్తోంది. తరువాత ఆయన స్వాతంత్రం ప్రకటించి, హైదరాబాద్ లో అసఫ్ జాహి (రాజ) వంశాన్ని స్థాపించారు.

8. గ్రిబ్బుల్ తన హిస్టరీ ఆఫ్ దక్కన్ లో పేర్కొన్నట్టుగా , అసఫ్ జా తనతో పాటు తన వ్యక్తిత్వంతోను,మరియు భాగ్యంతోను అనుబంధం కలిగి ఉన్న మహమ్మదీయులు మరియు హిందువులు అయిన అనేక మంది అనుచరగణాన్ని తీసుకువచ్చాడు. సైనిక పదవీకాలం ముగిసిన మహమ్మదీయ అధికారులకు ఆయన జాగీర్లు లేదా ఎస్టేట్లు మంజూరు చేసి వాళ్లని తన జనరల్స్ గా నియమించుకున్నాడు. హిందువులు, ప్రధానంగా, రెవెన్యూ మరియు ఆర్థిక శాఖలకు చెందిన సర్కారీ పనులలో నియమించబడ్డారు. వాళ్ల సేవలకు ప్రతిఫలంగా వాళ్లకి కూడా ఆయన జాగీర్లను మంజూరు

చేశాడు మరియు పౌర లేదా సైనిక ప్రయోజనాల నిమిత్తం మంజూరు చేయబడిన ఈ జాగీర్లన్నీ వారసత్వంగా ఎంచబడ్డాయి.

9. ముస్లిం అనుచరగణంలో ప్రసిద్ధులు మహమ్మద్ అబుల్ ఖైర్ ఖాన్ కొన్ని తరాలపాటు ఔధ్ మరియుఆగ్రాలో స్థిరపడిన ఓ ప్రముఖ కుటుంబ సభ్యుడు , ఆయన యుద్ధాలలో విశిష్ట సేవలను అందించాడు మరియు నిజాం నుండి ఆయన అనేక సహాయ సహకారాలను మరియు గౌరవాలను అందుకున్నాడు. చివరికి ఆయన 'ఇమామ్ జంగ్' అన్న బిరుదుతో '6000 అశ్విక దళ కమాండర్'గా నియమించబడ్డాడు. ఆయన క్రీ.శ.1751లో మరణించాడు. ఆయన కుమారుడైన అబుల్ ఫతే ఖాన్ తండ్రి అడుగు జాడల్లో నడిచి అతి కొద్ది సమయంలోనే గొప్ప ప్రాముఖ్యతను సంతరించుకున్నాడు. అతని సేవలకు కూడా ప్రతిఫలం లభించింది మరియు తాజా గ్రాంట్లు మరియు సనద్ (దస్తావేజులు)ల కారణంగా అతని ఎస్టేట్ పెంపొందింది.

10. చివరికి 1198 హెచ్.(క్రీ.శ.1784)లో లేదా దాదాపుగా జాగీరుదారులు ఆ తర్వాత కొంత కాలంగా పాయిగా ఎస్టేట్లుగా పిలవబడే వాటితో దాదాపుగా ఏకీభవిస్తూ పాయిగా ఎస్టేట్లను పర్వానా (ఆజ్ఞా పత్రం) క్రింద నిజాం అలీఖాన్ అతనికి మంజూరు చేశారు. అతని మరణంతో , అదే ఎస్టేట్ మరియు దాదాపుగా అదే ప్రాంతం నుండి అతని కుమారుడు ఫక్రుద్దీన్ ఖాన్కు 1205 హెచ్.లో తాజాగా మంజూరు చేయబడింది. ఆ సమయంలో అతను మైనరు (చిన్న వయసు) ఈ గ్రాంటును పాయిగా గ్రాంటుగా ఇచ్చినట్లు తెలుస్తోంది.

11. వాస్తవానికి , 1198 మరియు 1205 హెచ్. పర్వానా (ఆజ్ఞా పత్రం)లో ఉపయోగించిన 'పాయిగా' పదం సైన్యం నిర్వహణ కోసం మంజూరు చేయబడిన ఎస్టేట్ను సూచిస్తుంది. అబ్దుల్ ఫతేఖాన్ నిజానికి నిర్దిష్టమైన ఖర్చుతో నియమిత సంఖ్యలో సైనికులను కొనసాగించడానికి స్పష్టంగా నిర్ణయించుకున్నాడు. 1253 హెచ్.లో ఫక్రుద్దీన్ ఖాన్ దరఖాస్తుపై , యథావిధి సనద్ (దస్తావేజు) మంజూరు చేయబడింది. ఆ సనద్ (దస్తావేజు) పాయిగా వంశానికి చెందిన అధికార పత్రానికి ప్రాతిపదిక. ఈ సనద్ (దస్తావేజు) ద్వారా రుజువు చేయబడిన గ్రాంట్ల స్వభావం ఈ గ్రాంట్లపై నిజాం సేవల కోసం పాయిగా సేనలను నిర్వహించడానికి బాధ్యతల భారంతో కూడి ఉన్నాయని నిరూపిస్తోంది.

12. అయితే , ఫక్రుద్దీన్ ఖాన్ క్రీ.శ.1863లో మరణించాడు. ఆయన తర్వాత దివంగత నిజాం మీర్ మహబూబ్ ఆలీఖాన్ మైనారిటీ (చిన్న వయసు) వయస్సులో సర్ సాలార్జంగ్ తో పాటు హైదరాబాద్ రాష్ట్రానికి సహ-రాజ ప్రతినిధిగా ఉన్న ఆయన పెద్ద కుమారుడు రఫీ యుద్దీన్ ఖాన్ ఉత్తరాధికారి అయ్యాడు. రఫీయుద్దీన్ ఖాన్ మరణంతో , రషీదుద్దీన్ ఖాన్ , అతని సోదరుడు , మరియు మరొక సోదరుడు సుల్తానుద్దీన్ ఖాన్ ఇద్దరు కుమారులు మోతాషిమ్ ఉద్దౌలా మరియు బషీర్ ఉద్దౌలా (సర్ ఆస్మాన్ జా) మధ్యన కుటుంబ ఆస్తుల విషయమై వివాదం నెలకొంది. ఈ గొడవలు సద్దుమణగక ముందే, మోతాషిమ్ ఉద్దౌలా మరియు రషీదుద్దీన్ ఖాన్లు మరణించారు. చివరికి క్రీ.శ. 1882లో ఆస్మాన్ జా ఒకవైపు మరియు రషీబుద్దీన్ ఖాన్ ఇద్దరు కుమారులు , ఖుర్షీద్ జా మరియు వికార్– ఉల్ – ఉమారా మరోవైపు , వీరి మధ్యన సర్ సాలార్జంగ్ ఒక తీర్పును వెలువరించారు. దీని ఫలితంగా పాయిగా తాలూకాగా పిలువబడే కొన్ని ఎస్టేట్లు ఆస్మాన్ జాకు లభించాయి. మిస్టర్ రిడ్స్ రిడ్స్ డేల్ తీర్పు ఫలితంగా కుటుంబంలోని మిగిలిన పాయిగా తాలూకాలు ఖుర్షీద్ జా మరియు వికార్– ఉల్ – ఉమాలా మధ్య విభజించబడ్డాయి. క్రీ.శ.1878లో కూడా కుటుంబ ఆస్తిలో పాక్షిక విభజన జరిగింది. ఈ ఏర్పాట్ల ఫలితంగా , వాస్తవిక పాయిగా ఎస్టేట్ ఆస్మాన్ జాహీ పాయిగా , ఖుర్షీద్ జాహీ పాయిగా మరియు వికాల్–ఉల్–ఉమ్రాహి పాయిగాలుగా తెలుపబడిన మూడు వేర్వేరు ఎస్టేట్లుగా విభజించబడింది.

13. ఆ తరువాత , ఆస్మాన్ జా , ఖుర్షీద్ జా మరియు వికార్– ఉల్–ఉమరాలు తాము మరణించే వరకు తమ తమ పాయిగాలు వారి వారి అధీనంలో ఉన్నాయి. ఈ పాయిగా గ్రహీతలు , ఎస్టేట్లకు సంపూర్ణ యజమానులు కారు. నిజానికి , హైదరాబాద్ రాష్ట్రంలోని జాగీర్లు మద్రాసు రాష్ట్రంలోని జమీందారీలు లేదా యు.పీ.తాలూకాదారీల పరిస్థితిని కలిగి ఉన్నావారు కాదు. యాజమాన్య హక్కులు మద్రాసు జమీందారులు మరియు ఔధ్ తాలూకాదారులకు ఉన్నప్పటికీ , హైదరాబాద్ లోని జాగీర్దారులకు ఎస్టేట్ నుండి వచ్చే ఆదాయ ప్రయోజనాలకు మాత్రమే జీవితాంతం అనుభవించేందుకు అర్హత ఉండేది. జాగీర్దార్ మరణాంతరం మంజూరీ , శాసనపరంగా , రాజ్యాధిపత్యం తిరిగి సంక్రమిస్తుంది మరియు కొత్త జాగీర్దారుకు అది నూతన గ్రాంట్గా మంజూరు చేయబడుతుంది. ఈ కేసుకు సంబంధించిన పాయిగా ఎస్టేట్ దీనికి మినహాయింపు కాదు. వాస్తవానికి, పాయిగా సేన(లు)ను నిర్వహించాల్సిన బాధ్యత వారు కలిగి ఉన్నందున, నిజాం ఆదేశిస్తే వారు తిరిగి పొందవచ్చు. నిజాం సైనిక భారాన్ని సమానమైన డబ్బు చెల్లింపుతో మార్చగలడు మరియు పాయిగా జాగీర్ ను పున:ప్రారంభించే బాధతో అలాంటి చెల్లింపు అవసరమవుతుంది. తనకు సేన

అవసరం లేదని , దానికి బదులుగా డబ్బు అవసరమని ఏ సమయంలోనైనా దృఢంగా చెప్పడానికి ఆయన అర్హత కలిగి ఉన్నాడు.

14. అంతే కాకుండా , జాగీర్లను పోలిన పాయిగాలు నిజాం సమ్మతితో తప్ప అన్యాక్రాంతం చేయగూడనివి మరియు విభజించలేనివి. అందువల్ల , పైన పేర్కొనబడిన విభజనలకు నిజాం సమ్మతి అవసరం. నిజానికి, జరిగినటు వంటి అనేక విభజనలు , నిజాం యొక్క అంతర్నిహిత సమ్మతిని కలిగి ఉన్నాయి. 12వ రజబ్ (అరబ్బీచాంద్రమాన సంవత్సరంలోని పదవ నెల, ఇది సుమారుగా ఆశ్వీయుజ మాసంతో సమానమైనది) 1337 హెచ్ (12-4-1919) పైన పాయిగా జాగీర్లను ఇంకా విభజించరాదని నిజాం ఆదేశించినట్లు తెలుస్తోంది.

15. కానీ ఆ సమయంలో ఉన్న పాయిగా జాగీర్లు భౌతికంగా విభజింపబడకూడదనే వాస్తవం చట్ట బద్ధంగా అర్హులైన కుటుంబ సభ్యులను జాగీర్ల ఆదాయంలో వాటాలను విభజించకుండా నిరోధించలేదు.

16. పాయిగా , అలాగే హైదరాబాద్ రాష్ట్రంలోని జాగీర్లు , ఈనాంల ప్రత్యేక వైఖరి ఏమిటంటే , ఈ ఎస్టేట్ స్వాధీనం పాయిగా హక్కుదారుగా (పాయిగాల విషయంలో) ఒకే వ్యక్తికి ఇవ్వబడింది , అతను తన స్వంత వాటాలకు అదనంగా ,నిర్వహణకు సంబంధించి, ఎస్టేట్ ఆదాయంలో ఒక నిర్దిష్ట వాటాకు అర్హుడు మరియు ఈ హక్కును "హేక్ ఇంతే జామ్" లేదా "నిర్వహణ హక్కుగా" పేర్కొనే వారు. హేక్ ఇంతే జామ్ మరియు ఇతర పరిపాలనావ్యయాలను తీసివేసిన తర్వాత జూనియర్ సభ్యులు తమ తమ వాటాలకు అర్హులు. గుజర్యాత్ లుఅనబడే ఇతరులు కూడా అక్కడ ఉండేవారు.

17. పాయిగా ఎస్టేట్ లో కాలానుగుణంగా మంజూరు చేయబడిన పాయిగా తాలూకాలకు ప్రత్యేకంగా కొన్ని జాట్ జాగీర్లు కలిసి ఉండేవి. అవి కూడా చివరికి పాయిగా ఎస్టేట్లలో విలీనం చేయబడ్డాయి. పాయిగా హక్కు కలిగి ఉన్న వ్యక్తిని అమీర్ అని పిలిచేవారు. హక్కుదారు అమీర్ అయినప్పటికీ, అసలు మంజూరీదారుల వారసులు , ఏ ఇతర జాగీర్ల మాదిరిగానే , అమీర్ ఇంకా పాలనాపరమైన ఖర్చులను తీసివేసిన తర్వాత , వారసత్వపు ఆదాయంలో వారి వాటాలకు వారు అర్హులు. పాయిగా అధిపతి , మేనేజర్ నిజాం మరియు ప్రజల పట్ల దీని ప్రతినిధిగా తన స్థానానికి మద్దతుగా అమీర్ తన స్వంత ప్రత్యేక వాటా కలిగియున్నాడు. ఈ వాటా గతంలో నిర్ధారించబడి

యుండలేదు. సర్ ఖుర్షీద్ జా మరియు పాయిగాలోని ఇతర సంబంధిత హక్కుదారులు మరణించేవరకు కేవలం అమీర్ లు మాత్రమే వ్యావహారికంగా పరిగణించేబడే వ్యక్తులు మరియు వారు తమకు సరిపోయే విధంగా ఆదాయంలో భాగాన్ని తమంతట తామే తీసుకోవచ్చు.

18. ఆదాయాన్ని నిర్హేతుకంగాను , అస్థిరంగాను నిర్ధేశించడం వల్ల కలిగే అన్యాయాన్ని నివారించడానికి అనేక కమిటీలు ప్రతిపాదనలతో ముందుకు వచ్చాయి. పాయిగా స్థూల ఆదాయంలో రూపాయిలో 11/2 అణాలు తీసుకునేందుకు అమీర్ను అనుమతించాల్సిందిగా సర్ బ్రెయిన్ ఎగర్టన్స్ కమిటీ ఇతర విషయాలతో పాటు ప్రతిపాదించింది. పాయిగా స్థూల ఆదాయానికి బదులుగా నికరంలో నిర్దిష్ట భాగాన్ని అమీర్ తీసుకోవాలని రెయిల్లీ కమిషన్ ప్రతిపాదించింది. వాస్తవానికి , జాగీర్లకు సంబంధించి మేనేజరుకు నికర ఆదాయంలో రూపాయిలో 4 అణాలు అనుమతించాల్సిందని 1340 హెచ్.కి చెందిన ఫర్మాన్ (రాజ పత్రం) కూడా ఉంది.

19. రబీ-అల్-థానీ , 1320 హెచ్. (జులై 1902)న సర్ ఖుర్షీద్ జా మరణించాడు. అతనికి ఇమామ్ జంగ్ మరియు జాఫర్ జంగ్ అనే ఇరువురు కుమారులు మాత్రమే గుర్తింపు పొందిన చట్టబద్ధమైన వారసులుగా మిగిలారు. ఇప్పటికే చెప్పినట్లుగా , మంజూరుదారు మరణించిన తరువాత ఏదైనా జాగీర్ మంజూరీ రాజ సంస్థానమునకు తప్పిపోతుంది మరియు మునుపటి మంజూరుదారీ వారసులలో ఎవరికైనా తాజా మంజూరీ ఇవ్వవచ్చు. జాగీర్లను పున: ప్రారంభించేందుకు లేదా అమీరుగా లేదా ఇతర ఏర్పాట్లు చేయడానికి పెద్ద కుమారుడు అయినా కాకున్నా ఎవరినైనా నియమించడానికి విస్తారమైన అధికారాలు నిజాంకు ఉన్నాయి.

20. సర్ ఖుర్షీద్ జా మరణంతో 1345 హెచ్. (ఫిబ్రవరి , 1927) వరకు సదరు పాయిగాకు సంబంధించి నిజాం అమీర్నెవ్వరినీ నియమించలేదు మరియు సభ్యులెవరూ పాయిగాకు పూర్తి బాధ్యతను అప్పగించలేదు. నవాబ్ జాఫర్ జంగ్ మరణించిన కొన్ని వారాల తర్వాత జారీ చేసిన ఫర్మాన్ (రాజ పత్రం) కింద సర్ ఖుర్షీద్ జా , ఖుర్షీద్ జాహీ పాయిగాకు కేవలం సూపర్ వైజర్ మరియు ట్రస్టీగా సాధారణ పనిని కొనసాగించడానికి బాధ్యునిగా చేస్తూ నియమించబడ్డాడు మరియు అన్ని ముఖ్యమైన విషయాలపై నిజాం ఆదేశాలను తీసుకోవాలని మరియు ఎస్టేట్ యొక్క ఆదాయ వ్యయాలను వివరించాల్సిందిగా ఆదేశించబడ్డాడు.

21. ఈ పాయిగా ఎస్టేట్ మాదిరి గానే మరియు ఇదే విధమైన ఏర్పాట్లు చేయబడిన ఇతర పాయిగాలు మెరుగైన రీతిలో , సాగకపోగా వాస్తవానికి ఈ ఎస్టేట్లన్నీ భారీ అప్పుల్లో కూరుకుపోయాయి. సదర్-ఉల్-మొహమ్ ఆఫ్ పాయిగాస్ పేరుతో పాయిగా వ్యవహారాల కంట్రోలర్ జనరల్ను నిజాం తన ఆదేశాల మేరకు మూడు పాయిగాలపై పూర్తి నియంత్రణ ఇంకా నిర్వహణ చేపట్టేందుకు నియమించాడు. ఈ చర్య విజయవంతమైనట్లుగానిరూపితమైంది మరియు కమిటీ యొక్క సమర్ధవంతమైన మరియు నిపుణతతో కూడిన నిర్వహణ భారీ అప్పులను తుడిచిపెట్టిన తరువాత ప్రతి పాయిగా ఎస్టేట్ లకు గుర్తించదగిన నిల్వలను స్థాపించడంలో సహాయపడింది.

22. ఫర్మాన్ (రాజ పత్రం) తేదీ 29 రజబ్ 1345 హెచ్. క్రీ.శ.(2-2-1927) కింద బత్ఫుద్దౌలా అమీర్ గా నియమించబడ్డాడు. విరామం సమయంలో,ఖుర్షీద్జా వదిలివేసిన ఆస్తులను విభజించడానికి అనుమతించబడలేదు,ఇద్దరు కుమారులు మరియు వారి పిల్లల ద్వారా అతని వాదనలు ముందుకు వచ్చినప్పటికీ.

23. వివిధ వారసులు చేసిన క్లెయిములకు సంబంధించి , (1 )ఎగర్టన్ కమిటీ (2) గ్లాన్సీకమిషన్ మరియు (3) రెయిల్లీ కమిషన్ పేర్లతో నిజాం ముగ్గురు రాయల్ కమిషనర్లను నియమించారు.

24. ఈ నివేదికలను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత ఒక ఫర్మాన్ (రాజ పత్రం ) 17-01-1929న (5వ షాబాన్ 1347 హెచ్ )న జారీ చేయబడింది. అందులో పాయిగాకు సంబంధించి అతను ( i) రాష్ట్ర పాలకునిగా ( ii)సర్ఫిఖాన్ అధిపతిగా మరియు ( iii) పాయిగా కుటుంబ పోషకునిగా మూడు రేట్ల నిర్వహణా సామర్ధ్యాన్ని కలిగియున్నట్టుగా పేర్కొన్నారు.

25. ఫర్మాన్ (రాజ పత్రం) లోని సాధారణ ఉత్తర్వులలోని 2వ పేరాలో "ఇప్పటి వరకు సంపాదించిన ఆస్తి లేదా కొనుగోలు చేసిన వస్తువులు లేదా పాయిగాల ఆదాయంతో నిర్మించిన భవనాలు పాయిగాల ఆస్తిగా పరిగణించ బడతాయి తప్ప ఏ వ్యక్తి ఆస్తిగా పరిగణించబడవు. అంతే కాదు, అది మాతృక ఆస్తిలా విభజనకు బాధ్యత వహించదు" అంటూ ఆయన ఆదేశించారు.

26. ఉత్తర్వు- II లో స్థూలాదాయంలో 1/3వ వంతు జాగీర్ యొక్క పరిపాలనా ఖర్చుల నిమిత్తం కేటాయించాలని మరియు 2/3 వంతు మేనేజరు యొక్క వాటాను కలిగి ఉంటుందని అంటే పాయిగా

అమీర్ యొక్క వాటా మరియు మిగిలిన 1/3వ వంతు ఇతర వారసుల వాటాను వ్యక్త పరుస్తుందని , అనగా, పాయిగా యొక్క వాటాదారులని నిజాం ఆదేశించారు.

27. ఉత్తర్వు III లోని 9వ పెరాలో విలువైన రత్నాలు , ఆభరణాలు ఇంకా అరుదైన వస్తువులు ఫర్మాన్ (రాజ పత్రం) లోని 2వ పెరాలో పేర్కొన్న నియమాల ప్రకారం పురాతన కాలం నుండి పాయిగాకు చెందిన ఆస్తి లేదా పాయిగాలకు చెందిన డబ్బుతో కొనుగోలు చేయబడినవి గాను , అవి పాయిగా అమీర్ ధర్మనిధి (ట్రస్ట్)లో ఉంటాయని ఆయన ఇంకా ఆదేశించారు. వాటిని విక్రయించేందుకు గాని, తాకట్టు పెట్టడానికి గాని లేదా ఎవరికైనా ఇవ్వడానికి గాని పాయిగా అమీర్ కు ఎలాంటి హక్కు లేదు కానీ వారు ఎప్పటికపుడు నిజాం అనుమతి తీసుకుని పాయిగా కుటుంబ సభ్యులకు తాత్కాలిక ప్రయోజనం కోసం అప్పుగా ఇవ్వవచ్చు , అమీర్ వారి భద్రత మరియు వాటిని జాగ్రత్తగా వినియోగించే బాధ్యత తనదని మరియు ఉత్తర్వు III లోని 2వ పేరాలో , సంబంధించినపారంపర్య ఆస్తి ఏదైనా మిగిలి ఉన్నట్లయితే, దాని పంపిణీ కూడా ఫర్మాన్ (రాజ పత్రం) నియమించిన కమిటీ ద్వారా పరిష్కరించాలని నిజాం ఆదేశించారు.

28. సర్ ఖుర్షీద్ జా మరణించిన సమయంలో , అతనిఇద్దరు కుమారులు ఇమామ్ జంగ్ మరియు జాఫర్ జంగ్ మాత్రమే తన వారసులని , వారు గనక అప్పుడు జీవించి ఉండినట్లయితే స్థూలాదాయం మూడవ భాగంలో ఒక్కొక్కరు ½ వాటాకు అర్హులని నిజాం ఉత్తర్వు III పేరా 2లో పేర్కొన్నారు మరియు ఇద్దరూ మరణించినందున వారి తర్వాత జీవించియున్న వారి సంఖ్య అధికంగా ఉన్నందున మరియు వారిలో కొందరికి (ముఖ్యంగా జాఫర్ జంగ్లోని వారు) కొన్ని వివాహాల చట్ట బద్ధత మరియు కొంతమంది పిల్లల చట్ట బద్ధతపై భిన్నాభిప్రాయాలు ఉండడంతో , ఖుర్షీద్ జాహి పాయిగా యొక్క స్థూల ఆదాయంలో 3వ భాగాన్ని ఖుర్షీద్ జా యొక్క ఇద్దరు కుమారుల వారసుల మధ్య పంపిణీ చేయడానికి ఒక కమిటీని నియమించాల్సి వచ్చింది.

29. ఈ కమిటీకి అప్పటి హైదరాబాద్ ప్రధాన న్యాయమూర్తి నవాబ్ మీర్జా యార్ జంగ్ అధ్యక్షత వహించారు. వారు తమ నివేదికను 17-01-1929 తేదీన సమర్పించారు. పాయిగా కమిటీగా పిలువబడే ఈ కమిటీ , ఫర్మాన్ (రాజ పత్రం) 2వా పేరా ప్రథమ భాగంలో సూచించిన ప్రకారం పాయిగా ఆదాయం నుండి పొందనటువంటి లేదా కొనుగోలు చేయనటువంటి ఆస్తిని నవాబ్ ఖుర్షీద్ జా విడిచి పెట్టలేదని ఖచ్చితంగా పేర్కొంది ;ఆ ప్రకారంగా , సర్ ఖుర్షీద్ జా విడిచి పెట్టనివి ( 1)

పాయిగాల ఆదాయంతో కొనుగోలు చేసిన ఆస్తులు లేదా వస్తువులు లేదా భవనాలు మరియు (2) ఫర్మాన్ (రాజ పత్రం)లో పేర్కొనబడిన నియమాలకనుగుణంగా పురాతన కాలం నుండి పాయిగాల ఆస్తులైన విలువైన వజ్రాలు , ఆభరణాలు మరియు అరుదైన వస్తువులు మరియు పాయిగా అమీర్ ధర్మనిధి (ట్రస్ట్)లో పాయిగా కుటుంబ వారసత్వ సంపదగా ఉన్న పాయిగాలకు చెందిన డబ్బుతో కొనుగోలు చేయబడినవి. నవాబ్ ఖుర్షీద్ జా వారసుల మధ్య ఈ రెండు రకాల ఆస్తులను , వాటి వృద్ధితో సహా పంపణీ చేయలేకపోయారు , అందుకు కారణం ఫర్మాన్ (రాజపత్రం) ప్రకారం అవి విడదీయరానటువంటివి, న్యాయమైనవి , మరియు పరాధీనం చేయుటకు వీలుకానటువంటివి అయినందున ఈ రెండు రకాల ఆస్తులను వాటి వృద్ధితో సహా పంపిణీ చేయడం సాధ్యం కానటువంటివి. అమీర్ పాయిగా ఈ ఆస్తులకు కేవలం పర్యవేక్షకుడు మరియు ధర్మకర్త మాత్రమే.

30. ఈ నివేదిక వచ్చిన 20 సంవత్సరాల తర్వాత రాజకీయ వాతావరణం మారిపోవడమే కాక జాగీర్ నిర్మూలన నిబంధనలు (హైదరాబాద్ రెగ్యులేషన్) నంబరు.69/1358 ఫస్ లీ ) ద్వారా జాగీరులు మరియు పాయిగాలు 15-08-1949 నుండి రద్దుపరచబడ్డాయి. జాగీరులు మరియు జాగీర్లతో అనుసంధానించబడిన ఆస్తులను జాగీర్ నిర్వహకుడు స్వాధీన పర్చుకున్నాడు మరియు జాగీర్దారులు కేవలం తగ్గింపు (కమ్యుటేషన్) మొత్తానికి మాత్రమే అర్హులుగా ప్రకటించబడ్డారు. అయితే జాగీర్లతో సంబంధం లేని ఇతరత్రా ఆస్తులు , ఎస్టేట్లు జాగీర్దారుల వద్దనే ఉండటానికి అనుమతించబడ్డాయి.

31. 1955-56 సంవత్సరంలో ఖుర్షీద్ జా వంశపారంపర్య వారసులలో ఒకరైన దిల్దార్ —అన్ — నిస్సాబేగం అనే పేరు గల మహిళ ( i) నవాబ్ ఖుర్షీద్ జా విడిచిపెట్టిన ఎస్టేట్ మాతృక ఎస్టేట్ అని (ii) తను అందులో 29/2944 వాటకు అర్హురాలినని పేర్కొంటూ హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో దావా ఓ.యస్.నంబరు.41/1955-56 దాఖలు చేశారు. ఈ సందర్భంలో , ప్రాథమికంగా దాఖలైన ఓ.యస్.నంబరు.41/1955లో వివాదం వాస్తవానికి నవాబ్ జాఫర్ జంగ్ తరువాత జీవించి ఉన్న వారసులు ఒకవైపు, నవాబ్ ఇమామ్ జంగ్ తరువాత జీవించి ఉన్న వారసులు మరోవైపు , వారిరువురి మధ్య నెల కొందన్న విషయం గమనార్హం (నవాబ్ జాఫర్ జంగ్ మరియు నవాబ్ ఇమామ్ జంగ్ , ఖుర్షీద్ జా కుమారులు) వెసులు బాటు కోసం , నవాబ్ జాఫర్ జంగ్ తరువాత జీవించి ఉన్న వారసులను (i) వాది మరియు ( ii) ప్రతివాది నంబర్లు 1-35 మరియు 44-49 గా ఇందులో ఇక మీదట పేర్కొనబడతారు. అదేవిధంగా , నవాబ్ ఇమామ్ జంగ్ తరువాత జీవించి ఉన్న వారసులు

ప్రతివాది నెంబర్లు 36-42 మరియు 50గా పేర్కొనబడతారు. ప్రతివాది నంబరు 43 హైదరాబాద్ ప్రభుత్వ జాగీర్ వ్యవహర్త (అడ్మినిస్ట్రేటర్) దావా చేసిన సమయంలో కేవలం 43 మంది ప్రతివాదులు మాత్రమే ఉన్నారని , చివరి వ్యక్తి జాగీర్ వ్యవహర్త (అడ్మినిస్ట్రేటర్) అనగా ప్రతివాది నెంబరు.43 అయితే, తదనంతరం అసలు ప్రతివాదులు ఒకరి తర్వాత ఒకరుగా మరణించడం మరియు అనేక ఇతర కారణాల రీత్యా , ప్రతివాదుల సంఖ్య నిర్వహించలేని స్థాయికి పెరిగిపోయింది , ఆ విషయాలను మనం తర్వాత పరిశీలిద్దాం.

32. దావాలో కోరిన ఉపశమనాలు ఈ కింది విధంగా ఉన్నాయి:-

"అందువల్ల వాది ప్రారంభ డిక్రీ (ప్రిలిమినరీ డిక్రీ) జారీ చేయాల్సిందిగా అభ్యర్థిస్తున్నారు:-

(ఎ) షెడ్యూల్ IV లో వివరించిన ఆస్తులు అందులో వివరించిన వంతులవారీగా భాగస్తుల అధీనంలో ఉన్నాయని మరియు పైన పేర్కొనబడిన పేరా (12)లో వివరించిన ఇతర (బి) కేటగిరీ ఆస్తులు ప్రతివాది నంబరు 43 మరియు దివంగత నవాబ్ ఖుర్షీద్జా యొక్క మాతృకకు సంబంధించిన అన్ని ఇతర ఆస్తులను కొలతలు వేసి సరిహద్దులు నిర్ణయించడం మరియు అందులో వాదికి తన 29/2944వ వాటా ఇవ్వబడాలి;

(బి) సదరు ఆస్తులను సంరక్షణలో తీసుకుని చట్టబద్ధంగా వాటికి అర్హులైన వ్యక్తుల మధ్యన వాటిని విభజించేందుకు కమిషనర్- రిసీవర్ ను నియమించాలి ;

(సి) 1 నుండి 43 ప్రతివాదులను సమస్త మధ్యకాలీన లాభాలు మరియు సదరు మాతృక ఆస్తులు దావా తేదీ వరకు మరియు ఆ తర్వాత దావా జరిగే సమయంలోనులెక్కించాల్సిందని ఆదేశాలివ్వలి ;మరియు

(డి) దావా పెండింగులో ఉన్న సమయంలో పైన పేర్కొన్న ఆస్తులలో వేటినైనా మార్చడం , అన్యాక్రాంతం చేయడం ,కుదువ పెట్టడం వంటివి చేయకుండా ప్రతివాదులనునిరోధించాలి. మాతృక ఎస్టేట్ లోని ఏవైనా ఆస్తుల్నిప్రతివాదులు ఎవరైనా అన్యాక్రాంతం చేసినట్లయితే , అదే వారి వాటాకు ఖర్చుచేయబడుతుంది లేదా వారి వాటాకంటే అధికంగా ఉన్నట్లయితే వారి నుండి రాబట్టుకోవాలని ఆదేశించబడుతుంది. మాతృక ఎస్టేట్ నుండి వాది ఖర్చుల

నిమిత్తం చెల్లించాల్సిందిగా సముచిత ఉత్తర్వులు జారీచేయాల్సిందంటూ వాది మరింతగా అభ్యర్థించారు.మరియు ఈ గౌరవనీయ న్యాయస్థానం తగిన సముచితమైనవిగా భావించే అటువంటి ఇతర ఉత్తర్వులు జారీ చేయవలసింది."

33. వెంటనే అర్థం చేసుకోలేని కారణాల వల్ల హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో దాఖలో చేసిన దావాను హైకోర్టు ఉపసంహరించుకుంది మరియు విచారించడానికి ఇంకా పరిష్కరించడానికి దానికే బదిలీ చేయబడింది. ఈ ఉపసంహరణ మరియు బదిలీ ఏకాధికార పత్రం (లెటర్స్ పేటెంటు) యొక్క క్లాజు 13 నిబంధనల ప్రకారం లేదా వ్యవహార స్మృతి (సివిల్ ప్రొసీజర్ కోడ్) , 1908 (ఇందులో ఇక మీదట 'సీ.పీ.సీ'గా పేర్కొనబడుతుంది) లోని సెక్షన్ 24 (1)(బి) (i) నిబంధనల ప్రకారం జరిగి ఉండవచ్చు (కేవలం అభిప్రాయం). రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం , 1956 ప్రకారం 1956 నవంబరులో హైకోర్టును ఆంధ్రప్రదేశ్ హైకోర్టుగా పేరు మార్చబడేటంతవరకు , హైకోర్టును హైదరాబాద్ హైకోర్టుగా గుర్తుంచుకోవాలి. దావా మొదట 1955-56 సంవత్సరంలో దాఖలుచేయబడింది కానీ ఉపసంహరణ మరియు బదిలీ 1958 సంవత్సరంలో జరిగింది మరియు దావా సివిల్ సూట్ (సీయస్) నంబరు.14/1958గా నమోదు చేయబడింది.

34. ప్రస్తుత వివాదం యొక్క ఆరంభం సివిల్ సూట్ (సీయస్) నంబరు. 14/1958లోని దావా పత్రం (ప్లెయింట్) కాబట్టి దావా పత్రం (ప్లెయి ంట్)లోని ముఖ్య భాగాన్ని, అందులో ఉన్నదున్నట్లుగా పేర్కొనడం అవసరం. కాబట్టి దావా పత్రం (ప్లెయింట్)లోని 6 నుండి 17 వరకు గల పేరాలు ఈ కింది విధంగా ఉన్నాయి:-

"6. 1320 హెచ్.లో నవాబ్ ఖుర్షీద్ జా మరణానంతరం , పాయిగా ఎస్టేట్ లేదా మాతృక అతని ఇద్దరు కుమారులు , తరువాత వారి పిల్లల వాదనలద్వారా విభజించడానికి అనుమతించబడలేదు. పాయిగా ఎస్టేట్ లేదా నవాబ్ ఖుర్షీద్ జా యొక్క మాతృక విభజనను అనుమతించకపోవడానికి కారణం హిజ్ ఎగ్జాల్టెడ్ హైనెస్ నిజాంతదుపరి విభజనకు వ్యతిరేకంగా ఉండటం మరియు ఈ ప్రాచీన కుటుంబాన్ని మొత్తంగా పరిరక్షించుకోవాలని దాని సమగ్రతను , వైభవాన్ని కాపాడుకోవాలని కోరుకోవడం. 15వ ఇస్ఫాందర్ 1338 ఫస్లీ (ఒక శకం) (17.1.1929)కి అనుగుణంగా 8వ ఖుర్దాద్ 1328 ఫస్లీ (ఒక శకం) మరియు 5వ శాబాన్ (అరబ్బీ సంవత్సరంలో ఎనిమిదవ చాంద్రమాసం. ఇది 'రజత్' తరువాత వస్తుంది) 1347 హెచ్.లకు సంబంధించి 11వ రజబ్ 1337 హెచ్.నాటి హిజ్

ఎగ్జాల్టెడ్ హైనెస్ కి చెందిన రెండు ఫర్మాన్ (రాజ పత్రం )ల నుండి ఇది స్పష్టంగా కనిపిస్తుంది. సదరు రెండు ఫర్మాన్ (రాజపత్రం) ల ప్రతులు ఇందుతో దాఖలు చేయబడ్డాయి మరియు అవి II ఇంకా III గా గుర్తించబడ్డాయి.

7. వివిధ వారసుల వాదనలకు సంబంధించి హిజ్ ఎగ్జాల్టెడ్ హైనెస్ నిజాం వీలైనన్ని అనగా మూడు రాయల్ కమిషన్ లను నియమించారు, అనగా:

(1) ఎగర్టన్ కమిటీ,

(2) గ్లాన్సీ కమిషన్, మరియు

(3) రైలీ కమిషన్

ఈ మూడు కమిషన్ ల నివేదికలను పరిశీలించిన తరువాత పాయిగా ఎస్టేట్ ను సంరక్షించడానికి మరియు పాయిగా కుటుంబాన్ని శాశ్వతంగా కొనసాగించాలన్న ఉద్దేశంతో 17-01-1929 నాటి చివరిగా పేర్కొన్న ఫర్మాన్ (రాజ పత్రం) (పైన III గా గుర్తించబడింది) ను జారీ చేశారు.

8. పైన పేర్కొనబడిన 17-01-1929 తేది ఫర్మాన్ (రాజపత్రం) (పైన III గా గుర్తించ బడినది) లోని 2వ పేరాలో 2వ పేరాలో 2వ పేరాలో హిజ్ఎగ్జాల్టెడ్ హైనెస్ నిజాం ఈ కింది విధంగా నిర్దేశించారు:-

" ఇప్పటి వరకు పాయిగాల ఆదాయం నుండి సంపాదించిన ఆస్తి లేదా కొనుగోలు చేసిన వస్తువులు లేదా నిర్మించిన భవనం పాయిగాల ఆస్తిగా పరిగణించబడుతుంది , ఏ వ్యక్తి యొక్క ఆస్తిగా పరిగణించబడదు మరియు అది వారసత్వంగా (మాతృక) విభజనకు బాధ్యత వహించదు."

9. ఇంకా హిజ్ ఎగ్జాల్టెడ్ హైనెస్ నిజాం ఆర్డర్ III 9వ పేరాలో పేర్కొన్న ఫర్మాన్ (రాజ పత్రం) ప్రకారం పేర్కొన్న నిర్దేశం ఈ కింది విధంగా ఉంది:-

"పైన (ఫర్మాన్ పేరా2) నిర్దేశి ంచబడిన సూత్రాలకు అనుగుణంగా పురాతన కాలం నుండి పాయిగాల ఆస్తి లేదా పాయిగాలకు చెందిన డబ్బుతో కొనుగోలు చేయబడిన విలువైన వజ్రాలు , ఆభరణాలు మరియు అరుదైన వస్తువులు పాయిగా అమీర్ ధర్మనిధి (ట్రస్ట్)లో పాయిగా కుటుంబపు వారసత్వ

సంపదగా ఉంటాయి. పాయిగా అమీరుకు వాటిని విక్రయించడానికి గాని , కుదువ పెట్టడానికి గాని , మరేతర వ్యక్తికి ఇవ్వడానికి గాని హక్కు ఉండదు. అయినప్పటికి , ఎప్పటికప్పుడు తన అనుమతితో వాటిని పాయిగా కుటుంబ సభ్యులకు తాత్కాలిక వినియోగం కోసం అరువు ఇవ్వవచ్చు. కాలానుగుణంగా, వాటిని సురక్షితం గాను జాగ్రత్తగాను సదరు కుటుంబ సభ్యులు వినియోగించడం పట్ల అమీర్ తనకు తాను స్వయానా బాధ్యత వహించినట్లయితే."

10. ఫర్మాన్ (రాజ పత్రం ) ఆర్డర్ III లోని 2వ పేరాలో (పైన III గా గుర్తించబడినది) హిజ్ ఎగ్జాల్టెడ్ హైనెస్ నిజాం ఇంకా మరొక మూడోరకం ఆస్తిని సూచిస్తూ ఈ కింది విధంగా నిర్దేశించారు :-

" ఏ పాయిగా లోనైనా వీలునామా లేని (ఇంటేస్టేట్) ఆస్తి (మాతృక) గా ఏదైనా మిగిలి ఉన్నట్లయితే , దాని పంపిణీ కూడా అదే కమిటీతో పరిష్కరించబడుతుంది. "

పైన పేర్కొనబడిన ఫర్మాన్ (రాజ పత్రం)లో కమిటీ ప్రస్తావించిన 09-04-1929 నివేదికలోని భాగం నవాబ్ మీర్జాయార్ జంగ్ కమిటీది. హిజ్ ఎగ్జాల్టెడ్ హైనెస్ నిజాం సదరు నివేదికను ఆమోదిస్తూ తదనుగుణంగా ఫర్మాన్ (రాజ పత్రం) ను జారీ చేశారు. మీర్జాయార్ జంగ్ కమిటీ యొక్క సదరు నివేదికలో , నవాబ్ ఖుర్షీద్ జా పాయిగా ఆదాయం నుండి పొందని లేదా కొనుగోలు చేయని ఏ ఆస్తిని కూడా ఫర్మాన్ (రాజ పత్రం ) లోని ప్రారంభిక క్లెయిమెంట్లు రుజువు చేయలేదని ఖచ్చితంగా నిర్ధారించబడింది.

11. పాయిగా ఆదాయం కాకుండా ఇతర ఆదాయ మార్గాల నుండి ఆర్జించిన లేదా కొనుగోలు చేసిన ఏదైనా మాతృక ఉనికిని మీర్జాయార్ జంగ్ కమిటీ ప్రతికూలంగా గుర్తించడం వల్ల నవాబ్ ఖుర్షీద్ జా యొక్క మాతృక ఆస్తిలో కేవలం రెండు రకాలు మాత్రమే ఉన్నాయి, అవి:

(ఎ) కొనుగోలు చేసిన ఆస్తులు లేదా వస్తువులు లేదా పాయిగా ఆదాయం నుండి నిర్మించిన భవనాలు,

(బి) అమూల్యమైన వజ్రాలు, ఆభరణాలు మరియు అరుదైన వస్తువులు పాయిగాకు చెందిన డబ్బుతో కొనుగోలు చేయబడినవిగాను మరియు పాయిగా కుటుంబ వార సత్వంగా ధర్మనిధి (ట్రస్ట్) లో పాయిగా అమీర్ ఉంచారు.

12. 5వ షాబాన్ 1347 హెచ్. (17-01-1929-క్రీ.శ) , ఫర్మాన్ (రాజ పత్రం) ప్రకారం పైన పేర్కొనబడిన రెండు రకాల మాతృక ఆస్తుల పంపిణీ మరియు (ఎ) రకానికి చెందిన ఆస్తుల జాబితాలు, వృద్ధి మరియు చేర్పులతో సహా, వాదికి తెలిసినంత వరకు, దీనితో దాఖలు చేసిన మరియు IV ఇంకా IV (ఎ)గా గుర్తించబడిన వాటి విలువ సుమారు ఓ.యస్. రూ.652058-2-0 మరియు అవి షెడ్యూలులో ఉదహరించబడిన వ్యక్తుల అధీనంలో ఉన్నాయి. పైన పేరా II లో పేర్కొనబడిన (బి) కేటగిరీలో సూచించిన విలువైన రత్నాలు , ఆభరణాలు మరియు అరుదైన వస్తువులు పరిమాణం మరియు వాటి విలువ గురించి వారికి తెలియదు. అమీర్ పైఘా-1వ ప్రతివాది అధీనంలో ఉండాల్సిన చివరిగా పేర్కొనబడిన ఆస్తులు సైనిక చర్య రోజులలో ప్రభుత్వ ఖజానాలో భద్రంగా ఉంచబడ్డాయి , ఆ తర్వాత జాగీర్ వ్యవహర్త (అడ్మినిస్ట్రేటర్) – 43వ ప్రతివాదికి చేర్చబడ్డాయి. ఓ.యస్. వద్ద పైన పేర్కొనబడిన కేటరిగి (బి)లో పేర్కొన్న ఆస్తులకు వాది ఒక లక్ష రూపాయలు తాత్కాలిక విలువగా నిర్ధారించారు మరియు పూర్తి స్థాయిలో దాని విలువ నిర్ధారించబడిన తర్వాత అందులో తన న్యాయమైన వాటాను ఆమె క్లెయిమ్ చేస్తోంది.

13. పాయిగాతో సహా హైదరాబాద్ రాష్ట్రంలోని జాగీర్ లు 1358 ఫస్లీ , జాగీర్ అబాలిషన్ రెగ్యులేషన్ నంబరు.69 ద్వారా 15-08-1949 నుండి రద్దు చేయబడినందు వల్ల సదరు ఫర్మాన్ లు (రాజ పత్రాలు) పైన పేర్కొనబడిన రెండు రకాల మాతృక ఆస్తుల విభజనను నిరోధించడంతో , ఆచరణలో నిలిచిపోయాయి మరియు దివంగత నవాబ్ ఖుర్షీద్ కు చెందిన మాతృక ఎస్టేట్ లో తన న్యాయబద్ధమైన వాటా క్లెయిమ్ చేయడానికి అర్హతను కలిగి ఉంది. జా అనగా , ఆమె 29/2944వ వాటా దానిని ఆమె తాత్కాలిక ప్రాతిపదికన ఓ.ఎస్. మొత్తం రూ.7408-1-1గా విలువ చేస్తుందని పైన పేర్కొనబడిన షెడ్యూలు IV మరియు IV (ఎ) పేరా 12లో వివరించిన విధంగా మొత్తం తాత్కాలిక విలువ ప్రకారం ఓ.యస్. రూ.752058-20గా సూచించబడింది.

14. ఈ దావా ప్రక్రియకు కారణం హైదరాబాద్ దక్కన్ లో 15-08-1949 తేదీన జాగీర్ అబాలిషన్ రెగ్యులేషన్ అమలులోకి వచ్చినప్పుడు మరియు హెచ్.ఈ.హెచ్. నిజాం యొక్క ఫర్మన్ లు (రాజ పత్రాలు) ఆస్తుల విభజన నిరోధించడంతో ఆగిపోయింది. దావా దాఖలు సమయం సరియైనదే, ఏ సందర్భంలోనైనా, షెడ్యూలు IV మరియు IV (ఎ)లోని ఆస్తులు అధికాంశం స్థిరాస్తులు కావడం వల్ల మరియు కేటగిరీ (బి)లోని పేరా 13లో సూచించిన ఇతర ఆస్తులు 1వ ప్రతివాది – అమీర్ పాయిగా ట్రస్ట్ అధీనంలో ఉన్నాయి. అవి ఇప్పుడు 43వ ప్రతివాది వద్ద ఉన్నాయి. ఇంకా 14 మరియు

15 ఆగష్టు 1955 ఆదివారం మరియు స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా ఆ రోజులు సెలవు దినాలు.

15. వాది ఈ దావా క్లెయిమ్ను కోర్టు ఫీజు మరియు అధికార పరిధి కోసం తాత్కాలికంగా ఓ.యస్.రూ.7405-1-1, షెడ్యూలు IV మరియు IV (ఎ), 13వ పేరాలో వివరించబడిన ఆస్తులలో ఆమె వాటా విలువ అదే కావడం మూలాన మరియు కోర్టు ఫీజుగా ఓ.యస్. రూ.562-7-0 చెల్లించింది, మరియు భాగనీయ ఆస్తులు నిర్ధారించబడిన తర్వాత మరియు వాటి యొక్క సరియైన విలువలను నిర్ణయించిన తర్వాత, అదనపు కోర్టు ఫీజు, ఏమైనా ఉన్నట్లయితే, చెల్లించడానికి బాధ్యత వహిస్తుందంటూ పేర్కొనడం జరిగింది.

16. షెడ్యూలు IV మరియు అందులో పేర్కొన్న విలువలు ఏ విధంగాను సమగ్రమైనవి లేదా సంపూర్ణమైనవి కావని, అదే విధంగా విలువైన వజ్రాలు మరియు ఆభరణాల విలువలు సుమారుగా మరియు తాత్కాలికంగా సమానమైనవని నివేదించారు. పార్టీల మధ్య విభజించబడే ఇతర మాతృక ఆస్తులు కూడా ఉండే అవకాశం ఉంది. దివంగత నవాబు ఖుర్షీద్ జా యొక్క మాతృకకు చెందినవిగా కనుగొనబడిన ఏ ఆస్తిలోనైనా 29/2944వ వంతుగా న్యాయబద్ధమైన వాటాను వాది క్లెయిమ్ చేసి తగిన కోర్టు ఫీజు చెల్లించడానికి బాధ్యత వహించగలనంటూ పేర్కొన్నారు.

17. ఈ విభజనకు సంబంధించిన స్థిరాస్తులలో అధికాంశం హైదరాబాద్ నగరంలో ఉన్నందున మరియు 36వ ప్రతివాది తప్ప తక్కిన ప్రతివాదులందరూ హైదరాబాద్ నగరంలో నివసిస్తున్నందున ఈ దావాను విచారించేందుకు ఈ గౌరవనీయ కోర్టు అధికార పరిధిని కలిగి ఉంది.

35. ఆసక్తికరంగా, దావా పత్రం (ప్లెయింట్) ప్రథమంగా 1957వ సంవత్సరంలో పేరా 17ఎ చేర్చి సవరించబడింది, దావా పత్రం (ప్లె ంట్) షెడ్యూలు IVలోని సీరియల్ నంబర్లు.29 మరియు 30లో పేర్కొన్న ఆస్తులకు సంబంధించి 1వ ప్రతివాది దాఖలు చేసిన లిఖిత ప్రకటన (రిటన్ స్టేట్ మెంట్)కు అధిక ప్రతిస్పందనగా, తదనంతరం, 17బి, 17సి మరియు 17 డి పేరాలను చేర్చడానికి దావా పత్రం (ప్లెయింట్) 1958వ సంవత్సరంలో సవరించబడింది. ఈ సవరణల ఫలితంగా దావాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరియు మైసూరు రాష్ట్రాలు ప్రతివాదులు 53 మరియు 55లతో సహా మరికొంత మంది అదనపు ప్రతివాదులను చేర్చారు.

36. దావా పత్రం (ప్లెయింట్) లోని 17ఎ , 17బి , 17సి మరియు 17డి పేరాలు ఈ క్రింది విధంగా పేర్కొనబడ్డాయి:-

"17ఎ. లిఖిత ప్రకటన (రిటెన్ స్టేట్మెంట్)లోని 7వ పేరా ప్రకారం సీరియల్ నంబర్లు.29 మరియు 30లలో దావా పత్రం (ప్లెయింట్) తో జత చేయబడిన జాబితాలో పేర్కొన్న మాతృక ఆస్తులు షెడ్యూలు నంబరు4, జముతాన్ పూర్ రాంధన్ చౌదరి మరియు నజీబ్ బాగ్ ద్వారా మిస్బాహుద్దీన్ మరియు గౌసుద్దీన్ ఖాన్ అధీనంలో ధర్మబద్ధమైన హక్కుతో ఉన్నాయని 1వ ప్రతివాది నిశ్చితంగా తెలిపారు. మైనరులిద్దరి చట్టపరమైన మరియు షరియాసంరక్షకుడైన 1వ ప్రతివాది ద్వారా ఈ నిశ్చిత ప్రకటన చేయబడింది. అయితే , పైన పేర్కొనబడిన1వ ప్రతివాది ఇద్దరు కుమారుల యాజమాన్య హక్కు వాదనను వాది అంగీకరించలేదు. వారిద్దరి పేర్లను ప్రతివాదుల శ్రేణిలో చేర్చారు. ఆవిధంగా వాది దావా వేయడానికి అర్హులు మరియు పైన పేర్కొనబడిన 1వ ప్రతివాది కుమారులు ఇద్దరూ సమాధానం చెప్పవలసి ఉంటుంది. (పేరా 17ఎ 20-09-57) తేదీ నాటి ఉత్తర్వు ప్రకారం చేర్చబడింది).

17బి. 1వ ప్రతివాది లిఖిత ప్రకటన (రిటెన్ స్టేట్ మెంట్) ద్వారా షెడ్యూలు 4లోని 37 మరియు 40వ అంశాలలో మరియు షెడ్యూలు 4లోని 13 నుండి 15 నంబర్ల వరకు గల అంశాలకు సంబంధించిన ఆస్తులు ఏపీ. రాష్ట్ర అధీనంలో ఉన్నట్టుగా వాది గ్రహించారు. ఇవి దావా ఆస్తులను కూర్చడం వలన ఏపీ. దావాకు సముచితమైన మరియు అవసరమైన కక్షిదారు. ఈ గౌరవనీయమైన న్యాయస్థానం సదరు రాష్ట్రాన్ని ప్రతివాదిగా చేర్చడానికి అనుమతి ఇచ్చింది కాబట్టి ఇది సవరణ ద్వారా పార్టీగా చేర్చబడింది. చెప్పబడిన ఆస్తులలో ఏది గాని కలిగి ఉండటానికి ఈ ప్రతివాదికి హక్కులేదు , ఎందుకంటే సదరు ప్రతివాది దాని యొక్క మధ్యకాలీన లాభాన్ని (మీన్ ప్రాఫిట్) కూడా చెల్లించాల్సి ఉంటుంది మరియు వాది వాటికి అర్హులు. ఆ కారణంగా వాది దావా వేయడానికి అర్హతను కలిగి ఉన్నారు మరియు అందుకు ప్రతివాది జావాబు దారీ. ప్రతివాదులకు వ్యహావర స్మృతి (సీపీసీ) సెక్షన్ 80 నోటీసు జారీ చేయబడింది. వాస్తవానికి ప్రతివాది దానిని స్వీకరించి రెండు నెలలు గడిచినప్పటికీ ఎటువంటి సమాధానం దాఖలు చేయలేదు.

17సి. 1వ ప్రతివాది బాల్ రాజ్ లిఖిత ప్రకటన (రిటెన్ స్టేట్మెంట్) ప్రకారం , 54వ ప్రతివాది బాగ్ హుస్సేన్ వలీనీ కలిగి ఉన్నాడు. అది దావా ఆస్తి ,అందువల్ల, అతను ఓ కక్షిదారుగా చేర్చబడ్డాడు మరియు అతను మధ్యకాలీన లాభాన్ని (మీన్ ప్రాఫిట్) చెల్లించడానికి కూడా బాధ్యుడు. 25-01-58 తేదీ ఉత్తర్వు ప్రకారం సవరించబడింది.

17 డి. 1వ ప్రతివాది లిఖిత ప్రకటన (రిటెన్ స్టేట్మెంట్) ద్వారా షెడ్యూలు IVలోని 35 మరియు 36వ సంబంధిత ఆస్తులను , షెడ్యూలు IVఏలోని (స్థిరాస్తులు) 16వ సంబంధితమైనవి మైసూరు రాష్ట్రం అధీనంలో ఉన్నాయి. ఇవి దావా ఆస్తులలో భాగం కాబట్టి , దావాకు మైసూరు రాష్ట్రం సముచితమైన మరియు అవసరమైన పార్టీ కావడంతో ఈ గౌరవనీయమైన కోర్టు ఆ రాష్ట్రాన్ని ప్రతివాదిగా చేర్చడానికి అనుమతి ఇచ్చింది. అందువలన సవరణ ద్వారా అది ఓ పార్టీగా చేర్చబడింది. సదరు ఆస్తులలో ఏది గాని కలిగి ఉండటానికి ఈ ప్రతివాదికి ఎటువంటి హక్కు లేదు , కాబట్టి సదరు ప్రతివాది మధ్యకాలీన లాభాలను (మీన్ ప్రాఫిట్స్) కూడా వాదికి గల అర్హతానుసారం వాటా చెల్లించడానికి బాధ్యత వహించాల్సి ఉంటుంది. అందువల్ల ప్రతివాదిపై దావా వేసేందుకు వాది హక్కు కలిగి ఉన్నారు మరియు ప్రతివాది అందుకు జవాబు దారీ వహించాలి. వ్యవహార స్మృతి (సీపీసీ) సెక్షన్ 80 నోటీసు ప్రతివాదికి జారీ చేయబడి ప్రతివాది దానిని అందుకుని రెండు నెలలు గడిచినప్పటికి ఏవిధమైన నమ్మదగిన సమాధానం వారికి సమర్పించలేదు. (04-10-58 తేదీ ఉత్తర్వుల ప్రకారం సవరించబడింది)

37. 1961 సంవత్సరంలో దావాలోని కొన్ని పక్షాలు రాజీ కొచ్చాయి. ఆవిధంగా రాజీ కుదుర్చుకున్న వారు వాది నంబర్లు 1 మరియు2, ప్రతివాది నంబర్లు.1,5,6,7, 9, 11-14, 16-34, 35, 36, 37, 40-42, 44, 45, 46, 48, 49-52, 56-62, 90-94, 97,99 మరియు 100. మొదట్లో దిల్దార్- అన్—నిస్సా బేగం అనే పేరు గల వాది ఒక్కరు మాత్రమే ఉండేవారన్న విషయం ఈ సందర్భంలో నమోదు చేయాలి. కానీ , దరిమిలా , ప్రతివాది నంబరు.38 వాది నంబరు2గా స్థానమార్పిడి చేయబడ్డారు. దానితో, ఆవిధంగా వాదులు ఇద్దరయ్యారు.

38. పార్టీలు రాజీపడిన అంశాన్ని మరియు రాజీని నమోదు చేయడానికి మరియు ప్రారంభ డిక్రీని (ప్రిలిమినరీ డిక్రీ) జారీ చేయడానికి వ్యవహార స్మృతి (సీపీసీ) ఆర్డర్ XIII రూల్ 3 కింద దరఖాస్తును , దరఖాస్తు నంబరు.264/1961 దాఖలు చేశారు. ఆ దరఖాస్తులో కోరిన ఉపశమనాలను గమనించినట్లయితే, ఒకింత ఆసక్తిని రేకెతిస్తాయి. అందువలన అవి ఈ దిగువ పేర్కొనబడ్డాయి:-

"ఆర్డర్ 23 , రూల్3, సివిల్ ప్రొసీజర్ కోడ్ కింద దరఖాస్తు, దీనితో పాటుగా జత చేయబడిన రాజీ పత్రంలో పేర్కొన్న పరిస్థితుల నేపథ్యంలో హైకోర్టు అభ్యర్ధన1) రాజీ పత్రంలోని 18 మరియు 19 పేరాలలో పేర్కొనబడిన అభ్యంతకర ప్రశ్నలను మరియు రాజీ పడ్డంలో భాగస్వామ్యం, కాని వారి హక్కులను నిర్ణయించిన తర్వాత రాజ పత్రంలోని అంశాలకు అనుగుణంగా ప్రారంభ డిక్రీ (ప్రిలిమినరీ డిక్రీ)ని జారీ చేయడం.

( iii) 4, 7,9 పేరాలలో పేర్కొన్న విధంగా ప్రతివాదులు నంబర్లు 1,51, 52 మరియు 42 వారి వారికి ప్రత్యేకించబడిన వాటాలకు ఇవ్వబడిన ఆస్తుల మేర ప్రారంభ డిక్రీ (ప్రిలిమినరీ డిక్రీ)ని జారీ చేయడం: మరియు IVఫతే సుల్తాన్ లేన్, నాంపల్లి, హైదరాబాద్ లో నివసించే విశ్రాంత సెషన్స్ జడ్జి, న్యాయవాది అయిన శ్రీ హాజీఫ్ అహ్మద్ ఖాన్ను,రాజీపత్రంలోపేర్కొన్న అధికారాలతో,రిసీవర్ – సహితమైన – కమిషనరుగానియమించడం మరియు ఇతర ప్రతివాదుల పైన కేసును కొనసాగించడం.”

39. ప్రతివాది నంబర్లు.1, 2,5 నుండి 18, 21 నుండి 29, 33, 34, 36 నుండి 43, 47, 49 నుండి 55, 77 , 78 మరియు 95 నుండి 97 వరకు వారి వారి లిఖిత ప్రకటనలను (రిటెన్ స్టేట్ మెంట్స్) దాఖలు చేసినట్లు తెలుస్తోంది. ఇతర ప్రతివాదులు ఎటువంటి లిఖిత ప్రకటన (రిటెన్ స్టేట్ మెంట్)ను దాఖలు చేయలేదు. 3 , 4 , 19 , 29 నుండి 32 , 35 మరియు 48 నంబర్లప్రతివాదులు (ఎక్స్ పార్టీ)చేయబడ్డారు.

40. లిఖిత పూర్వక కథనాల (ప్లీడింగ్స్) ఆధారంగా , కోర్టు అధికశ్య అధికంగా 50 వాదాంశాలను రూపొందించింది. కొన్ని వాదాంశాలకు ఉపవాదాంశలు కూడా తోడయ్యాయి.

41. కానీ , విచారణ తర్వాత కోర్టు వాదంశాల నంబర్లు 14(ఇ) మరియు 21లను కొట్టివేసింది.

42. విచారణ సమయంలో , వాది తరపున ఆరుగురు సాక్షులను విచారించారు. 1వ ప్రతివాది తరపున పదకొండు మంది సాక్షులను విచారించారు. 2 ,8, 10, 15, 17, 41, 43, 47, 56 నుండి 62, 86 మరియు 87 మరియు 88 ప్రతివాదుల తరపున ఒక సాక్షిని మాత్రమే విచారించారు. 12 మరియు 13, 48 మరియు 49 మరియు 97వ ప్రతివాదుల తరపున ఇద్దరు సాక్షులను విచారించారు. 39వ ప్రతివాది తరపున ఆరుగురు సాక్షులను , మరియు 53వ ప్రతివాది తరపున నలుగురు సాక్షులను విచారించారు.

43. వాది పక్షంలో , ఎగ్జిబిట్లు పి.1 నుండి పి.30 వరకు 30 పత్రాలు గుర్తు వేయబడ్డాయి . 1వ ప్రతివాది 52 పత్రాలను దాఖలు చేశారు. అవి డి.1 (1) నుండి డి.1 (52) ఎగ్జిబిట్లుగా గుర్తు వేయబడ్డాయి. ఇతర ప్రతివాదులు కూడా కొన్ని పత్రాలను మార్క్ చేశారు.

44. చివరికి , హైకోర్టు జడ్జి ట్రయల్ జడ్జి పదవిలో ఉన్నట్టుగా దావా మరియు ఆర్డర్ XXIII రూల్ 3 వ్యవహారస్మృతి (సీపీసీ) కింద దాఖలైన దరఖాస్తు రెండింటిలోను 28-06-1963 తేదీన తీర్పు

మరియు డిక్రీని వెలువరించారు. తీర్పులోని ఆపరేటివ్ ఆర్డర్ వెలువరించడానికి ఉద్దేశించబడిన డిక్రీని కలిగి ఉంది. అది రెండు భాగాలుగా ఉంది , కుదిరిన రాజీకి పార్టీలు కాని ప్రతివాదులకు సంబంధించినది ఒకటైతే , రెండవది కుదిరిన రాజీకి సంబంధించిన పార్టీలు. తీర్పులోని ఆపరేటివ్ ఆర్డర్ ఈ కింది విధంగా ఉంది:

"పై చర్చ ఫలితంగా వాదుల దావా , రాజీ పడడంలో పార్టీలు కాని ప్రతివాదులకు సంబంధించి కింద పేర్కొన్న నిబంధనలకనుగుణంగా డిక్రీ జారీ చేయబడుతుంది:

(1) ఆ ఆస్తులు.

(ఎ) దావా పత్రం (ప్లెయింట్) షెడ్యూలు IV ఇంకా దరఖాస్తు నంబరు 37/59కి అనుబంధంగా ఉన్న 'ఎ' జాబితాలో సవిస్తరంగా , 26 , 29 , 30 , 34 , 35 మరియు 36 అంశాలు మరియు షెడ్యూలులోని ఐటమ్ నంబరు.22 లోని మునిసిపల్ నంబర్లు.28 మరియు 29 సంఖ్యలతో కూడిన ఇళ్లు;

(బి) లాలాగూడలోని ఖుర్షీద్ బాగ్;

(సి) తైల (వర్ణ) చిత్రాలు ,(ఆయిల్ పైంటింగ్స్) లస్టర్లు (షాండ్ లియర్ లు) , మరియు బారాదరీ గృహోపకరణాలు (ఫర్నిచర్) (షెడ్యూల్ IVలోని ఐటం నెంబరు.1)మరియు షెడ్యూలు IV-బిలోని ప్రథమ భాగంలో సూచించబడిన లింగం పల్లి గార్డెన్ (ఐటమ్ నంబరు 27 ), దీని సంఖ్య మరియు విలువ తుది (ఫైనల్) డిక్రీ ప్రొసీడింగులలో నిర్ధారించబడుతుంది.

(డి) షెడ్యూలు IV–బిలోని పార్ట్–IIలో సూచించబడిన అగ్ని మాపక ఆయుధాలు, అస్త్రాలు మరియు వాటి సంఖ్య , వాటి అమ్మకపు రాబడులు మరియు విలువ 16 మరియు 18వ వాదాంశాల ప్రకారం తుది (ఫైనల్) డిక్రీ ప్రొసీడింగులలో నిర్ణయించబడుతుంది.

(ఇ) ఎగ్జిబిట్లు పి.10 మరియు పి-12లో వివరించిన ప్రకారం షెడ్యూలు IV-బిలోని సబ్-ఇటమ్ I, పార్ట్ III లోని వస్తువులు జాగీర్ వ్యవహర్త (అడ్మినిస్ట్రేటర్) ఆధీనంలోకి తీసుకొనబడి బ్యాంకులో డిపాజిట్ చేయబడ్డాయి.

(ఎఫ్) జాగీర్ వ్యవహర్త (అడ్మినిస్ట్రేటర్) ఎగ్జిబిట్ పి–9 కింద ఆధీనంలోకి తీసుకోబడ్డ షెడ్యూలు IV–బిలోని సబ్–ఐటమ్ IIలో సూచించబడిన బంగారు నాణేలు; మరియు

(జి) ఎగ్జిబిట్ పి–8లో కలిగి యున్న నగలు , సొమ్ములు విలువైన వస్తువులు మరియు రిసీవరు తయారు చేసిన జాబితా ఖుర్షీద్ జా కాలం నుండి వచ్చిన ఆస్తులు, 5వ షబ్బన్, 1347 హెచ్. తేదీ నాటి ఫర్మాన్ (రాజ పత్రం)లోని పేరా–2 ద్వారా తెలియ చేయబడ్డాయి మరియు అదే ఫర్మాన్ (రాజ పత్రం)లోని ఆర్డర్ 3, క్లాజు 9 మరియు నవాబు ఖుర్షీద్ జా యొక్క జీవించి ఉన్న చట్టపరమైన వారసులు;

(2) షెడ్యూలు IVలోని 37 మరియు 40 ఐటమ్లలోని ఆస్తులు కూడా ప్రభుత్వం విడుదల చేసే సందర్భంలో మాత్రమే విభజనకు అందుబాటులో ఉంటాయి;

(3) 1వ వాది మరియు ప్రతివాదులు 1 (చనిపోయిన కారణంగా) నుండి 35, 44 నుండి 49,51, 52, 56 నుండి 62 , 90, 94, 98, 100 మరియు 102 నుండి 112 వరకు ఖుర్షీద్ జా వారసత్వ క్రమంలో జాఫర్ జంగ్ ద్వారా వారసులుగా ఉన్నారు. మరియు 36, 37, 39 నుండి 42, 50, 97, 99 మరియు 113 నుండి 118 వరకు తీర్పునకు జత పర్చిన అనుబంధం IIలో వివరించిన విధంగా ఖుర్షీద్ జా వారసత్వ క్రమంలో ఇమామ్ జంగ్ ద్వారా వారసులుగా ఉన్నారు.

(4) పైన పేర్కొనబడిన ఆస్తులు, ఇంకా తీర్పుకు జత పర్చిన అనుబంధం IVలో చేర్చబడినవి, 1వ ప్రతివాది మరణించినందున అతని చట్టపరమైన ఆస్తి హక్కుదారులు 51 , 52 మరియు 102 నుండి 112 వరకు 1/3వ వంతు వాటాకు అర్హులు ; మరియు మిగిలిన 2/3వ వంతులలో , ఇమామ్ జంగ్ వారసత్వ క్రమంలో జీవించి ఉన్న చట్టపరమైన వారసులు ఒక సగం మరియు జాఫర్ జంగ్ వారసత్వ క్రమంలో జీవించి ఉన్న చట్టపరమైన వారసులు ప్రతివాదులు 51 , 52 , 102 నుండి 112 వరకు మినహాయించి, మిగిలిన సగం వరకు మరియు ఈ తీర్పుకు జతపర్చిన అనుబంధం III లో వివరించబడిన ప్రకారం వారి వ్యక్తిగత వాటాలు;

(5) ఈ కోర్టు న్యాయవాది మిస్టర్ పి. రామ్ షా కమిషనర్ గా నియమించబడ్డారు. ఈ తీర్పులోని ఆదేశాల కనుగుణంగా మరియు ఎప్పటికప్పుడు ఈ కోర్టు ఇచ్చే ఆదేశాలానుసారం కమిషనర్ విభజన జరుపుతారు.

(6)కమిషనర్ 1వ ప్రతివాది యొక్క వారసుల నుండి ఖాతాలను తీసుకుని ఈ కింది విషయాలపై తన నివేదికను సమర్పించాలి;

(ఎ) 1వ ప్రతివాది అమీర్ పైఘా యాజమాన్యంలో 1950 నుండి 26-11-1961 తేదీన అతని మరణంవరకు, 37వ వాదాంశానికి సంబంధించిన దావా ఆస్తి నుండి అతను పొందిన ఆదాయం మరియు పొదుపుల గురించి;

(బి) షెడ్యూలు IV లోని ఐటామ్ లు 51 నుండి 53 వరకు 1వ ప్రతివాది పొందిన విక్రయ లాభం;

(సి) తీర్పులోని 40వ దావాంశంలో సూచించిన లక్ష రూపాయల మేర 1వ ప్రతివాది చేసిన అదనపు వ్యయం;

(డి) బాగ్ లింగం పల్లి (ఐటం ిినంబరు 27 ) లో మరమ్మతులు ,విస్తరణలు మరియు మెరుగుదల కోసం 1వ ప్రతివాది చేసిన ఖర్చులు.

(6) ఆస్తి విభజన సమయంలో ప్రతివాదులు 9, 10, 11, 14, 15, 16, 18, 19, 21, 22, 24, 25, 30, 31, 32, 40, 42, 48, 49, 62 మరియు 93 వద్ద నుంచి అనుబంధం Vలో సూచించినట్టుగా దావా ఆస్తులకు వారు కలిగించిన నష్టాలను వారి వాటాల పరిమాణం నిర్ణయించే సందర్భంలో కమిషనర్ పరిగణనలోకి తీసుకోవాలి;

(7) 86-88 ప్రతివాదులు అన్యాక్రాంతమైన ఐటమ్ నంబరు 45లో భాగమైన మునిసిపల్ నంబర్లు III సి-113 నుండి 120 వరకు ఉన్న షాపులు పొందిన వ్యక్తులు ; షా గంజ్ లో 420 చదరపు గజాల మునిసిపల్ నంబరు.20-3-842 గల గృహము; మరియు షిబ్లీ గంజ్ లోని 2-2-722 నంబరు గల గృహము మరియు 2-2-723 నంబరు గల టిన్ షెడ్డు (రెండూ కూడ రత్ ఖానాగా గుర్తించబడ్డాయి); మరియు షిబ్లీ గంజ్ లో మునిసిపల్ నంబరు 2-3-184ను కలిగి ఉన్న బగీఖానా , వీటిని అన్యాక్రాంతంగా పొందిన వ్యక్తులు పరాధీనమైనప్పుడు ఆస్తులను 10వ ప్రతివాది వాటాకు కేటాయించడం ద్వారా దాని వలనఇతర వాటా దారులకు అన్యాయం జరగనంత వరకు వీలైనంత వరకు పూర్తిగా లెక్క వేసి చూడవచ్చు. కమిషనర్ వేతనం తాత్కాలికంగా నెలకు రూ.600/-గా

నిర్ణయించ బడింది.ఆస్తుల నుండి సంక్రమించే ఖర్చులను పొందడానికి వాదులకు అర్హత ఉంటుంది.ఆస్తుల విలువ నిర్ణయించినప్పుడు మరియు విభజన అమలులోకి వచ్చినప్పుడు కోర్టు ఫీజు వసూలు చేయబడుతుంది.

రాజీకి సంబంధించిన పార్టీలకు సంబంధించినంత వరకుక్ రిసీవర్ మరియు కమిషనర్ నియామకం మరియు ఆదేశాలకు సంబంధించిన నిబంధనలు మరియు 2వ ఇంకా 39వ ప్రతివాదుల యొక్క ఆస్తులుగా పరిగణించే ఆస్తులకు సంబంధించిన అనగా , ఐటమ్ నంబరు గల 26 మరియు షెడ్యూలు IVలో ఐటమ్ నంబరు 22లోని 28 మరియు 29 నంబర్లు గల గృహాలకు సంబంధించిన నిబంధనలను మినహాయించి , రాజీపరంగా డిక్రీ ఉంటుంది. ప్రతివాదులు 2 నుండి 4 , 10 , 47 , 94 మరియు 98 వరకు జాఫర్ జంగ్ వారసులుగా ఉన్న వాటాలను వేరు చేసిన తర్వాత మాత్రమే అనుబంధం IIIలో నమోదు చేయబడిన వాటాలకు ఈ పని రెట్టింపు స్థాయిలో పూర్తి చేయబడుతుంది.

రాజీపడిన పార్టీలకు షేర్లు కేటాయించే సందర్భంలో అన్యాక్రాంతమైన ఆస్తిని పొందిన వ్యక్తుల 119, 120 మరియు 121వ ప్రతివాదులు ఇంకా 77వ ప్రతివాదికి చెందిన సమాన భాగాలు వీలైనంతవరకు అన్యాక్రాంతం చేయబడిన ఆస్తులు వాదంశాలు 41 మరియు 49 కింద తీర్పులో నిర్దేశించిన ప్రకారం వారి వారి అన్యాక్రాంతం చేసే వ్యక్తులకు విడదీయబడిన ఆస్తులను నిర్దేశించడం ద్వారా రూపొందించవచ్చు.

ఈ ఉత్తర్వులోని పేరా (5) కింద నియమించబడిన కమిషనర్ ఆస్తిని విభజించి , తీర్పులోని ఆదేశాలకు మరియు ఎప్పటికప్పుడు ఇవ్వగల ఇతర ఆదేశాలకు లోబడి రాజీపడిన నిబంధనలను అమలు పర్చాలి.

కమిషన్ నిర్వహణ నిమిత్తం అయ్యే ఖర్చులు ఆస్తుల ద్వారా స్వీకరించబడతాయి."

45. తీర్పునకు జత చేయబడిన అనుబంధాలు ఐదు ఉన్నాయి. అనుబంధం– Iలో ఖుర్షీద్ జా యొక్క వారసత్వక్రమంలోని వారసుల జాబితా మరియు వారికి హక్కులున్న వాటాలు ఉన్నాయి. అనుబంధం–IIలో ఖుర్షీద్ జా మరియు వారి వారసత్వక్రమంలో జీవించి ఉన్న చట్టపరమైన వారసుల జాబితా ఉంది. అనుబంధం– III వాటాదారుల వారి వారి వాటా మొత్తాన్ని సూచిస్తుంది. అనుబంధం–IVలో దివంగత ఖుర్షీద్ జా మాతృక స్థిరాస్తుల జాబితా ఉంది. నిజానికి , తీర్పుకు జతపర్చిన అనుబంధం– IVయధార్థంగా డిక్రీ కానివి మినహాయిస్తే ,మిగిలినవన్నీ దావా పత్రం

(ప్లేయింట్) పునరుత్పాదన షెడ్యూల్-IV యొక్క పునరుత్పాదన మాత్రమే. అనుబంధం-Vలో నష్టం కలిగించిన ఆస్తుల జాబితా మరియు సంబంధిత పార్టీలు కలిగించిన నష్టాల వివరాలు ఉన్నాయి.

46. ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో దావా సీయస్ నంబరు.14/1958 కేవలం ఒక విచిత్రంతోను ఆసక్తికరంగాను కూడుకున్న కేసు మాత్రమే కాదు , ఇది చట్టపరమైన మరియు న్యాయపరమైన సౌభ్రాతృత్వాన్ని గందరగోళ స్థితిలోకొనసాగించే, ఒకటి కంటే ఎక్కువ కారణాల వల్ల, ఒప్పు మరియు తప్పు, రెండూ కూడా. దావా పత్రం (ప్లెయింట్) షెడ్యూలు IVలో జాబితా చేయబడిన స్థిరాస్తుల నమోదు ఈ కేసులోని ఆసక్తికరమైన అంశాలలో ఒకటి. అసలు దావా పత్రం (ప్లెయింట్) ప్రతి నొకదానిని మా ముందు పత్రాధారిత పుస్తకాల రూపంలో దాఖలు పరచినప్పటికి , అందులో షెడ్యూళ్లు లేవు. ఏదేమైనప్పటికీ , ప్రారంభ డిక్రీ (ప్రిలిమినరీ డిక్రీ)కి మద్దతుగా 28-06-1963 తేదీ తీర్పుకు అనుబంధం-IV దావా పత్రం (ప్లెయింట్)) షెడ్యూళ్లు IV,IV(ఎ) మరియు జాబితాలు ఎ , ఎ-2, ఎ-3 మరియు ఎ-4 యొక్క పునరుత్పాదన దావా పత్రం (ప్లెయింట్) షెడ్యూళ్లలో అసంఖ్యాక స్థిరాస్తులను ఎలా వివరించాలో అర్థం చేసుకోవడానికి పాఠకులకు ఇది చక్కని అవకాశం కల్పిస్తుంది. అందువల్ల, మేము సంయమనంతో మరల వాటిని ఈ దిగువన పేర్కొంటున్నాము:

| "అనుబంధం IV<br>దివంగత ఖుర్షీద్ జా మాతృక స్థిరాస్తుల జాబితా | | | |
|---|---|---|---|
| క్రమం. | దావా పత్రం ప్లెయింట్ షెడ్యూలు లోచూపబడిన ఐటమ్ | వివరణ | నగరంలోని ఒక భాగం (మహల్లా) లేదా స్థానం. |
| 1 | 2 | 3 | 4 |
| | దావా పత్రం ప్లెయింట్ షెడ్యూలు IV | | |
| 1. | 1. | బారాదరీగా పిలువబడే కోటికా బంగ్లా, ఇంటి నెం. III సి-3-1060 | షాన్ గంజ్ |
| 2. | 2. | ఇషారత్ మహల్ , ఇంటి నం.III సి-3-1 | " |
| 3. | 3. | దివాన్ ఖానా, ఇంటి నం. III-సి-3-1040 | " |
| 4. | 4. | ఛోటా మహల్ | " |

| | | | |
|---|---|---|---|
| | | నంబరు.1, ఇంటి నం.II సి–3–140 | |
| 5. | 5. | నయా మహల్, ఇంటి నం.III సి–3–1052/13 | ” |
| 6. | 6. | భవనాల సహితమైన ఖానాబాగ్, ఇంటి నం.III సి–3–139 | ” |
| 7. | 7. | డియోడి ఇమామ్ జంగ్ ఇంటి నం.III సి–3–1059 మరియు 1066 | ” |
| 8. | 8. | నవాజీష్ మహల్, ఇంటి నం.III సి–3–123/5 | ” |
| 9. | 9. | ఖుర్షీద్ మహల్, ఇంటి నం.III–సి–3–123/1 | ” |
| 0. | 10. | భవనం భాగంతో కూడిన ఫరీద్ బాగ్ ఇంటి నం.సి–3–123/3 మరియు 123/4 | ” |
| . | 11. | ను బారక్ మహల్, ఇంటి నం.III సి–3–1059/12 | ” |
| 2. | 12. | కొటర్ కామకాన్, మిలటరీ గార్డు క్వార్టర్స్ ఇంటి నం.III సి–3–121 | ” |
| 3. | 13. | ఖాస్ మహల్, ఇంటి నంబర్లు.III –సి–3–1059/3<br>III –సి–3–1059/4 | ” |

| | | | |
|---|---|---|---|
| | | III –సి–3–1059/6<br>III –సి–3–1059/7<br>III –సి–3–1059/9 | |
| 4. | 14. | కొటారో హౌజ్,III సి–3–1040 | ” |
| 5. | 15. | బెంగాళీ నాగ పంచమి. II సి–3 | ” |
| 6. | 16. | మహల్ సరా,III సి–3–1059/2 | ” |
| 7. | 17. | ఛోటా మహల్ (నం.2)IIIసి–3–1059/1 | ” |
| 8. | 18. | జైల్ ఖానా,III సి–3–1059/8 | ” |
| 9. | 19. | చాప్ల ఖానా,III సి–30–1059/10 | ” |
| 0. | 20. | క్లబ్ కామకాన్ III సి–3–1059/11 | ” |
| 1. | 21. | ఇష్రత్ మహల్ వెనుక ఇంటి నం.III సి–3–1 | ” |
| 2. | 22. | డియోడి బహదూర్ జంగ్ ఇంటి నం.సి–3–27 | ” |
| 3. | 23. | డియోడి గౌసుద్దీన్ ఖాన్ III సి–3–23 | ” |
| 4. | 24. | కుతుబ్ ఖానా III సి–3–శూన్యం (నిల్) | ” |
| 5. | 25. | చిన్ని ఖానా III సి–3–1040/1 | ” |
| 6. | 26. మరియు 27 | పెద్ద భవంతి, కొన్ని నివాసాలను కలిగి ఉన్నలింగంపల్లి గార్డెన్, | పాత రహదారిపై మొహల్లా లింగం పల్లి విశ్వ విద్యాలయం అడిక్ మెట్ |

| | | | |
|---|---|---|---|
| | | ప్రహరీ గోడ లోపలి ప్రాంగణంలో 53 ఎకరాలు మరియు ప్రహరీ గోడ వెలుపల 77 ఎకరాలు. సర్వే నం.200; లింగం పల్లి గ్రామం, గర్బి తాలూకా, హైదరాబాద్ జిల్లా, నగర మునిసిపాలిటీ పరిధిలో నెం.ఎ–9–1138 | |
| 7. | 28 | వహీద్ బాగ్ అడ్డా మకాయి, గోడ వెలుపల లింగంపల్లి గార్డెన్ ప్రాంతం నుండి భాగాలుగా చేయబడిన రెండు చిన్న ప్లాట్లు, ఒక చిన్నపాటి పాత భవనం మరియు అద్దెకు ఇచ్చిన గుడి సెలు, 2¼ ఎకరాల విస్తృతి సర్వే నం.200 | మోహల్లా చిక్కడ్ పల్లి |
| 8. | 31 | సరూర్ నగర్ గార్డెన్ బిల్డింగ్ మరియు గార్డెన్ ప్రహరితో విస్తీర్ణం 3 ఎకరాలు. | సరూర్ నగర్ గ్రామం షర్కి తాలూకా |
| 9. | 32 | –డిటో–విస్తీర్ణం 2 ఎకరాలు | ” |
| 0. | 33 | ప్రహరీతో కప్పబడిన హుస్సేన్ షావాలీ గార్డెన్ బిల్డింగ్ శిథిలాలు సర్వే నం.38 విస్తీర్ణం 8 | హుస్సేన్ గ్రామం షావాలీ తాలూకా గర్బీ |

| | | | |
|---|---|---|---|
| | | ఎకరాలు | |
| 1. | 37 | హాఫీజ్ పేట్ పట్టా భూములు, సంఘటిత విస్తీర్ణం 1333 ఎకరాలు | హాఫీజ్ పేట తాలూకా గర్బీ |
| 2. | 38 | హైదర్ నగర్ పట్టా భూములు. సంఘటిత విస్తీర్ణం 1210 ఎకరాలు | హైదర్ నగర్ తాలూకా గర్బీ |
| 3. | 39 | హాఫీజ్ పూర్ సంఘటిత విస్తీర్ణం 2684 ఎకరాలు | హాఫీజ్ పూర్ |
| 4. | 40 | ఘాన్సీ మియాయన్ గుడే పట్టా భూములు సంఘటిత విస్తీరణం 743ఎకరాలు | ఘాన్సీమియాయన్ గుండా |
| 5. | 41 | దుకాణాలు 21, బజార్, షామౌల్ ఉమ్రా, మునిసిపల్ నంబర్లు.III సి-3-1031 నుండి 1033, 1036 నుండి1038, 1047 నుండి 1050. | మొహల్లా షంసులు మ్రా |
| 6. | 42 | దుకాణాలు 6 ఉమ్దా బజారు III యస్-549 నుండి 554 | దూద్బౌలీ సమీపంలో మొహల్లా ఉమ్దా బజార్ |
| 7. | 43 | దుకాణాలు 9 దూద్ బౌలీ III సి-2 నుండి 81155 మరియు 1156. | మొహల్లా దూద్ బౌలీ దర్వాజా |
| 8. | 44 | దుకాణాలు 32 బజార్ షిబ్లీ గంజ్,III సి-3-125 నుండి 137, 151 నుండి 159,146 మరియు 147 | మహల్లా షిబ్లీ గంజ్. |

| | | | |
|---|---|---|---|
| 9. | 45 | దుకాణాలు 34 బజార్ ఖుర్షీద్ గంజ్ III సి–3–89 నుండి 120, 722 మరియు 752 | మోహల్లా ఖుర్షీద్ గంజ్ |
| 0. | 46 | ఇల్లు 1 నం.III సి–3–938 | షా ఇనాయత్ గంజ్ |
| 1. | 47 | ఇల్లు నం.III సి–3–841 | ఖుర్షీద్ గంజ్ |
| 2. | 48 | ఇల్లు నం.III సి–3–184 | ఖుర్షీద్ గంజ్ |
| 3. | 49 | ఇల్లు నం.III సి–3 | షా ఇనాయాత్ గంజ్ |
| 4. | 50 | విశాలమైన ప్రాంగణంలో ఇల్లు 1 నం.III | లాలా గూడా |
| 5. | 51 | బుర్హాన్ పూర్ భూములు, సర్వే నం.333, 102 ఎకరాలు (హైదరాబాద్ వెలుపల రాష్ట్రం) | ఉమగిర్ గ్రామం బుర్హాన్ పూర్ జిల్లా మధ్య ప్రదేశ్ |
| 6. | 52 | పూనా భూములు (హైదరాబాద్ ఎస్టేట్ వెలుపల) | బోట్ క్లబ్ ఎదురుగా పూనా |
| 7. | 53 | ఖండాలా హౌస్ (హైదరాబాద్ రాష్ట్రం వెలుపల) | ఖాండ్లా బొంబాయి రాష్ట్రం |
| | దావా పత్రం (ప్లెయింట్) షెడ్యూలు IV–ఎ | | |
| 8. | 1 | మల్కారం పట్టా భూములు | మల్కారం తాలూకా షాబాద్ |
| 9. | 2 | హస్మత్ పేట్ పట్టా భూములు | హస్మత్ పేట్ తాలూకా గార్బి |
| 0. | 3 | దిల్వర్ గుడా –డిటో– | సుల్తాన్ పూర్ తాలూకా |

| | | | |
|---|---|---|---|
| | | | కలబార్, మెదక్ జిల్లా |
| 1. | 4 | సాహెబ్ గుడా –డిటో– | గ్రామం సాహెబ్ గడ్ తాలూకా ఇబ్రహీంపట్నం |
| 2. | 5 | కదేరాబాద్–డిటో– | కాదేరాబాద్ తాలూకా ఇబ్రహీపంట్నం |
| 3. | 6 | గడ్డి అన్నారం (మల్ల బుండం) | గడ్డిఅన్నారం |
| 4. | 7 | మక్తా మహమ్మద్ బక్స్ ఖాన్ | |
| 5. | 8 | లాలా గూడా పట్టా భూములు | లాలా గుడా తాలూకా, షార్కి |
| 6. | 9 | నాచ్వరామ్ పట్టా భూములు | నాచ్వారం తాలూకా |
| 7. | 10 | ఆవరణ గోడతో చుట్టబడిన బాబా సాహెబ్ గార్డెన్ | ఫిసాల్బంద జాఫర్ నాగా, హైదరాబాద్ |
| 8. | 11 | గుల్బాగ గార్డెన్ భూమి | మునిసిపల్ |
| 9. | 12 | దరిబాబో ప్రో ఓపెన్ ప్లాట్ | హుస్సేని |
| | దరఖాస్తు నం.37/59 లోని జాబితా 'ఎ' లోని ఆస్తులు | | |
| 0. | 1 | 4272 చదరపు గజాల ప్లాట్ నం.1 సరిహద్దులు: ఉత్తరం, కిరాయిదారుకుల్యుంబీ ఆక్రమించిన గృహం, దక్షిణం, తూర్పు మరియు పడమర: రోడ్లు | |
| 1. | 2 | ఫ్లాట్ నం.2,5206 చదరపు గజాలు, సరిహద్దులు: ఉత్తరం:జుల్ఫికర్ అలీ ఖాన్ ఆక్రమించిన గృహం, దక్షిణం: ఎస్టేట్ హౌస్ మరియు ఖాళీ భూమి. తూర్పు: సీజన్ లాల్ గృహం. పడమర: రోడ్డు. | |
| 2. | 3 | ప్లాట్ నం.3,872 చదరపు గజాలు సరిహద్దులు: ఉత్తరం: ఈ ఎస్టేట్లోని ఖాళీ భూమి, దక్షిణం: రోడ్డు, తూర్పు: సజన్ లాల్ గృహం మరియు పడమర: ఎస్టేట్ హౌస్. | |

| | | | |
|---|---|---|---|
| 3. | 4 | ప్లాట్ నం.4,1250 చదరపు గజాలు సరిహద్దులు: ఈ ఎస్టేట్ లోని ఖాళీ భూమి, దక్షిణం: డిటో, తూర్పు: జుల్ఫికర్ అలీఖాన్ ఆక్రమించిన ఎస్టేట్ హౌస్ మరియు పడమర: రోడ్డు. | |
| 4. | 5 | ప్లాట్ నం.5,578 చదరపు గజాలు. సరిహద్దులు: ఉత్తరం: ఈ ఎస్టేట్ లోని ఖాళీ భూమి దక్షిణం: డిటో, తూర్పు: రోడ్డు, పడమర: కిరాయి దారు ఫక్రుద్దీన్ ఖాన్ ఆక్రమించిన ఎస్టేట్ హౌస్ | |
| 5. | 6 | ప్లాట్ నం.6,1556 చదరపు గజాలు. సరిహద్దులు: ఉత్తరం: ఈ ఎస్టేట్ ఖాళీ స్థలం మరియు కిరాయి దారు ఫక్రుద్దీన్  ఆక్రమించిన గృహం, దక్షిణం: డిటో, కుల్సుబీ ఆక్రమించినది. తూర్పు: రోడ్డు, మరియు పడమర: కిరాయి దారు అబ్దుల్ అలీ ఆక్రమించిన ఎస్టేట్ హౌస్ | |
| 6. | 7 | ప్లాట్ నం.7,1522 చదరపు గజాలు: సరిహద్దులు: ఉత్తరం: ఈ ఎస్టేట్ కు చెందిన రోడ్డు, ఈ ఎస్టేట్ కు చెందిన పెంకుటిల్లు: తూర్పు: సిమెంటు రోడ్డు: పడమర: రోడ్డు. | |
| 7. | 8 | ప్లాట్ నం.8,734 చదరపు గజాలు: సరిహద్దులు: ఉత్తరం: ఈ ఎస్టేట్ కు సంబంధించిన పెంకుటిల్లు, దక్షిణం: సజన్ లాల్ గృహం, తూర్పు: సిమెంటు రోడ్డు, మరియు పడమర: కిరాయి దారు జుల్ఫికర్ అలీ ఆక్రమించిన గృహం. | |
| | జాబితా 'ఎ'– 2: | | |
| 8. | 32 | దుకాణం నెం.III సి–184 తినదగిన పేర్లు గలవి. | ఖుర్షీద్ గంజ్ |
| 9. | 33 | దుకాణం నెం.III సి–7222 రత్ ఖానా పేరు గలది | ఖుర్షీద్ గంజ్ |
| 0. | 34 | దుకాణం నెం.III సి–723 అడ్డ ఝుట్కా | ఖుర్షీద్ గంజ్ |
| 1. | 35 | నెం.III సి–752 పేరు | ఖుర్షీద్ గంజ్ |

| | | | |
|---|---|---|---|
| | | గల రెండంతుస్తుల గృహం. | |
| | జాబితా 'ఎ'-3: | | |
| 2. | 1 | హెచ్ క్యు హౌస్ III సి-121 | షిబ్లిగంజ్ బజారు |
| 3. | 2 | బ్యాండ్ రూమ్ III సి-122 | షిబ్లిగంజ్ బజారు |
| 4. | 3 | నవశీష్ మహల్III సి-123/4 | షిబ్లిగంజ్ బజారు |
| 5. | 17 | రూమ్ నెం.III సి-150 | షిబ్లిగంజ్ బజారు |
| 6. | 27 | రూమ్ III సి-149 | షిబ్లిగంజ్ బజారు |
| 7. | 28 | రూమ్ III సి-843 | షిబ్లిగంజ్ బజారు |
| 8. | 29 | రూమ్ III సి-842 | షిబ్లిగంజ్ బజారు |
| 9. | 32 | III సి-999 | షిబ్లిగంజ్ బజారు |
| 0. | 33 | సుమారు 4250 చదరపు గజాల నిష్ప్రయోజనకరమైన భూమి, సరిహద్దులు: ఉత్తరం: హెచ్ క్యు హౌస్ మరియు రోడ్డు: దక్షిణం: నవజీష్ మహల్ తూర్పు: ఈ ఎస్టేట్ రూమ్. పడమర: టార్న్ | |
| | జాబితా 'ఎ'-3 కొనసాగింపు | | |
| 1. | 34 | 400 చదరపు గజాల నిష్ప్రయోజనకరమైన భూమి సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు: దక్షిణం: ఖానా బాగ్, తూర్పు: రోడ్డు, పడమర: నిష్ప్రయోజనకరమైన భూమి | |
| 2. | 35 | 220 చదరపు గజాల నిష్ప్రయోజనకరమైన భూమి సరిహద్దులు: ఉత్తరం: కిచెన్ పేరు గల ఎస్టేట్ హౌస్, దక్షిణం: రోడ్డు: తూర్పు: కిచెన్ గేట్టు: పడమర ఈ ఎస్టేట్ రూమ్ లు. | |
| | జాబితా 'ఎ'-4 | | |
| 3. | 3 | నిష్ప్రయోజనకరమైన రూమ్ నెం.103 | షంసుల్ ఉమ్రా |
| 4. | 5 | బంగ్లా నెం. 2 | షంసుల్ ఉమ్రా |
| 5. | 7 | మల్గీ నం.1041 | షంసుల్ ఉమ్రా |
| 6. | 12 | బంగ్లా నం.1051 | షంసుల్ ఉమ్రా |

| | | | |
|---|---|---|---|
| 7. | 13 | మల్గీ నం.1052 | షంసుల్ ఉమ్రా |
| 8. | 14 | మల్గీ నం.1053 | షంసుల్ ఉమ్రా |
| 9. | 15 | ఖాళీగా ఉన్న భూమి ఎదురుగా: జిలేఖానా గేటు, 150 చదరపు గజాలు, సరిహద్దులు: ఉత్తరం: మసీదు మరియు రోడ్డు. దక్షిణం: కిషన్ లాల్ గృహం. తూర్పు: సిమెంటు రోడ్డు మరియు పడమర: కిషన్ లాల్ గృహం | |
| 10. | 16 | జాగీరు వ్యవహర్త (అడ్మినిస్ట్రేటర్) ఆధీనంలో ఉన్న సదర్ మహబీబీ పేరు గల కటోరా గృహం. | |
| 11. | 17 | 3 నిష్ప్రయోజనకరమైన షాపుల భూమి. | |
| 12. | 18 | లాలా గూడా వద్ద ఖుర్షీద్ బాగ్ లో భూమితో కూడిన నిష్ప నిష్ప్రయోజనకరమైన గృహం నం.12/1-514. | |

47. 28.06.1963 తేదీనాటి ప్రారంభ (ప్రిలిమినర్) డిక్రీ తరువాత , దావాలోని కొన్ని పార్టీలు తమ తమ అవిభాజనీయ వాటాలను దావా షెడ్యూల్డ్ ఆస్తులలో (i) నిజాం మరియు (ii) నవాబ్ ఖాసిం నవాజ్ జంగ్ అనే పేరుగల మరో వ్యక్తి సౌహార్దం బదిలీ చేశాయి . ఈ ఇద్దరు వ్యక్తులను వరుసక్రమంలో ప్రతివాదినంబర్లు. 156 మరియు 157గా దావాలో చేర్చబడ్డారు . దావా దాఖలైన మొదట్లో 43 మంది ప్రతివాదులు మాత్రమే ఉండేవారన్న విషయాన్ని ఈ సందర్భంలో జ్ఞాపకం చేసుకోవాలి.దావాలో వాదనలు వినిపించే సమయంలో , ప్రతివాదుల సంఖ్య. 119కి పెరిగింది మరియు ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీ జారీ సమయానికి, ప్రతివాదుల సంఖ్య.135కు చేరుకుంది. డిక్రీ జారీ అయిన తరువాత ఇది మరింతగా పెరిగింది మరియు నిజాం మరియు నవాబ్ ఖాసిం నవాబ్ జంగ్ లు డిక్రీ పొందిన వ్యక్తుల నుండి 80 శాతం మేర అవిభాజనీయ వాటాలు కొనుగోలు చేసిన తర్వాత 156 మరియు 157 ప్రతివాదులుగా చేర్చబడ్డారు.

48. ప్రారంభ(ప్రిలిమినరీ) డిక్రీ జారీ చేసిన మూడు సంవత్సరాల తర్వాత అడ్వకేట్ కమిషనర్ – సహితమైన–రిసీవర్ దావా పత్రం (ప్లెయింట్)షెడ్యూలుIV లోని ఐటం నంబరు 38లో భాగమైన హైదర్ నగర్ గ్రామంలోని 172 సర్వే నంబరు గల భూమితో సహా భూములను స్వాధీనం చేసుకునేందుకు దరఖాస్తును, దరఖాస్తు నంబరు.268/1996 దాఖలు చేశారు.అయితే ప్రతివాదులు ఏవిధమైన కౌంటర్ దాఖలు చేయలేదు . దావాపత్రం (ప్లెయింట్) షెడ్యూలు మరియు ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీలో హైదర్ నగర్ లోని నిర్ధిష్ట సర్వే నంబర్లను పేర్కొనబడకపోవడంతో , తను రెవెన్యూ రికార్డులను /"పహానీ" పత్రికలను (భూమి హక్కుల రికార్డులు ) ఖాస్రా పహణీలను (ఉర్దూ)

(భూమి హక్కులరికార్డులు ) సమగ్రంగా అధ్యయనం చేసినట్టుగాను ,సర్వేనంబరు.145 (220.10 ఎకరాలు), సర్వేనంబరు. 163 (175.06 ఎకరాలు) మరియు సర్వే నంబరు 172 (196.20 ఎకరాలు) అన్నీకూడా హైదర్నగర్ లో ఉన్నట్లుగాను మరియు అవి దావా పత్రం (ప్లెయింట్) షెడ్యూలు–IVలోని 38వఐటంకు చెందిన భాగమని రిసీవర్ తన నివేదికలో పేర్కొన్నారు.

49. ఇంతలో,హిజ్ ఎగ్జాల్టెడ్ హైనెస్ నిజాం (156వ ప్రతివాది) తన అవిభాజనీయ సగం వాటాను ఎఫ్.ఇ.దీన్షా లిమిటెడ్కు విక్రయించారు . 23.2.1967 తేదీ నాటి రిజిస్టర్ట్ విక్రయ దస్తావేజును చూడండి. తరువాత అది సర్వశ్రీ (మెసర్స్) సైరస్ ఇన్వెస్ట్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (సంక్షిప్తంగా "సైరస్") అయింది. ఈ బదిలీ ప్రక్రియ గుర్తించబడింది . తత్ఫలితంగా దావా సియస్ నంబరు14/1958లో సైరస్ 206వ ప్రతివాదిగా చేర్చబడింది.

50. దరఖాస్తు నంబరు 268/1966లో హైకోర్టు 24.03.1967 తేదీనాటి ఉత్తర్వుల ద్వారా రెండు ప్రాథమిక అంశాలపైన ఆస్తుల స్వాధీనతను రిసీవర్ కు అందించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ (రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆస్తులు స్వాధీనంలో కలిగి వున్నవారు )ను ఆదేశించారు ,అనగా: (i) ప్రారంభ (ప్రిలిమినర్) డిక్రీలో రాష్ట్ర ప్రభుత్వం ఒక పార్టీ ; మరియు (ii) సంబంధిత ఆస్తి "మాతృక" ఆస్తిగా ప్రకటించబడింది.

51. ఆ తరువాత ,సీయస్ నంబరు. 14/1958లో దరఖాస్తు నంబరు. 73/1970 ద్వారా దావా షెడ్యూలు పట్టణ చరస్థిరాస్తులకు సంబంధించి విభజన పథకాన్ని రిసీవర్ దాఖలు చేశారు . హైకోర్టు 29.1.1971 తేదీ నాటి ఉత్తర్వు ద్వారా ఈ పథకాన్ని ఆమోదిస్తూ దావా షెడ్యూల్ వ్యవసాయ భూములకు సంబంధించి కూడా ఒక పథకాన్ని సమర్పించాల్సిందిగా రిసీవర్ను ఆదేశించింది.

52. అప్పుడు, కమిషనర్ –సహితమైన–రిసీవర్ కేవలంక్లెయిములకుసంబంధించి మాత్రమే (కానీ వాస్తవిక ఆధీన భూమి కాదు ) విభజన పథకాన్ని తయారు చేయాలా అన్న సందేహ నివృత్తి కోసం ఒక నిర్దిష్ట దరఖాస్తును , దరఖాస్తు నంబరు. 139/1971 సీయస్ నంబరు. 14/1958లో దాఖలు చేశారు. ఈ విధంగా దాఖలు చేయడానికి గల కారణం వాస్తవంగా ప్రభుత్వంతో పాటు మూడో పక్షపు–(సం) రక్షిత కిరాయి దారులు దావా షెడ్యూలు భూములను కలిగి ఉండడమే .అయితే తన ఆధిపత్యంలోని హైదర్ నగర్ భూములను అప్పగించాలని కోరగా అది ప్రభుత్వ భూమి అంటూ కలెక్టర్ అభ్యంతరం వ్యక్తం చేసారంటూ సదరు దరఖాస్తుకు ఒక వివరణాత్మక పత్రం కూడా చేర్చబడింది.

53. దరఖాస్తు నంబరు.139/1971లో 16-9-1972 తేదీన హైకోర్టు ఉత్తరువులు వెలువరిస్తూ భూములు వాటాదారుల ఆధీనంలో లేనందున , భూముల విలువపరంగా క్లెయిమ్లను మాత్రమే విభజించడానికి రిసీవరును అనుమతించింది.

54. ఆ ప్రకారంగా, హయత్ నగర్ లోని సర్వే నంబర్లు. 145, 163 మరియు 172తో సహా సర్వే నంబర్లకు సంబంధించిన క్లెయిమ్లను మాత్రమే పంపిణీ చేయబడిన విభజన పథకాన్ని 3.12.1972 తేదీన రిసీవర్ సమర్పించారు.

55. తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మాత్రమే పార్టీగా చేరుస్తూ , హైదర్ నగర్ గ్రామంలోని 145,163 మరియు 172సర్వే నంబర్లలోని భూములను అప్పగించాల్సిందిగా ఆదేశమివ్వాలని అభ్యర్థిస్తూ రిసీవర్ సీయస్ నంబరు. 14/1958లో దరఖాస్తు నంబరు. 19/1973 దాఖలు చేశారు. బహుశా తొలగించబడే పార్టీలు ఎవరూ కూడ ఈ దరఖాస్తులో పార్టీలుగా చేరలేదు.

56. హైకోర్టు 05.07.1974 తేదీ ఉత్తర్వుల ద్వారా దరఖాస్తు నంబరు. 19/1973ను అనుమతిస్తూ సర్వే నంబరు 145లోని 220 ఎకరాల 18 గుంటల భూమి, సర్వే నంబరు 163లోని 175 ఎకరాల 6 గుంటల భూమిని రిసీవరుకులాంఛనప్రాయంగా స్వాధీన పరచాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది మిగితా భూముల విషయంలో , లాంఛనప్రాయంగా కూడా అప్పగించే పరిస్థితిలో ప్రభుత్వం లేదని, అందువల్ల హైదర్ నగర్ గ్రామంలోని సర్వే నంబరు. 172లో వున్న భూమితో సహా భూముల వాస్తవ స్వాధీనదారుల వద్ద నుంచి భూములను చట్ట ప్రకారంస్వాధీనం చేసుకోవడానికి రిసీవరును ఆదేశించనట్టుగా హైకోర్టు నమోదు చేసింది.

57. హైకోర్టు 31.01.1976 తేదీన దరఖాస్తు నంబరు. 139/1971లో ఉత్తర్వుల వెలువరిస్తూ వాటా దారులకు భాగపరిష్కారంజరిపి భూముల వాటా కేటాయించడానికి పార్టీలు సంసిద్ధత వ్యక్త పరచడానికి అనుకూలంగా లేక పోవడంతో పౌరన్యాయస్మృతి (సీపీసీ) సెక్షన్ 54 కింద ఈ విషయాన్ని జిల్లా కలెక్టరుకు సూచించడంతో షెడ్యూల్డ్ భూములను విభజించాల్సిందిగా చేవెళ్ల రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (సంక్షిప్తంగా "ఆర్.డీ.ఓ")ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు . చేవెళ్ల ఆర్.డీ.ఓ హైదర్ నగర్ గ్రామంలోని సర్వే నంబర్లు 163 మరియు 145లో గల భూములను విభిన్న పరిధులమేర వాటా దారులకు కేటాయించడం జరిగింది, కానీ సర్వే నంబరు 172కు సంబంధించి ఎటువంటి చర్య చేపట్ట లేదు.

58. సర్వే నంబరు. 172లోని భూమికి సంబంధించినంతవరకు , 1978-79 సంవత్సరానికి రంగారెడ్డి జిల్లా బాలానగర్ మండల రెవెన్యూ అధికారి పాయిగా పదీవీకాలంలో సర్వేనంబరు. 172 లోని 25 ఉప-విభాగాలను పేర్కొంటూ ఫైసల్ పట్టీని జారీ చేసినట్లుగా తెలుస్తుంది . 1948 సంవత్సరానికి ముందు నిజాం /రెవెన్యూ సెక్రటేరియట్ పట్టాలు జారీ చేసినట్లుగా చెప్పబడుతున్న 24 మంది వ్యక్తుల పేర్లు (బొడ్డు వీరస్వామి,రుఖియా బేగం, వారిస్ అలీ మరియు ఘనీ షరీఫ్ లతో కలిపి ) సదరు ఫైసల్ పట్టీలో పేర్కొన్నారు.

59. అందువల్ల రిసీవర్ ఒక నివేదికను దాఖలు చేశారు . దానిపై దరఖాస్తు నంబరు.139/1971లో 12.06.1981 తేదీన కోర్టు ఒక ఉత్తర్వును వెలువరించింది . రిసీవర్ నివేదిక హఫీజ్ పేటలోని సర్వే నంబరు 80 మరియు హైదర్ నగర్ లోని సర్వే నంబరు172లు మినహా ఇతర సర్వే నంబర్ల విభజనకు సంబంధించినదిగా కోర్టు గమనించింది .నివేదిక ప్రతిని ప్రచురించాల్సిందిగా కోర్టు ఆదేశించింది.

60. రిసీవర్ ఆ విధంగా తీసుకున్నచర్యల గురించి తెలుసుకున్న తర్వాత , డిక్రీ తీర్పునకు అనుగుణంగా లేదని, షెడ్యూలు IVలోని ఐటములు 35 నుండి 38 మరియు ఐటమ్ 40ను తొలగిస్తూ ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీని సవరించి జారీ చేయాల్సిందిగా అభ్యర్థిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సీయస్ నంబరు.14/1958లో దరఖాస్తును , దరఖాస్తు నంబరు. 44/1982నుదాఖలు చేసింది . హైకోర్టు 18.12.1982 తేదీన ఈ దరఖాస్తును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది .

61. ఈ దశలో నవాబ్ ఖాసిం నావాజ్ జంగ్ (ప్రతివాది నంబరు 157) మరియు సైరస్ (ప్రతివాది నంబరు 206) సీయస్ నంబరు. 14/1958లో దరఖాస్తు నంబరు 266/1983లో "హాఫీజ్పేట్ గ్రామంలోని సర్వే నంబరు 80లోని 48, 477.5 సెంట్లు (సుమారు 484 ఎకరాలు) మరియు హైదర్ నగర్ లోని సర్వే నెంబరు.172లోని 19, 650, సెంట్లు (సూమారు 196.5 ఎకరాలు) 157 మరియు 206వ ప్రతివాదులకు స్వాధీన పరచాలని మరియు సిటీ సివిల్ కోర్టు ద్వారా స్వాధీనాజ్ఞాపత్రం (వారంట్ ఆఫ్ పొసెషన్) అమలు చేసేలా మరియు హఫిజ్ పేట్లోని సర్వే నంబరు.80 మరియు హైదర్ నగర్ లోని సర్వే నంబరు. 172 లను క్రమంగా 157 మరియు 206వ ప్రతివాదులకు స్వాధీనపర్చాల్సిందని రిసీవర్ -సహితమైన-కమిషనరునుఆదేశించాలని కోర్టును అభ్యర్థించారు . దరఖాస్తులోని ఏకైక ప్రతివాది ,అనగా, రిసీవర్ 'నిరభ్యంతరంగా' ( నో అబ్జెక్షన్ ) అని నివేదించారు . సర్వేనంబరు 172లో పట్టాల ద్వారా భూములను స్వాధీనం చేసుకున్నవ్యక్తులెవరూ దరఖాస్తు నంబరు 266/1983లో పార్టీలుగా చేర్చబడలేదు .హైకోర్టు 20.01.1984 తేదీన దరఖాస్తును

అనుమతించినట్లుగా ఉత్తర్వులు వెలువరిస్తూ హఫీజ్ పేట్ లోని సర్వే నంబరు 80 మరియు హైదర్ నగర్ లోని సర్వే నంబరు 1720లోని భూమిని ఖాసిం నవాజ్ జంగ్ (ప్రతివాది నంబరు 157) మరియు సైరస్ (ప్రతివాది నంబరు 206) లకు సిటీ సివిల్ కోర్టు ద్వారా స్వాధీనాజ్ఞాపత్రం (వారంట్ ఆఫ్ ప్రొసెషన్ ) అమలు చేయడం ద్వారా ఖాసిం నవాబ్ జంగ్ (ప్రతివాది నంబరు 157) మరియు సైరస్ (ప్రతివాది నంబరు 206)ల ఆధిపత్యంలో ఉంచాల్సిందని రిసీవర్ –సహితమైన–కమిషనరును ఆదేశించింది. రిసీవరుకు హైకోర్టు స్వాధీనాజ్ఞాప్రతం (వారెంట్ ఆఫ్ ప్రొసెషన్ ) జారీ చేయాల్సిందిగా ఆదేశించినప్పటికి,అది అమలు కాలేదని పార్టీలు పేర్కొన్నారు . ( బహుశా భూములు తృతీయ పక్షం అధీనంలో ఉండుంటాయి).

62. చివరికి, హైకోర్టు 16.11.1984 తేదీన సీయస్ నంబరు. 14/1958లో దరఖాస్తు నంబరు.276/1984లో ఉత్తర్వులు వెలువరిస్తూ ,నిర్దిష్టమైన 27.10.1984 నాటి తొలి ఉత్తర్వు ఉన్నప్పటికీ విభజనకు పథకాన్ని దాఖలు చేయలేదన్న కారణంగా రిసీవరును తప్పిస్తూ సంబంధిత రికార్డులను హైకోర్టులోని డిప్యూటీ రిజిస్ట్రారుకు 1.12.1984 తేదీ నాటికి అందజేయాలని రిసీవర్ ను ఆదేశించింది.

63. సదరు ఉత్తర్వుననుసరించి, రిసీవర్ తన పదవీ బాధ్యతను హైకోర్టులోని డిప్యూటీ రిజిస్ట్రారుకు అప్పగించారు. అక్కడి నుంచి సర్వే నంబరు. 172 లోని భూమికి సంబంధించి సీయస్ నంబరు14/1958లో రిసీవర్ పాత్ర ముగిసిపోయింది . అంతిమ పరిణామంగా 20.01.1984 తేదీ ఉత్తర్వు మరియు వారెంట్ రిసీవర్ ద్వారా ఆచరణశూన్యం గాను లేదా అమలుకు నోచుకోకుండాను ఉండిపోయాయి.

64. ఆ తరువాత , సైరస్ (ప్రతివాది నంబరు 26) మరియు నవాబ్ ఖాసిం జంగ్ (ప్రతివాది నంబరు 157) లు 29.11.1995 తేదీన సర్వశ్రీ గోల్డ్ స్టోన్ ఎక్స్ పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (సంక్షిప్తంగా “గోల్డ్ స్టోన్”) పేరిట హైదర్ నగర్ లోని సర్వే నంబరు.172లో గల 98.10. ఎకరాల మేర అప్పగింత దస్తావేజును రాసి ఇచ్చారు . ఈ కేటాయింపు ఆధారంగా , గోల్డ్ స్టోన్ నాలుగు దరఖాస్తులను దాఖలు చేసింది, అనగా (i)దరఖాస్తు నంబరు 992/95, హైదర్ నగర్ గ్రామంలోని సర్వే నంబరు 172లోని ఎకరాలు 98.10 గుంటల భూమిపై హక్కుల కేటాయింపును గుర్తించడానికి ; (ii) దరఖాస్తు నంబరు 993/1995, వారిని దావాలో పార్టీలుగా చేర్చడం కోసం ; ( iii) దరఖాస్తు నంబరు 994/1995, 20.01.1984 తేదీన దరఖాస్తు నంబరు. 266/1983లో వెలువరించిన ఉత్తర్వులలో పిటిషనర్ల పేర్ల సవరణ కోసం మరియు హైదర్ నగర్ లోని సర్వే నంబరు 172 లో గల ఎకరాలు 196–20

గుంటలలో సగం వాటామేర స్వాధీన పరచాలనే ఆదేశం కోసం ; ( iv) దరఖాస్తు నంబరు 995/1995, సంబంధిత రికార్డులలో వారి పేర్లను నమోదు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించేందుకు.

65. పైన పేర్కొన్న దరఖాస్తులలో దాతలు (అసైనార్లు ) అనగా, ఖాసిం నవాబ్ జంగ్ (ప్రతివాది నంబరు 157) మరియు సైరస్ (ప్రతివాది నంబరు 206) మాత్రమే పార్టీలుగా చేర్చబడ్డారు.1978-79 నాటి ఫైసల్ పట్టీ ప్రకారం స్వాధీనంలో ఉన్న అన్యవ్యక్తులు (థర్డ్ పార్టీస్ ) ఈ దరఖాస్తులలో ప్రతివాదులుగా చేర్చబడలేదు.

66. హైకోర్టు 28.12.1995 తేదీన ఐ .ఏ.నంబర్లు 992,993,994 మరియు 995/1995 నిరాటంకంగా అనుమతిస్తూ ఉత్తర్వులు వెలువరించింది.

67. ఆ తరువాత , గోల్డ్ స్టోన్ ఇంకా ఇతరులు రంగారెడ్డి జిల్లా కోర్టులో సీయస్ నంబరు.14/1958లో 26-08-1963 నాటి ప్రారంభ (పిలిమినరీ) డిక్రీకి అనుగుణంగా , దావా పత్రం (ప్లెయింట్ ) షెడ్యూలు IV (హయత్ నగర్ లోని సర్వే నెంబరు.172)లోని 38వ ఐటం నంబరును స్వాధీన పరచవలసిందని కోరుతూ వ్యవహారస్మృతి (సీపీసీ) ఆర్డర్ XXI రూల్ 35 కింద ఎగ్జిక్యూషన్ పిటిషన్ ఈపీ. నెంబరు.3/1996 దాఖలు చేశారు. దాతలు (అసైనార్లు) అనగా ఖాసిం నవాజ్ జంగ్ (ప్రతివాది నంబరు 157) మరియు సైరస్ (ప్రతివాది నెంబరు.206) మాత్రమే సదరు ఎగ్జిక్యూషన్ పిటిషన్ లో ప్రతి వాదులు – తీర్పు ఋణ గ్రస్థులు (జడ్జిమెంట్ డేటార్స్) గా పేర్కొనబాడ్డారు. వాస్తవిక స్వాధీనంలో ఉన్న అన్య వ్యక్తులు చేర్చబడలేదు.

68. హైకోర్టు 28-12-1995 తేదీన దరఖాస్తు నంబరు.994/1995లో వెలువరించిన ఉత్తర్వులకు అనుగుణంగా మరియు హైకోర్టు గుర్తించిన అసైన్ మెంట్ కనుగుణంగా ఈ.పీ. నంబరు.3/1996లోని పిటిషనరులకు సర్వే నెంబరు.172లోని 98.10 ఎకరాల భూమిని స్వాధీన పరచాల్సిందిగా జిల్లా కోర్టు , రంగారెడ్డి జిల్లా ఈ.పీ.నెంబరు.3/1996లో ఉత్తర్వులు వెలువరిస్తూ ఆ కోర్టు బెయిలిఫ్ (కోర్టు అమీనా అనబడే వ్యక్తి)ను ఆదేశించింది. తీర్పు ఋణ గ్రస్థుల (జడ్జిమెంట్ డెటార్స్) నుండి ఎటువంటి ప్రతిఘటన లేదని మరియు తను గోల్డ్ స్టోన్ కు భూమిని స్వాధీనపరిచినట్టుగా పేర్కొంటూ కోర్టు బెయిలిఫ్ నివేదిక తేదీ 19-04-1996 సమర్పించాడు.

69.  ఈ  విషయం తెలుసుకున్న తర్వాత, హైదర్ నగర్ లోని సర్వే నెంబరు.172లోని  భూభాగాలను తమ ఆధీనంలో కలిగి ఉన్న పలువురు వ్యక్తులు వివిధ ఉపశమనాలు కోరుతూ వేర్వేరుగా దరఖాస్తులను దాఖలు చేశారు. సులభ గుణగ్రహణ కోసం అవి ఈ కింద పట్టికాబద్ధం చేయబడ్డాయి:

| దరఖాస్తు సంఖ్య | దాఖలు చేసిన వారు | దాఖలు చేసిన శాసన నిబంధన | దరఖాస్తు అభ్యర్థన |
|---|---|---|---|
| 585/2002 | 34 మంది వ్యక్తులు | ఆర్డర్ 21, రూల్స్ 97 నుండి 101, రెడ్ విత్ సెక్షన్ 151, వ్యవహార స్మృతి (సీపీసీ) | (న్యాయం) నిర్ణయించి,సర్వే నంబరు.172/10లో 5 ఎకరాల 28 గుంటల మేర వారి క్లెయిమ్ ను అనుమతించాలి. |
| 708/2002 | ఇద్దరు వ్యక్తులు | సెక్షన్ 151, వ్యవహార స్మృతి (సీపీసీ) | (న్యాయం) నిర్ణయించి,సర్వే నంబరు.172/10లో 5 ఎకరాల 28 గుంటల భూమిలో భాగమైన 722 చదరపు గజాల మేర వారి క్లెయిమ్ ను అనుమతించాలి. |
| 1318/2003 | 34 మంది వ్యక్తులు | సెక్షన్ 47 రెడ్ విత్ ఆర్డర్ 21, రూల్ 58 వ్యవహార స్మృతి (సీపీసీ) | వారి క్లెయిమ్ లోని (న్యాయం) నిర్ణయించి ఆధిపత్యాన్ని తిరిగి ఇవ్వవలసిందిగా ఆదేశించాలి. |
| 1319/2003 | 105 మంది వ్యక్తులు | ఆర్డర్ 21, రూల్ 99 రెడ్ విత్ సెక్షన్ 151 | ఆధిపత్యాన్ని లాంఛన ప్రాయంగా తిరిగివ్వాలని ఆదేశించాలి. |
| 1320/2003 | 14 మంది వ్యక్తులు | ఆర్డర్ 21, రూల్ 97 రెడ్ విత్ సెక్షన్ 151 వ్యవహారస్మృతి (సీపీసీ) | ఈ.పీ.నంబరు.3/1996లో 29-03-1996 తేదీ ఆజ్ఞా పత్రం (వారెంటు) వెనక్కు రప్పించాలి. |

70.  దరఖాస్తు నంబరు.994/1995లో హైకోర్టు ఇచ్చిన ఆదేశాన్ని మించి ఈ కోర్టు ముందుకు వెళ్లలేదన్న కారణంతో రంగారెడ్డి జిల్లాలోని జిల్లా కోర్టు పై దరఖాస్తులను స్వీకరించడానికి కూడా నిరాకరించింది.

71. తమ దరఖాస్తులను కూడా స్వీకరించకుండా నిరాకరించినందుకు బాధితులు శ్రీ సత్యసాయి కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ పేరు గల సొసైటీ ఒకటి సీ.ఆర్.పీ నంబరు.4921/1996లో పునరీక్షణ దరఖాస్తు (రివిజన్ పిటిషన్) ను హైకోర్టులో దాఖలు చేసింది. సెట్విన్ ఎంప్లాయీస్ హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీ అనే పేరు గల మరో సొసైటీకి చెందిన కొందరు సభ్యులు మరియు శ్రీ సత్యసాయి కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ కు చెందిన 33 మంది సభ్యులు ఈ పిటిషన్ ను దాఖలు చేశారు.

- ❖ దరఖాస్తు నంబరు.994/1995లో 28-12-1995 తేదీన హైకోర్టు వెలువరించిన ఉత్తర్వును సవాలు చేస్తూ ఓ.యస్.ఎ నంబర్లు.10, 11 మరియు 20/1996; మరియు
- ❖ మరో ఈ.పి.నంబరు.4/1996కు సంబంధించిన సి.యస్. నంబరు.14/1958లో మరో దరఖాస్తు నంబరు.963/1995లో ఓ.యస్.ఎ నంబరు.19/1996లో హైకోర్టు వెలువరించిన ఉత్తర్వును సవాలు చేస్తూ దాఖలు చేయబడినది.

72.  హైకోర్టులోని ద్విసభ్య ధర్మాసనం 06-11-1996 తేదీన ఉత్తర్వులు వెలువరిస్తూ ఆ ఒరిజినల్ సైడ్ అప్పీళ్లను అనుమతించింది మరియు:

- ❖ క్లెయిమ్ పిటిషన్లను స్వీకరించి పూర్వాపరాల (మెరిట్స్) ఆధారంగా పరిష్కరించాల్సిందిగా రంగారెడ్డి జిల్లాలోని జిల్లా కోర్టును ఆదేశించింది.
- ❖ క్లెయిమ్ పిటిషనర్లకు భూమిని స్వాధీనపరచే అంశాన్ని పునరుద్ధరించాలని మరియు ఈ.పీ(లు)లో ఎలాంటి ఉత్తర్వులైనా వెలువరించే ముందు వారి అభ్యంతరాలను వినాల్సిందిగా ఆదేశించారు.

73.  క్లెయిమ్ పిటిషన్ లను నమోదు చేసి కేసు పూర్వాపరాల (మెరిట్స్) ఆధారంగా పరిష్కరించాల్సిందిగా రంగారెడ్డి జిల్లాలోని జిల్లా కోర్టును ఆదేశిస్తూ సి.ఆర్.పి. నంబరు.4921/1996 లో ఇదే విధమైన ఉత్తర్వులు వెలువడ్డాయి.

74. సదరు ఉత్తర్వులను సవాలు చేస్తూ   , గోల్డ్ స్టోన్ ఎక్స్ పోర్ట్స్ మరియు ఇతరులు దాఖలు చేశారు,

- ఓ.యస్.ఎ. నంబర్లు.11 మరియు 20/1996లో 06-11-1996 తేదీన హైకోర్టు వెలువరించిన ఉత్తర్వులను సవాలు చేస్తూ యస్.యల్.పి(సి) నంబర్లు.8787-8789/1997; మరియు
- ఓ.యస్.ఎ.నంబరు.10/1996(దరఖాస్తునెం.994/1996 మరియు ఈ.పి.నంబరు.3/1996లకు సంబంధించి)లోని ఉత్తర్వులను సవాలు చేస్తూ యస్.యల్.పి(సి) నెం.23706/1996.

75. ఈ కోర్టు 14-08-1997 తేదీన ఉత్తర్వులు వెలువరిస్తూ ఆ యస్.యల్.పి. లన్నింటినీ అనుమతిస్తూ 10 ,11 మరియు 20/1996 నంబర్ల. ఓ.యస్.ఎ.లను తిరిగి విచారణకైహైకోర్టుకు పంపింది. ఇది మొట్ట మొదటి రిమాండు ఉత్తర్వు.

76. విరామ కాలం (ఇంటరగ్నం)లో , గోల్డ్ స్టోన్ మరియు 15 మంది ఇతరులు హైదర్ నగర్ గ్రామంలోని సర్వే నెంబరు.172 లోని 98.10 ఎకరాలకు సంబంధించి నవాబ్ ఖాసిం నవాబ్ జంగ్ (ప్రతివాది నంబరు.157) యొక్క చట్టరీత్యా హక్కుదారులను (లీగల్ రిప్రజెంచేటివ్స్) చేరుస్తూ తుది (ఫైనల్) డిక్రీ జారీ చేయాల్సిందని అభ్యర్థిస్తూ , 17-04-1996 తేదీన దరఖాస్తు నంబరు.994/1995 28-12-1995 తేదీ నాటి హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా వారికి జిల్లా జడ్జి, రంగారెడ్డి జిల్లా ఆస్తి విడుదల చేశారన్న కారణంగా సి.యస్ నంబరు.14/1958లో దరఖాస్తు నంబరు.517/1998 ను దాఖలు చేశారు. ఈ దరఖాస్తును అనుమతిస్తూ హైకోర్టు 24-04-1998 తేదీన ఉత్తర్వులు వెలువరించింది మరియు గోల్డ్ స్టోన్ కు అనుకూలంగా తుది డిక్రీ (ఫైనల్ డిక్రీ) జారీ చేయబడింది. హైదర్ నగర్ గ్రామ ంలోని (షెడ్యూల్ IV ఐటమ్ నంబరు.38) సర్వే నెంబరు.172 లోని 98 ఎకరాల 10 గుంటల స్థలానికి సంబంధించిన ఆస్తిని రంగారెడ్డి జిల్లాలోని జిల్లా కోర్టు బెయిలిఫ్ ( కోర్టు అమీనా అనబడే వ్యక్తి) ద్వారా 17-04-1996 తేదీన ఈ.పి.నంబరు.3/1996లో వారికి స్వాధీన పరచినట్టుగా నమోదు చేయబడింది.విభాగ దావా చరిత్రలో , ప్రారంభ డిక్రీ (ప్రిలిమినరీ డిక్రీ)ని అమలు పరచిన తర్వాత మరియు ఆస్తిని స్వాధీన చేసుకున్న తరువాత తుది (ఫైనల్) డిక్రీ జారీ చేయడం బహుశా ఇదే మొదటి ఉత్తర్వు అయిఉండవచ్చు.

77. తుది (ఫైనల్) డిక్రీ ఆమోదించిన కొన్ని నెలలోనే తిరిగి విచారణకు పంపిన ఒరిజినల్ సైడ్ అప్పీళ్లను స్వీకరించిన హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం వాటిని కొట్టివేస్తూ 10-11-1998 తేదీన ఉత్తర్వులు జారీ చేసింది. క్లెయిమ్ పిటిషన్లు విచారణార్హతను కలిగి లేవని , అందులోని క్లెయిమ్దారులు

సి.యస్ నంబరు.14/1958 డిక్రీలోని పార్టీల ద్వారా హక్కులను క్లెయిమ్ చేస్తున్నట్టుగా ఉత్తర్వులో చెప్పబడింది. ఫలితంగా , ఆటంక వాదుల క్లెయిమ్లు కొందరు తీర్పు రుణగ్రస్థుల ద్వారా ఉన్నాయని మరియు ఆ కారణంగా రుణగ్రస్థుల ద్వారా , లేదా వారి ద్వారా క్లెయిమ్ చేసే వ్యక్తుల ద్వారా గాని ఆర్డర్ XXI రూల్ 97 లేదా 99 కింద దరఖాస్తులు నిర్వాహణీయం కావని పేర్కొనబడింది.

78. 10-11-1998 తేదీ హైకోర్టు ఉత్తర్వు సివిల్ అప్పీలు నంబరు. 7983/2001 ఈ కోర్టులో సవాలుకు సంబంధించిన అంశంగా మారింది , సివిల్ అప్పీలు నంబర్లు.7984-85 మరియు 7986-88/2001తో పాటుగా యన్.యస్.యస్ నారాయణ శర్మ వర్సెస్ మెస్సర్స్ గోల్డ్ స్టోన్ ఎక్స్ పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ [(200201 యస్.సి.సి. 662] లో రిపోర్టు కాబడిన 23-11-2021 తేదీ తీర్పు ఆధారంగా క్లెయిమ్ పిటిషనర్లు జాగీర్ అబాలిషన్ రెగ్యులేషన్స్ లోని నిబంధనల ప్రకారం క్లెయిమ్ పిటిషనర్లు స్వతంత్రంగా హక్కులను క్లెయిమ్ చేస్తున్నందున క్లెయిమ్ పిటిషన్లు నిశ్చయంగా నిర్వహించదగినవిగా ఈ కోర్టు నిర్ణయానికి వచ్చింది. ఆ విధంగా నిర్ధారించిన తర్వాత ఈ కోర్టు ఈ విషయాన్ని తిరిగి క్లెయిమ్ పిటిషన్ల తాజా విచారణకై హైకోర్టుకు పంపింది. ఈ కోర్టులో అప్పీలుదారులు దాఖలు చేసిన పిటిషన్లను (ఆ సందర్భంలో) పరిశీలన కోసం ఏక సభ్య ధర్మాసనం ముందు ఉంచాలని ఈ కోర్టు ఆదేశించింది.

79. ఈ కారణంగా , దరఖాస్తు నంబరు.994తో సహా అన్ని దరఖాస్తులను యల్. నరసింహారెడ్డి,న్యాయమూర్తి (అప్పటి న్యాయమూర్తి) ముందు ఉంచబడ్డాయి. వివేకవంతులైన న్యాయమూర్తి ఆ దరఖాస్తులలో పరిశీలన కోసం ఉత్పన్నమయ్యే 11 వాదాంశాలను మరియు 2 అదనపు వాదాంశాలను నిర్దిష్టపరిచారు.

80. చివరికి, వివేకవంతులైన న్యాయమూర్తి 26-10-2004 తేదీన ఉత్తర్వులు వెలువరిస్తూ అన్ని దరఖాస్తులను పరిష్కరించారు , ఈ కింద ఉదహరించిన వాటి ఆపరేటివ్ ఆర్డర్ , స్వయం వివరణాత్మకం:

"68.పైన పేర్కొనబడిన కారణాల వల్ల ;

(ఎ) దరఖాస్తు నంబరు.994/95 కొట్టి వేయడమైనది.

(బి) దరఖాస్తు నంబర్లు.585 మరియు 708/2002 మరియు 1318 నుండి 1200/2003 అనుమతించబడినవి.

(సి) సంబంధిత భూమి ఖాళీగా ఉందని పిటిషనర్లు మొదటి నుంచి చివరి వరకు వాదిస్తునేఉన్నారు. రంగారెడ్డి జిల్లాలోని జిల్లా కోర్టులో ఈ.పీ. దాఖలు చేయడం ఇంకా అందులో తీసుకున్న వివిధ చర్యలు చట్టవిరుద్ధంగా ఉన్నాయి. అందువల్ల ,పేర్కొనబడిన స్వాధీనత యొక్క అప్పగింత పిటిషనర్లకు లాంఛనమైన అప్పగింత అని చెప్పాలి.

(డి) ప్రతివాదులు వారి వారి విక్రయ దస్తావేజుల ప్రకారం భూముల స్వాధీనం మరియు వాటిపై హక్కులు కలిగి ఉన్నట్టుగా కనుగొనబడింది. స్వాధీనత యొక్క అప్పగింత కేవలం లాంఛనమైనఅప్పగింత అయినందున, అది కూడా ఖాళీ భూమికి సంబంధించి , సదరు భూమిని వారు స్వాధీనంలో ఉంచుకోవచ్చు.పిటిషనర్లకు మాత్రం ఏవిధమైనహక్కు లేదు. భూమికి సంబంధించి స్వాధీనపు హక్కు ఈ.పీ. నంబరు.3/1996కి సంబంధించిన అంశాన్ని కలిగి ఉంది.

(ఇ) భూమిని తమ ఆధీనంలో ఉంచుకోవడానికి ప్రతివాదుల స్వాధీనపు హక్కుపై పిటిషనర్ల నుండిఏదైనా ప్రతిఘటన ఎదురైనా ,దీనికి సంబంధించి ఏదైనా దరఖాస్తు దాఖలు చేయబడినారంగారెడ్డి జిల్లాలోని జిల్లా కోర్టు ప్రతివాదులకు ఆ భూమిని తిరిగి అప్పగించాల్సిందని ఆదేశించాలి.

(ఎఫ్) తమకు ఉన్నఎసైన్డ్ భూమి హక్కులకు సంబంధించి చట్ట ప్రకారం చర్యలు తీసుకునే అధికారాన్ని పిటిషనర్లు కలిగి ఉంటారు.

81. వివేకవంతులైన సింగిల్ జడ్జి వెలువరించిన ఉత్తర్వు తేదీ.26-10-2004 వల్ల బాధ పడ్డ డిక్రీల గ్రహీతలు (అసైనీలు) అప్పీళ్ల బ్యాచ్ , ఓ .యస్.ఏ నంబర్లు. 52 నుండి 59/2004 దాఖలు చేశారు. హైకోర్టులోని ద్విసభ్య ధర్మాసనం 23-06-2006 తేదీన ఉమ్మడి ఉత్తర్వు వెలువరిస్తూ క్లెయిమ్ పిటిషనర్లు తమ స్వతంత్ర హక్కు , స్వాధీనపు హక్కు స్వాధీనతా స్వభావం ఏది గాని నిరూపించడంలో విఫలమయ్యారంటూ అప్పీళ్లను అనుమతించింది.

82. 23-06-2006 తేదీ ఉత్తర్వులను సవాలు చేస్తూ క్లెయిమ్ పిటిషనర్లు ఈ కోర్టులో అప్పీళ్లు , సి.ఏ. నంబర్లు.3327-3331/2014 దాఖలు చేశారు. ఈ కోర్టులో అప్పీళ్లు విచారణకు వచ్చినప్పుడు, ద్విసభ్య ధర్మాసనంలోని న్యాయమూర్తి ఒకరు (న్యాయమూర్తి బి.శేషశయన రెడ్డి) గతంలో రంగారెడ్డి జిల్లాలో జిల్లా జడ్జిగా ఉండగా సవాలు చేయబడ్డ ఉత్తర్వును పరిశీలించి క్లెయిమ్ పిటిషనర్లకు అనుకూలంగా ఉత్తర్వును వెలువరించినట్టు ఈ కోర్టు గమనించింది. అందువల్ల , వివిధ పార్టీలకు ప్రాతినిధ్యం వహిస్తున్న న్యాయవాదులుద్విసభ్య ధర్మాసనం 23-06-2006వ తేదీన ఓ.యస్.ఏలలో వెలువరించిన ఉత్తర్వును పక్కన పెట్టి మరోసారి విషయాన్ని తిరిగి విచారణకై పంపడానికి సమ్మతించారు. ఆ ప్రకారంగా, ఈ కోర్టు 05-03-2014 తేదీన ఉత్తర్వులు వెలువరిస్తూ హైకోర్టులోని ధర్మాసనం 23-06-2006 తేదీన వెలువరించిన ఉత్తర్వులను పక్కన పెట్టి ఓ.యస్.ఏలను తిరిగి విచారణకై హైకోర్టుకు పంపాలని నిర్ధారిస్తూ అప్పీళ్లను అనుమతించింది.

83. రిమాండు ఉత్తర్వు తరువాత , అనేక దరఖాస్తులతో పాటుగా ఒరిజినల్ సైడ్ అప్పీళ్లు హైకోర్టులోని ద్విసభ్య ధర్మాసనం ముందు విచారణ కోసం పట్టికలో (లిస్టింగ్) చేర్చబడ్డాయి. 14-03-2018 తేదీన హైకోర్టులోని ద్విసభ్య ధర్మాసనం కేవలం సి.యస్. నంబరు.14/1958 నుండి ఉత్పన్నమయ్యే సమస్త పెండింగు అప్పీళ్లు మరియు దరఖాస్తులను 14 రకాలుగా వర్గీకరిస్తూ , తదుపరి తేదీ నుండి అప్పీళ్లు మరియు దరఖాస్తు లన్నింటిలోను వాదనలు వినిపించడానికి సిద్ధంగా ఉండాల్సిందని పార్టీలను ఆదేశిస్తూ ఉత్తర్వులు వెలువరించింది.

84. ఇది డిక్రీ రూప ఉత్తర్వు కానప్పటికీ , సమస్త అప్పీళ్లు మరియు దరఖాస్తుల విచారణ నిర్మాణాత్మకంగా కొనసాగేందుకు వీలుగా స్థిర చర ఆస్తుల సంరక్షణ ( హౌస్ కీపింగ్ ) కోసమే అయినప్పటికీ, ఈ ఉత్తర్వును నవాబ్ ఖాసిం నవాబ్ జంగ్ మరియు గోల్డ్ స్టోన్/ట్రినిటీ యొక్క శాసన రీత్యా వారసులు యస్.యల్.పి.(సివిల్) డేరీ నంబరు.40990/2018 ద్వారా ఈ కోర్టులో సవాలు చేశారు. 14-03-2018 తేదీ నాటి హైకోర్టు ఉత్తర్వులను సవాలు చేస్తూ ఈ వ్యక్తులు వెలిబుచ్చిన ఫిర్యాదు ఏమిటంటే విచారణ కోసం అప్పీళ్లు మరియు దరఖాస్తులను వర్గీకరించడం ద్వారా , హైకోర్టు ఇప్పటికే పరిష్కరించిన అప్పీళ్లను కూడా తిరిగి ప్రారంభించే అవకాశం ఉంది.

85. ఈ కోర్టు 16-11-2018 తేదీన స్పెషల్ లీవ్ పిటిషన్ను అనుమతించే దశలోనే , ప్రతివాదులకు నోటీసు ఉత్తర్వు చేయకుండా, పరిష్కరించింది. ఆ ఉత్తర్వు ఈ కింది విధంగా ఉంది:

“ఆలస్యం మాఫీ చేయబడింది.

విద్యావంతులైన న్యాయవాది మిస్టర్ గోపాల్ శంకర్ నారాయణ్ , వాదనలు వినిపిస్తూ హైకోర్టు ఆ రెండవ అప్పీళ్లను కూడా తిరిగి ప్రారంభించే అవకాశం ఉందన్నారు.
సంకోచం అనేది ఆక్షేపించబడిన ఉత్తర్వులో హైకోర్టు చేసిన ఈ కింది పరిశీలనపై ఆధారపడి ఉంది:-

“XIII మరియు XIV కేటగిరీ కిందకు వచ్చే అన్ని రిట్ పిటిషన్ లన విద్యావంతులైన ప్రభుత్వ న్యాయవాది రిట్ పిటిషన్లలో వాదనలువినిపించడానికి 10-04-2018 నుండి సంసిద్ధులై ఉంటారన్న నిశ్చిత అవగాహనతో 10-04-2018 నుండి రోజువారీప్రాతిపదికన విచారణకు తీసుకోబడేలా నిర్ణయించబడింది. వెసులు బాటు కోసం, కేసులజాబితా ఆవిధంగా ఎటువంటి మార్పు లేకుండా ముద్రించబడుతుంది, ఎందుకంటే అన్ని వైపులా వాదనలు వినిపించే విద్యావంతులైన న్యాయవాదులు రిసీవర్లు — తో కమిషనర్లు దాఖలు చేసిన మెమో యొక్క ప్రయోజనాన్ని పొందడం మూలంగా మరియు ఈ కేటగిరీల పరిధిలోకి వచ్చేకేసుల విచారణకు సంబంధించి సన్నద్ధమై రావడమన్నది వారి ఇష్టం. ”

రిమాండు కారణంగా అమలు పరచటమనేది అన్యథా మిగిలి ఉన్న రిట్ పిటిషన్లకు మాత్రమే వర్తిస్తుందన్నది సుస్పష్టమే.

పైన పేర్కొన్నవాటి దృష్ట్యా , స్పెషల్ లీవ్ పిటిషన్ తీర్పు చేయడమైనది.”

86. పైన పేర్కొనబడిన పరిష్కారంతో సంతృప్తి చెందకపోవడంతో పై స్పెషల్ లీవ్ పిటిషన్ ను 28-11-2018 తేదీన వివరాణార్థం ప్రస్తావించబడడంతో మరోసారి విచారణకు తీసుకు రాబడింది. ఆవిధమైన ప్రస్తావనపై , ఈ కోర్టు 28-11-2018 తేదీన వెలువరించిన ఉత్తర్వు ఈ కింది విధంగా ఉంది:

“16-11-2018 తేదీ ఉత్తర్వులోని ఆపరేటివ్ ఆర్డర్ ఈ దిగువ పేర్కొనబడిన విధంగా సవరించబడింది (మూలాధారమైన మార్పులతో) :
“రిమాండు కారణంగా ఇతర విధంగా మిగిలి ఉన్న రిట్ పిటిషన్లు మరియు అప్పీళ్లకు (ఓ.యస్.ఏలు) మాత్రమే ఈ (న్యాయం) నిర్ణయం వర్తిస్తుందని స్పష్టీకరించబడింది.”

మిగిలిన ఆర్డర్ ఎలా ఉన్నది అలానే ఉంటుంది."

87. ఆ తరువాత , హైకోర్టులోని ద్విసభ్య ధర్మాసనం ఒరిజినల్ సైడ్ అప్పీళ్లు అన్నింటిని చేపట్టి 20-12-2019 తేదీన ఉమ్మడి ఉత్తర్వులు వెలువరిస్తూ తీర్పు చేసింది. ద్విసభ్య ధర్మాసనం తీర్పులోని ఆపరేటివ్ ఆర్డర్ ఈ కింది విధంగా ఉంది :

"414.ఫలితంగా:

(ఎ) ఓ.యస్.ఏ.నంబర్లు.54, 56 , 57 , 58/2004 కొట్టి వేయడమైనది మరియు వ్యవహారస్మృతి (సీపీసీ) ఆర్డర్ 21 ,రూల్ 97-101 కింద ఈ.పీ.నంబరు.3/1996లో దాఖలు చేసిన క్లెయిమ్ పిటిషనులలోని దరఖాస్తునంబరు.585/2002 ,దరఖాస్తు నంబరు.708/2002 ,దరఖాస్తు నంబరు.1319/2003మరియు దరఖాస్తు నంబరు.1320/2003లో వివేకవంతులైన సింగిల్ జడ్జి 26-10-2004తేదీన వెలువరించిన ఉమ్మడిఉత్తర్వును ఖాయ పరచబడింది.

(బి) క్లెయిమ్ పిటిషన్లు/దరఖాస్తు నంబరు.585/2002 , దరఖాస్తు నంబరు.708/2002, దరఖాస్తు నంబరు.1319/2003 మరియుదరఖాస్తునంబరు.1320/2003లలోక్లెయిమ్ చేయబడినఆస్తులకు సంబంధించి ఓ.యస్.ఏలలోని క్లెయిమ్పిటిషనర్లు/ ప్రతివాదులు తమ హక్కును, స్వాధీనపు హక్కును నిరూపించు కున్నారని స్పష్టంగా విశదీకరించడమైనది.

(సి) అప్పీలుదారులు ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీ ప్రకారం క్లెయిమ్ చేసే హైదర్ నగర్ గ్రామంలోని భూమి (అందులోని సర్వే నెంబరు. 172తో కలుపుకుని ఖుర్షీద్ జాపాయిగా మాతృక ఆస్తి అన్న విషయాన్ని నిరూపించడంలో విఫలమయ్యారని మేము ప్రకటిస్తున్నాము.

(డి) హైదర్ నగర్ గ్రామంలోని భూమి జాగీర్ భూమి అని , అయితే 1948 పూర్వమే 1947 సంవత్సరంలో హెచ్.ఇ.హెచ్ నిజాం యొక్క రెవెన్యూ సెక్రటేరియట్ రుక్వియా బేగం , వారిస్ అలీ,ఝనీ షరీఫ్,బొడ్డు వీరస్వామి వంటి సాగు రైతులకు ఇంకా ఇతర పట్టాదారులుగా భావించబడిన వారికి ఖుర్షీద్ జా పాయిగా కింద పట్టాలు మంజూరుచేయబడ్డాయి. కాబట్టి ఈ భూమిపై హక్కు 1948కి పూర్వమే సదరు సాగు రైతులకు ఇవ్వబడింది మరియు వారు క్లెయిమ్ పిటిషనర్లకు చట్టబద్దమైన హక్కు గురించి తెలియపరిచారు. ఆ కారణంగా ఈ భూమి హైదరాబాద్ జాగీర్ అబాలిషన్ రెగ్యులేషన్ , 1358 ఫసలీ అమలులోకి వచ్చిన తరువాత రాష్ట్ర ప్రభుత్వ అధీనంలో ఉండజాలదు.

(ఇ) సుప్రీం కోర్టు ఓ.యస్.ఏ.నంబరు.59/2004ను ఈ కోర్టుకు రిమాండు చేయకపోయినప్పటికీ , సదరు ఓ.యస్.ఏలోని 23-06-2006 తేదీ ఉత్తర్వు అధికార పరిధి లేని న్యాయమూర్తిచే అనుమతించబడినట్లుమరియు చట్టబద్ధమైన చెల్లుబడ కోల్పోయినట్లు వివరించబడింది , పర్యవసానంగా దరఖాస్తు నంబరు.585/2002 , దరఖాస్తు నంబరు.708/2002 , దరఖాస్తు నంబరు. 1320/2003లోని క్లెయిమ్ పిటిషనర్లతో సహ ఎవరికీ వర్తించ జాలవనిమేము నిర్ధారిస్తున్నాము,ఇంకా మొత్తం ఉత్తర్వు ,అందులోని నిర్ణయాలు/పరిశీలనలు , క్లెయిమ్ పిటిషనర్లు తమఅధీనంలో ఉన్న భూములకు గల హక్కులను నిరూపించలేకపోయారన్ననిర్ణయంతో సహా చెల్లుబాటు కావని కూడా మేము నిర్ధారిస్తున్నాము.

(ఎఫ్) కోర్టును ఇంకా క్లెయిమ్ పిటిషనర్లను మరియు హైదర్ నగర్ గ్రామంలోని ఇతర భూయజమానులను ఉభయుల్ని దగా చేసి ఆగ్రామంలోని భూములకు సంబంధించి సి .యస్. నంబరు.14/1958లో ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీ తేదీ.28-06-1963 పొందినట్టు గాను మరియు దానిని మొదటి నుంచి చెల్లనిదిగా (వాయిడ్ అబ్ ఇనీషియో) మేము ప్రకటిస్తున్నాము.

(జి) ఈ కోర్టు వెలువరించిన దరఖాస్తు నంబరు.266/1983లోని20-01-1984 తేదీ ఉత్తర్వు మరియు దరఖాస్తు నంబరు.994/1995లోని 28-12-1995 తేదీ ఉత్తర్వు , వాటిల్లోని దరఖాస్తు దారులుకోర్టును మరియు క్లెయిమ్ పిటిషనర్లను దగా చేశారని మరియుస్వభావ రీత్యా కుమ్మక్కు అయ్యారని , పర్యవసానంగా క్లెయిమ్ పిటిషనర్లు ఇంకా తృతీయ పక్షానికి వ్యతిరేకంగా వాటిని అమలు పరచడానికి అనుమతించబడదని మేము ప్రకటిస్తున్నాము.

(హెచ్) సి.యస్.నంబరు.14/1958లోని దరఖాస్తు నంబరు.517/1998లో 24-04-1998 తేదీన తుది (ఫైనల్) డిక్రీ జారీకి వెలువరించిన ఉత్తర్వు పూర్తి నిష్ఫలమైనదని మేము ప్రకటిస్తున్నాము మరియు రంగారెడ్డి జిల్లా హైదర్ నగర్ గ్రామంలోని షెడ్యూలు IV, ఐటమ్ 38లోని సర్వే నంబరు.172లోని 98 ఎకరాల 10 గుంటల భూమికి సంబంధించి తుది (ఫైనల్) డిక్రీ అంటూ లేదని కూడా మేము ప్రకటిస్తున్నాము.

(ఐ) సి.యస్.నంబరు.14/1958లోని ఈ.పి.నంబరు.3/1996లో తేదీ ఉత్తర్వు, అలాగే 29-03-1996 తేదీన అధికార పత్రం (వారంట్) అమలు పరచిన 19-04-1996 తేదీ బెయిలిఫ్ (కోర్టు అమీనా అనబడే వ్యక్తి) నివేదికలేనటువంటివిగామరియు పూర్తి నిష్ఫలమైనదిగా మరియు

అప్పీలుదారులు క్లెయిమ్ పిటిషనర్లకువ్యతిరేకంగా లేదా ఏదైనా తృతీయ పక్షానికి వ్యతిరేకంగా ఏప్రొసీడింగులలోను వారిపై ఆధార పడకుండా నిషేధించబడ్డారు.

(జె) దరఖాస్తు నంబరు.585/2002 , దరఖాస్తు నంబరు.708/2002 , దరఖాస్తు నంబరు.1319/2003లోని క్లెయిమ్ పిటిషనర్లు హైదర్ నగర్ గ్రామంలోనిసర్వే నంబరు.172లో క్లెయిమ్ చేసినభూములను [ఈ.పీ.నంబరు.3/1996లో బెయిలిఫ్ (కోర్టు అమీనాఅనబడే వ్యక్తి) నివేదిక తేదీ 19-04-1996 ప్రకారం వారి నుండి తీసుకోబడ్డాయి] తక్షణం సదరు క్లెయిమ్ పిటిషనర్లకు స్వాధీనపరచాలని మరియు వారి స్వాధీనత ఇంకా ప్రయోజనాల విషయంలో కూడ అప్పీలుదారులు అడ్డుకోకుండా నిషేధింపబడ్డారని మేము ఆదేశించడమైనది.

(కె) ఈ క్రింద పేర్కొన్న ఇంప్లీడ్ పిటిషన్లను కొట్టి వేయడమైనది.

1. ఓ.ఎస్.ఎ.నం.54/2004లో ఐ.ఎ.నం.1/2014
2. ఓ.ఎస్.ఎ.నం.54/2004లో ఐ.ఎ.నం.2/2014
3. ఓ.ఎస్.ఎ.నం.54/2004లో ఐ.ఎ.నం.2/2019
4. ఓ.ఎస్.ఎ.నం.54/2004లో ఐ.ఎ.నం.3/2019
5. ఓ.ఎస్.ఎ.నం.56/2004లో ఐ.ఎ.నం.1/2014
6. ఓ.ఎస్.ఎ.నం.56/2004లో ఐ.ఎ.నం.2/2014
7. ఓ.ఎస్.ఎ.నం.56/2004లో ఐ .ఎ.నం.2/2019
8. ఓ.ఎస్.ఎ.నం.56/2004లో ఐ.ఎ.నం.3/2019
9. ఓ.ఎస్.ఎ.నం.57/2004లో ఐ.ఎ.నం.2/2014
10. ఓ.ఎస్.ఎ.నం.57/2004లో ఐ.ఎ.నం.3/2019
11. ఓ.ఎస్.ఎ.నం.57/2004లో ఐ.ఎ.నం.5/2019
12. ఓ.ఎస్.ఎ.నం.58/2004లో ఐ.ఎ.నం.2/2014
13. ఓ.ఎస్.ఎ.నం.58/2004లో ఐ.ఎ.నం.2/2019
14. ఓ.ఎస్.ఎ.నం.59/2004లో ఐ.ఎ.నం.2/2014
15. ఓ.ఎస్.ఎ.నం.59/2004లో ఐ.ఎ.నం.3/2014
16. ఓ.ఎస్.ఎ.నం.59/2004లో ఐ.ఎ.నం.4/2014
17. ఓ.ఎస్.ఎ.నం.59/2004లో ఐ.ఎ.నం.1/2017
18. ఓ.ఎస్.ఎ.నం.59/2004లో ఐ.ఎ.నం.2/2017

19. ఓ.ఎస్.ఎ.నం.59/2004లో ఐ.ఎ.నం.1/2018

20. ఓ.ఎస్.ఎ.నం.59/2004లో ఐ.ఎ.నం.2/2018

21. ఓ.ఎస్.ఎ.నం.59/2004లో ఐ.ఎ.నం.2/2019

22. ఓ.ఎస్.ఎ.నం.59/2004లో ఐ.ఎ.నం.3/2019

23. ఓ.ఎస్.ఎ.నం.59/2004లో ఐ.ఎ.నం.5/2019

24. ఓ.ఎస్.ఎ.నం.59/2004లో ఐ.ఎ.నం.4/2019

(కె) అప్పీలుదారులు ఓ.ఎస్.ఎ.నంబర్లు.54 ,56-58/2004 లోని ప్రతి ఒక్క ప్రతివాదికి , దరఖాస్తు నం.585/2002 , దరఖాస్తు నం.708/ 2002 , దరఖాస్తు నం.1319/2003 మరియు దరఖాస్తు నం.1320/2003లో క్లెయిమ్ పిటిషనర్లు/దరఖాస్తుదారులు , ఖర్చుల నిమిత్తం రూ.10 ,000/- చొప్పున చెల్లించాలి."

88. పైన నిశ్చయింపబడిన అభిప్రాయాలకు రావడానికి ముందు , ద్విసభ్య ధర్మాసనం కొన్ని నిర్ణయాలను నమోదు చేసింది. హైదర్ నగర్ గ్రామంలోని భూమి ఖుర్షీద్ జా పాయిగాకు చెందిన మాతృక ఆస్తి అని నిరూపించడంలో అందులో అప్పీలుదారులు (ఇందులో అప్పీలుదారులు) విఫలమయ్యారని, హైదర్ నగర్ గ్రామంలోని భూములకు సంబంధించి 28-06-1963 తేదీ నాటి ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీ మోసపూరితంగా నిష్ఫలం చేయబడిందని ధర్మాసనం పేర్కొంది. దరఖాస్తు నం.266/1983 మరియు దరఖాస్తు నం.994/1995లో పొందిన ఉత్తర్వులు కూడా మోసపూరితంగా నిష్ఫలమయ్యాయని , అందువల్ల క్లెయిమ్ పిటిషనర్లు మరియు తృతీయ పక్షాలకు వ్యతిరేకంగా అమలు చేయలేమని కూడా ద్విసభ్య ధర్మాసనం పేర్కొంది. హైదర్ నగర్ లోని సర్వే నం.172లోని 98 ఎకరాల 10 గుంటలకు సంబంధించి దరఖాస్తు నం.517/ 1998లో 24-04-1998 తేదీన అనుమతించిన తుది (ఫైనల్) డిక్రీని కూడ ద్విసభ్య ధర్మాసనం రద్దు చేసింది.

89. ఓ.యస్.ఎ.నంబర్లు.54 మరియు 56 నుండి 58/2004లోని వివిధ పార్టీలు క్లెయిమ్ పిటిషన్లలో చేర్చాలని దాఖలు చేసిన దరఖాస్తులకు సంబంధించి అన్యులు దాఖలు చేసిన క్లెయిమ్ పిటిషన్లలో తృతీయ పక్షం చేరడానికి లేదన్న కారణంతో వాటిని ద్విసభ్య ధర్మాసనం కొట్టివేసింది మరియు ఆన్యులెవరైనా ఆస్తిని క్లెయిమ్ చేయాలనుకున్నప్పుడు వాళ్లు వేరే క్లెయిమ్ పిటిషన్ దాఖలు చేసి ఉండాల్సింది. క్లెయిమ్ పిటిషన్లలో చేర్చాల్సిందిగా అభ్యర్థిస్తూ ఓ.యస్.ఏ నం.59/2004లో దాఖలు

చేసిన దరఖాస్తులకు సంబంధించి ,ఓ.యస్.ఏ.నం.59/2004 రిమాండు జగలేదని , అందువల్ల సుప్రీం కోర్టు రిమాండు చేయని అప్పీలులో ఆవిధమైన దరఖాస్తులను అనుమతించ లేము.

90. తెలంగాణ హైకోర్టులోని ద్విసభ్య ధర్మాసనం 20-12-2019 తేదీన వెలువరించిన ఉమ్మడి ఉత్తర్వును సవాలు చేస్తూ అనేక పార్టీలు అప్పీళ్లతో ముందు కొచ్చాయి. ఆక్షేపించబడిన తీర్పుకు వ్యతిరేకంగా వచ్చిన పార్టీలు ( i) డిక్రీ గ్రహీతలు మరియు డిక్రీని అమలు పరచాలని మరియు తమకు స్వాధీనత అప్పగించాలని కోరుకునేవారు ;(ii)ఓ.యస్.ఏ.నం.54 మరియు 56 నుండి 58/2004లో ఇంప్లీడ్ కోసం చేసిన దరఖాస్తులు కొట్టివేయబడిన వారు ;(iii)ఓ.యస్.ఏ. నం.59/2004లో ఇంప్లీడ్ కోసం చేసిన దరఖాస్తులు కొట్టివేయబడిన వారు ; ( iv) హైదర్ నగర్ లోని మిగిలిన సగం భూమి గురించి ఆందోళన చెందుతున్నవారు (దావా పత్రం (ప్లెయింట్) షెడ్యూలు IVలోని ఐటమ్ నం.38) , కానీ ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీ మొదటి నుంచి చెల్లనిదిగా (వాయిడ్ అబ్ ఇనిషియో) పరిగణించబడటం వల్ల అదనపు నష్టాన్ని చవి చూసిన వారు; (v) దావాలో ప్రతివాది నంబరు.58 , హైకోర్టులో పార్టీ కాదు , కానీ హైదర్ నగర్ గ్రామంలోని సర్వే నం.172 పరిధిలోని భూమికి తను హక్కుదారుగా క్లెయిమ్ చేస్తూ , చెల్లనిదిగా పరిగణించబడిన ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీ ప్రస్తుతం తనపై ప్రభావం చూపింది; మరియు (vi) తెలంగాణ రాష్ట్రం.

91. మామూలుగా చెప్పాలంటే , ( i) అ ంతర్గత – కోర్టు (ఇన్ ట్రా-కోర్టు) అప్పీళ్లను హైకోర్టు కొట్టివేసిన వ్యక్తులు ; (ii) ఇంప్లీడ్ కోసం చేసిన దరఖాస్తులను హైకోర్టు తిరస్కరించిన వ్యక్తులు ; (iii) హైకోర్టు ముందు పార్టీ కాని వ్యక్తులు, కానీ సర్వే నంబరు.172లోని ఇతర భాగానికి సంబంధించి లేదా ఆస్తులకు సంబంధించిన హక్కులు , వివాదాస్పద తీర్పు ద్వారా ప్రభావితమైనట్లు గుర్తించబడిన వ్యక్తులు; మరియు ( iv) అప్పీళ్లతో ముందుకు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ; ఏ పక్షానికీ చెందని పార్టీలు ప్రత్యేక అనుమతి కోసం స్పెషల్ లీవ్ పిటిషన్లతో ముందు కొచ్చారు మరియు ఆ దరఖాస్తులు ఇప్పటికే అనుమతించబడ్డాయి.

92. అప్పీళ్లతో పాటు , ఇంప్లీడ్ కోసం కొన్ని దరఖాస్తులు కూడా ఉన్నాయి , వాటిని విడిగా పరిష్కరించాల్సి ఉంటుంది , అందువల్ల , స్పష్టత కోసం , మేము ఈ తీర్పును తొమ్మిది భాగాలుగా విభజిస్తాము, ఈ కింద వివరించిన విధంగా;

పార్ట్-I- – కొన్ని ప్రత్యేక పదాలు మరియు అంతటా ఉపయోగించిన వ్యక్తీకరణలు కలిగి ఉంటాయి.

పార్ట్–II – – ఈ సమరంలో ఎవరు ఎవరికి వ్యతిరేకంగా నిలబడ్డారన్న విషయాన్ని గురించిన వివరాలను కలిగి ఉంటుంది.

పార్ట్–III – – ( i) అప్పీలు దారులు ; (ii) క్లెయిమ్ పిటిషనర్లు ; మరియు (iii) రాష్ట్ర ప్రభుత్వం ఒకే రకమైన ఆస్తిని ఏవిధంగా క్లెయిమ్ చేస్తోందన్న వివరాలను కలిగి ఉంటుంది.

పార్ట్–IV – – ఈ బ్యాచ్ అప్పీళ్లలో ( తెలంగాణ రాష్ట్రం దాఖలు చేసిన అప్పీళ్లతో సహా) పరిశీలన కోసం ఉత్పన్నమయ్యే వాదాంశాలను గురించి వ్యవహరిస్తుంది.

పార్ట్–V – – హైకోర్టు కొట్టివేసిన ఇంప్లీడ్ కోసం దాఖలు చేసిన దరఖాస్తు దారుల క్లెయిమ్ లను , క్లెయిమ్ పిటిషనర్ల మాదిరిగానే ఉన్నట్లయితే వాటి గురించి వ్యవహరిస్తుంది.

పార్ట్– VI – – ఆక్షేపిత తీర్పులోని ఒక భాగాన్ని సవాలు చేస్తూ ఆక్షేపిత తీర్పులో ఏ పక్షానికీ చెందని పార్టీల అప్పీళ్లతో వ్యవహరిస్తుంది.

పార్ట్–VII – – మహ్మద్ ముస్తా పుద్దీన్ ఖాన్ మరియు ఇతరులు (52వ ప్రతివాది యొక్క చట్ట పరమైన వారసులు) యస్.యల్.పి (సివిల్) నం.8884/2022 నుండి ఉత్పన్నమయ్యే అప్పీలులో జోక్యం చేసుకోవడానికి దాఖలు చేసిన ఐ.ఏ.నం.118143/2002 దరఖాస్తుతో వ్యవహరిస్తుంది.

పార్ట్– VIII – – అసెట్ రీకన్ స్ట్రక్షన్ కంపెనీ దాఖలు చేసిన ఐ.ఎ.నం. 112090/2022 దరఖాస్తుతో వ్యవహరిస్తుంది.

పార్ట్– IX – – దుర్గామాతా కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ దాఖలు చేసిన ఐ.ఎ.నం.36422/2023 దరఖాస్తుతో వ్యవహరిస్తుంది.

**పార్ట్– I:–**

**కొన్ని పదాలు మరియు వ్యక్తీకరణలను విసంకేతించడం (డీ కోడింగ్)**

93. మేము మరింత ముందుకు వెళ్లే ముందు , ఈ ప్రొసీడింగులలో ఉపయోగించిన కొన్ని పదాలు మరియు వ్యక్తీకరణలను మొదటి నుండి విసంకేతించడం ( డీ కోడింగ్) అవసరం పడవచ్చు. లేని పక్షంలో అవి వెంటాడుతూ చదువరులకు భీతి గొల్పుతాయి. (పారిభాషిక) పద కోశం కింది విధంగా ఇవ్వబడింది:

| | | |
|---|---|---|
| (i) | మాతృక | మరణించిన ముస్లిం విడిచి పెట్టిన స్థిర చరాస్తులను మాతృక గా పేర్కొంటారు. (2001)8 యస్.సి.సి.599 "జమీల్ అహ్మద్ అండ్ అదర్స్ వర్సెస్ Vవ అడిషినల్ డిస్ట్రిక్ట్ జడ్జి , మొరాదాబాద్ అండ్ అదర్స్" అనే పేరుతో. |
| (ii) | పాయిగా | ఇది వైనం మరియు స్థాయిని సూచించడానికి ఉపయోగించే పర్షియన్ (లేదా పార్శీ) పదం. "కుడి భుజ ం (లాంటివాడు)" "కాళ్లు పెట్టుకొను పీట" అర్థం వచ్చేలా కూడా ఈ పదం అనువదించబడింది. |
| (iii) | పాయిగా గ్రాంట్ : | ఇది సేనల నిర్వహణ కోసం మంజూరు చేయబడిన ఎస్టేటు. |
| (iv) | అమీర్ : | పాయిగా కలిగి ఉన్న వారిని " అమీర్" అని పిలుస్తారు. |
| (v) | జాగీర్ : | 1. ఉన్నదున్నట్లుగా తీసుకునే స్థలం ప్రభుత్వం తరపున ఒక వ్యక్తికి ఇవ్వబడిన భూఆదాయంలో కొంత భాగం. జాగీర్ లలో రెండు రకాలు ఉన్నాయి. ఒకటి , వ్యక్తిగతమైనది , గ్రాంటు స్వీకరించిన వ్యక్తి ఉపయోగార్థం; మరొకటి ప్రజా సేవ కోసం ధర్మనిధి , సాధారణంగా దళాల నిర్వహణ (వార్ట్).<br>2. పూర్వపు రాష్ట్ర పాలకుడు తన కుటుంబంలోని జూనియర్ సభ్యులకు చెల్లించాలని ఆదేశించిన వార్షిక బత్తెం 'జాగీర్' కాదు. (1987 యస్.సి.సి.52 "హిమ్మత్ సింగ్ జీ వర్సెస్ రాజస్థాన్ రాష్ట్రం" అనే పేరుతో.<br>3. జనాదరణ పొందిన అర్థంలో మరియు శాసన ఆచరణ రెండింటిలోనూ " జాగీర్ " అనే పదాన్ని రాష్ట్ర గ్రాంట్ లను సూచించడానికి ఉపయోగిస్తారు , ఇది గ్రాంటు స్వీకరించిన వారికి భూఆదాయానికి సంబంధించి హక్కులను ప్రదానం చేస్తుంది. అయితేఆంధ్రప్రదేశ్ ( తెలంగాణ ప్రాంతం) (జాగీర్ల రద్దు) నిబంధనలు, 1358 ఫస్లీ నిర్వచనంలో నిబంధన 2 (ఎఫ్) కింద పాయిగా, సంస్థానం భాగాన్ని జాగీర్ , ముఖ్తా గ్రామం ,అగ్రహార్ గ్రామం, ఉమ్లీ మరియు ముకాసాలను , పాలకుడు లేదా జాగీర్దార్ మంజూరు చేసినా , సెక్షన్ 5 ప్రకారం జాగీరుకు నియమించబడిన తేదీకి ముందు నుండి (డేర్–టు–ఫోర్) ప్రారంభమయ్యే కాలానికి సంబంధించి ఏర్పడే జాగీర్ అని అర్థం. |
| (vi) | జాగీర్ దార్: | ఈ వ్యక్తీకరణ పైన పేర్కొనబడిన నిబంధనలలోని 2 (హెచ్) |

| | | |
|---|---|---|
| | | నిబంధనలో నిర్వచించబడిన ప్రకారం దీని భావం వ్యక్తి సెక్షన్–5 ప్రకారం నియమించబడిన తేదీకి వెనువెంటనే జాగీర్ (ఖబిజ్) ను కలిగి ఉన్న వ్యక్తిగాను మరియు పాయిగా యొక్క అమీర్ మరియు సంస్థానం యొక్క వాలీని కలిగి ఉంటారు. |
| (vii) | మక్తా/మఖ్తా: | ఈ పదం సుమీత్ మాలిక్ రచించిన లా లెక్సికాన్ విత్ మ్యాగ్జిమ్స్ (ఈస్టర్న్ బుక్ కంపెనీ , ఫస్ట్ ఎడిషన్ , 2016 ప్రచురణ) హిందుస్తానీ , తెలుగు, మరాఠీ మరియు గుజరాతీలో అందుబాటులో ఉన్నట్టుగా సూచిస్తుంది. ఈ పదానికి అర్థం "ఒక ఒప్పందం , పని కోసం ఒప్పందం, అద్దె, ధర, నిర్ణయం లేదా అద్దె." |

**పార్ట్–II:–**

**ఎవరు ఎవరితో పోరాడుతున్నారు?**

94. వివాదాలకు సాధారణంగా రెండు పక్షాలు ఉండే ఈ కోర్టు ముందు పరిపాటిగా సంభవించే (రన్–ఆఫ్–ది) రోజూవారి విషయాల మాదిరిగా కాకుండా ,ప్రస్తుత వివాదంలో అనేక పార్టీలు ఉన్నాయి. ఒకవైపు విభజన దావాలో ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీ మరియు తుది (ఫైనల్) డిక్రీ ఆధారంగా ఆస్తి హక్కును క్లెయిమ్ చేసే వ్యక్తులు మనకు ఉంటే మరోవైపు జాగీర్ రద్దు తర్వాత తమ పూర్వీకులకు మంజూరు చేసిన పట్టాల ఆధారంగా స్వతంత్ర హక్కును క్లెయిమ్ చేసిన వ్యక్తులు (ఎగ్జిక్యూటింగ్ కోర్టు ముందున్న క్లెయిమ్ పిటిషనర్లు) మనకు ఉన్నారు. తెలంగాణ రాష్ట్రం కూడా చాలా కాలం క్రితం నుంచే ఆ ఆస్తిని కలిగి ఉన్నందున ఆ ఆస్తిపై పూర్తిగా హక్కు కలిగి ఉంది. ఆసక్తికరమైన విషయం ఏమంటే , విభజన దావాలో ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీ మరియు తుది (ఫైనల్) డిక్రీల ఆధారంగా హక్కును క్లెయిమ్ చేసే వారు , ప్రారంభంలో క్లెయిమ్ను ఎగ్జిక్యూటింగ్ కోర్టులో ఆటంక వాదులు /క్లెయిమ్ పిటిషనర్లు అధీనంలో ఉన్న కొంత భాగాన్ని వదులుకోవడానికి సిద్ధమయ్యారు. కానీ క్లెయిమ్ పిటిషనర్లు దీన్ని అరికట్టకూడదనే నిర్ణయాన్ని కనబరుస్తూ కఠినమైన వైఖరిని అవలంబించారు. కానీ రాష్ట్ర ప్రభుత్వ క్లెయిమ్ సంబంధించినంత వరకు , డిక్రీదారులు మరియు క్లెయిమ్ పిటిషనర్లు ఇరువురూ తమ ప్రతిఘటనలో ఐక్యతగా నిలబడ్డారు. ఈ మూడు సెట్ల ప్రధాన పోటీదారులతో పాటు , ( i) సివిల్ దావాలోని ఉత్తర్వుల పరిధిలోకి వచ్చే ఇతర ఆస్తులకు సంబంధించి తమ ప్రయోజనాలకు హాని కలిగించే వివాదాస్పద తీర్పు సంభావ్యత గురించి

భయపడేవారు; మరియు (ii) రుణంతో పాటు ఆస్తులలో ఒక దాని తనఖా అప్పగించబడిన అసెటు రీ కన్ స్ట్రక్షన్ కంపెనీ.

95. వెసులుబాటు కోసం, ఇందులో ఇక మీదట ( i) డిక్రీదారులు మరియు డిక్రీల ద్వారా హక్కులు పొందినవారు; ( ii) హైకోర్టు ముందు పార్టీలుగా ఉన్న క్లెయిమ్ పిటిషనర్లు ; ( iii) ఇంప్లీడ్కోసం దాఖలు చేసుకున్న దరఖాస్తులను హైకోర్టులో కొట్టివేయబడిన పిటిషనర్లు ; ( iv) తృతీయ పక్షాలు ; మరియు (v) రాష్ట్ర ప్రభుత్వంగా పేర్కొనబడతారు.

**పార్ట్ –III:–**

**వివాదానికి సంబంధించిన వివిధ పక్షాలు టైటిల్ ను ఎలా క్లెయిమ్ చేస్తాయి**

96. వివాదాస్పదమైన తీర్పును సవాలు చేసే వ్యక్తులు మూడు వర్గాల కిందకు వస్తారు , అంటే ( i) డిక్రీ గ్రహీతలు ; ( ii) ఇంప్లీడ్ కోసం దాఖలు చేసుకున్న దరఖాస్తులను హైకోర్టులో కొట్టి వేయబడిన పిటిషనర్లు; మరియు (iii) రాష్ట్ర ప్రభుత్వం.

**డిక్రీ గ్రహీతల క్లెయిమ్ కు ఆధారం**

97. దావాలోని పార్టీలు , డిక్రీదారులు మరియు డిక్రీల అసైనీలు (సైరస్/గోల్డ్ స్టోన్/ట్రినిటీ హైదర్ నగర్ లోని సర్వే నం.172లో దాదాపు 98 ఎకరాల మేర భూమిని హక్కుగా ప్రధానంగా ఈ కింది ప్రాతిపదికన పేర్కొన్నారు:

(i) అది ఖుర్షీద్ జా యొక్కమాతృక ఆస్తి;

(ii) దిల్దార్–అన్ – నిస్సా బేగం ఈ ఆస్తిని ఇతర ఆస్తులతో పాటు వారసత్వంగా సంక్రమించిన రీతిలో విభజించాలని కోరింది;

(iii) 28-06-1963 తేదీన వెలువరించిన తీర్పు మరియు ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీలో , ఆ ఆస్తి మాతృక ఆస్తి అని కోర్టు తీర్పు ఇచ్చింది;

(iv) ఆ తరువాత జారీ చేసిన నజీమ్ అతియత్ , మరియు ముంతఖా ముందున్న ప్రొసీడింగులు కూడా ఖుర్షీద్ జా పేరిట హైదర్ నగర్ గ్రామం మొత్తాన్ని ఇనామ్ అల్తమ్ ఘూగా ఖాయ పరచాయి;

(v) ఇనామ్ అల్తమ్ ఘూ వంశపారంపర్యమైనది మరియు బదిలీ చేయదగినది;

(vi) ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీని అనుసరించి కోర్టు నియమించిన రిసీవర్-సహితమైన-కమిషనర్ భూమిని స్వాధీనపర్చాల్సిందిగా కలెక్టరుకు ఆదేశాలివ్వాలని కోరుతూ ఒక దరఖాస్తు , ఐఏ నంబరు. 268/1996 దాఖలు చేశారు;

(vii) 23-02-1967 తేదీన హెచ్.ఇ.హెచ్ నిజాం (ప్రతివాది నం.156) తన డిక్రీ రూప హక్కులను సైరస్ (ప్రతివాది నం.206)కు రిజిస్టర్డ్సేల్ డీడ్ ద్వారా విక్రయించాడు;

(viii) 24-03-1967 తేదీన హైకోర్టు దరఖాస్తు నం.268/ 1996ను అనుమతిస్తూ రిసీవరుకు స్వాధీనం చేయవలసిందిగా కలెక్టరుని ఆదేశించింది;

(ix) 05-11-1970 తేదీన హైకోర్టు ఖాసిం నవాజ్ జంగ్ (ప్రతివాది నం.157) మరియు సైరస్ (ప్రతివాది నం.206) తమ మధ్య ఆస్తిని సగానికి విభజించాలని దాఖలు చేసిన దరఖాస్తులో ఉత్తర్వులు వెలువరిస్తూ, వాటాలను కేటాయించిన వెంటనే డి-157 మరియు 206 తమకు ఇష్టమైన రీతిలో ఎంపిక వినియోగించుకో వచ్చని మరియు ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవడానికి కమిషనర్ను సంప్రదించవచ్చని పేర్కొంది.

(x) నిర్దిష్టంగా ఐటం నం.38-హైదర్ నగరుకు సంబంధించి తహశీల్ కార్యాలయంలో అందుబాటులో ఉన్న రికార్డులను మరియు పహాని పత్రికలను పరిశీలించినట్టు గాను , హైదర్ నగర్ గ్రామంలోని సర్వే నెంబర్లు.145, 163 మరియు 172లోని మొత్తం 591.36 ఎకరాలు మరియు సర్వే నం.172లో 196 ఎకరాల 20 గుంటల విస్తీర్ణ భూములు నవాబ్ హిమాయత్ నవాజ్ జంగ్ ( అమీర్-ఈ-పాయిగా) పేరిట పట్టాలో ఉన్నట్టుగా గమనించినట్టుగాను పేర్కొంటూ రిసీవర్-సహితమైన- కమిషనర్ హైకోర్టులో మెమో దాఖలు చేశారు;

(xi) 03-12-1972 తేదీన రిసీవర్- సహితమైన- కమిషనర్ జాబితా I-లో పేర్కొన్న వ్యవసాయ భూములకు సంబంధించి, హైదర్ నగర్ తో పాటుగా , విభజన పథకాన్ని సిద్ధం చేశారు , మరియు హఫీజ్ పేట్ మరియు హైదర్ నగరుకు సంబంధించి వ్యక్తి వారీగా (జాబితా 1ఎ) మరియు సర్వే వారీగా (జాబితా 1ఎ) విభజన పథకం సిద్ధం చేశారు;

(xii) 28-03-1973 తేదీన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ , హైదరాబాద్, సర్వే నం.172 పచ్చిక బీడు భూమి అని వ్యవసాయ యోగ్య భూమి కాదని పేర్కొంటూ కౌంటరు దాఖలు చేశారు;

(xiii) 05-07-1974 తేదీన దరఖాస్తు నం.19/1973ను కోర్టు అనుమతిస్తూ హైదర్ నగర్ గ్రామంలోని సర్వే నం.145 మరియు 163లో ఉన్న 220 ఎకరాల 18 గుంటల విస్తీర్ణం మరియు 175 ఎకరాల 6 గుంటల విస్తీర్ణం గల భూములను వరుసక్రమంలో లాంఛనప్రాయంగా రిసీవరుకు అప్పగించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది;

(xiv) ఇతర భూములకు సంబంధించినంత వరకు 05-07-1974 తేదీన వెలువరించిన ఉత్తర్వులో ప్రభుత్వం లాంఛనప్రాయంగా అప్పగించే స్థితిలో కూడా లేదని , అందువల్ల చట్టబద్ధమైన చర్యలు తీసుకునే అంశం రిసీవర్- సహితమైన- కమిషనరుకు సంబంధించిన విషయంగా పేర్కొంది;

(xv) వ్యవహారస్మృతి (సీపీసీ) సెక్షన్ 54 ప్రకారం వాటాల విభజన మరియు కేటాయింపు కోసం విషయాన్ని కోర్టు 31-01-1976 తేదీన వెలువరించిన ఉత్తర్వు ద్వారా కలెక్టరుకు సూచించింది, కాని కలెక్టరు సర్వే నం.172కు సంబంధించి నివేదికను ఎన్నడూ సమర్పించ లేదు;

(xvi) 09-04-1980 తేదీన రిసీవర్-సహితమైన- కమిషనర్ కలెక్టరుకు లేఖ రాస్తూ కోర్టు 31-01-1976 తేదీన ఉత్తర్వులు వెలువరించినప్పటికి హైదర్ నగరులోని భూములను విభజించడానికి కలెక్టర్ ఎటువంటి చర్యలు తీసుకోలేదు సరికదా మరోవైపు తాలూకా కార్యాలయం అనేక మంది వ్యక్తుల పేర్లతో పట్టాలు మంజూరు చేసిందని ,వాసిం-ఎ-జమాబందీ పైన ధిక్కరణ పిటిషన్ దాఖలు చేయాలని మరియు పట్టాలు రద్దు చేయాలని కోరమని రిసివరును బలవంత పెడుతున్నారని పేర్కొన్నారు.

(xvii) నవాబ్ ఖాసిం నవాజ్ జంగ్ (ప్రతివాది నం.157) మరియు సైరస్ (ప్రతివాది నం.206 ) 05-08-1983 తేదీన వాది నంబర్లు.1 మరియు 2 ఇంకా ఇతర ప్రతివాదుల పేర్లను తొలగించి వారి స్థానంలో ప్రత్యామ్నాయ వ్యకుల్ని భర్తీ చేయడం కోసం దాఖలు చేసిన దరఖాస్తు (వారి డిక్రీ రూప హక్కులు అమ్మకం కారణంగా) అనుమతించబడింది;

(xviii) 1983లో రిసీవర్ – సహితమైన- కమిషనర్ విభజన పథకం ప్రకారం నవాబ్ ఖాసిం నవాజ్ జంగ్ (ప్రతివాది నం.157) మరియు సైరస్ (ప్రతివాది నం.206) మొత్తం హైదర్ నగర్ సర్వే నం.172ను స్వాధీన పరచుకోవడానికి అర్హులని , ఎందుకంటే ఇది వారికి వారి డిక్రీ రూప హక్కులను విక్రయించిన వ్యక్తులకు కేటాయించబడిందని మరియు సర్వే నం.172ను విభజించాల్సిన అవసరం లేదని మరియు నవాబ్ ఖాసిం నవాజ్ జంగ్ (ప్రతి వాది నం.157) మరియు సైరస్ (ప్రతివాది నం.206)కు స్వాధీన పరచవచ్చని ఒక నివేదికను సమర్పించారు;

(xix) 20-01-1984 తేదీన నవాబ్ ఖాసిం నవాజ్ జంగ్ (ప్రతివాది నం.157) మరియు సైరస్ (ప్రతి వాది నం.206) స్వాధీనత కోరుతూ దాఖలు చేసిన దరఖాస్తు నం.266/1983 అనుమతిస్తూ అప్పగించాల్సిందిగా రిసీవర్- సహితమైన – కమిషనరును ఆదేశించడం జరిగింది మరియు స్వాధీనం కోసం అధికార పత్రం (వారంట్) కూడా జారీ చేయబడింది.

(xx) రిసీవర్ – సహితమైన – కమిషనర్ తన 13-07-1984 తేదీ నివేదికలో సర్వే నం.172లోని 196.20 ఎకరాల మొత్తం నవాబ్ ఖాసిం నవాజ్ జంగ్ (ప్రతి వాది నం.157) మరియు సైరస్ (ప్రతి

వాది నం.206)కు, విభజన పథకంలో సర్వే నం.172 భూముల్ని కేటాయించిన అన్ని పార్టీలచే డిక్రీ రూప హక్కుల విక్రయానికి అనుగుణంగా కేటాయించబడిందని పేర్కొన్నారు.

(xxi) 1991లో నవాబ్ ఖాసిం నవాజ్ జంగ్ (ప్రతి వాది నం.206) మొత్తం 196.20 ఎకరాలు సర్వే నం.172లో కలిగి ఉన్నందున , వారు వారి వారి హక్కులను కేటాయించడానికి అంతర్గత సర్దుబాటుకు వచ్చారు మరియు సైరస్ వాటా కోసం 16 పిటిషనర్లకు 10 ప్లాట్లు కేటాయించబడాలి;

(xxii) 29-11-1995 తేదీన సైరస్ (ప్రతివాది నం.206) గోల్డ్ స్టోన్ ఇంకా ఇతరులకు అసైన్మెంట్ డీడ్ లను హైదర్ నగర్ లోని సర్వే నం.172లో సగం వాటా నిమిత్తం అమలు చేశాడు మరియు నవాబ్ ఖాసిం నవాజ్ జంగ్ (ప్రతి వాది నం. 157) నజీర్ బేగ్ ఇంకా ఇతరులకు అసైన్మెంట్ డీడ్ ను అమలు పరచారు; మరియు

(xxiii) ఆవిధంగా సర్వే నం.172లోని 98.10 ఎకరాల విస్తీర్ణంలోని భూమిపై పిటిషనర్లకు పూర్తి హక్కులు ఏర్పడ్డాయి.

**<u>క్లెయిమ్ పిటిషనర్ల క్లెయిముకు ఆధారం.</u>**

98. క్లెయిమ్ పిటిషనర్ల కేసు :

(i) వారి పూర్వీకులు హైదర్ నగర్ గ్రామంలోని సర్వే నం.172లోని భూమికి ప్రాథమిక వ్యవసాయ దారులు;

(ii) ఖాళీసాయేతర (ప్రభుత్వ అధీనంలో లేని భూములు) గ్రామాలలో పట్టాదారి హక్కుల మంజూరుకు సంబంధించిన శాసన కార్య నిర్వహణ , అనగా నిబంధనలు 2 మరియు 3 అమలు ద్వారా తమ సాగు కింద ఉన్న భూముల విస్తీర్ణానికి వారు పట్టా దారులయ్యారు.

(iii) ఆ తర్వాత 1947 లోనే సర్వే నంబరు.172ను సర్వే నంబర్లు.172/1 నుండి 172/25 వరకు భాగాలుగా విభజించడం ద్వారా టోంచ్ మ్యాప్ (సర్వే నంబర్లతో కూడిన గ్రామ పటం) మరియు పోల్ నంబర్లతో ( ఒక నంబరు భూమిలోని కొంత భాగాన్ని ప్రత్యేక ంగా నిర్ధారించి , రిజిస్టరులో చేర్చిన భాగం) ఒక జమీనా సేత్వార్ కూడా జారీ చేయబడింది.

(iv) రాష్ట్ర ఆర్ చివ్స్ (పాత పత్రాలు దాచే చోటు ) నుండి కలెక్టర్ ప్రాథమిక సేత్వారును పొంది దానిని రెవెన్యూ రికార్డులలో నమోదు చేయడానికి 19-05-1979 తేదీ లేఖ ద్వారా తహశీల్దారు (పశ్చిమ), హైదరాబాదుకు పంపినట్లుగా ఫైసలా పట్టీ (గ్రామంలోని భూముల వివరాలు తెలిపే రిజిష్టరు) స్పష్టీకరిస్తోంది;

(v) సర్వే నంబరు.172లోని భూభాగాలను కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలు నివాస యోగ్య ప్లాట్ల కాలనీగా అభివృద్ధి చేశాయని మరియు క్లెయిమ్ పిటిషనర్లు కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీల నుండి వ్యక్తిగత గృహ నిర్మాణ ప్లాట్లను కొనుగోలు చేశారు; మరియు

(vi) ఈ విధంగా క్లెయిమ్ పిటిషనర్లు వ్యక్తిగత ఫ్లాట్ల యజమాను లయ్యారు.

**తెలంగాణ రాష్ట్ర వాదనకు ఆధారం**

99. రాష్ట్రం క్లెయిమ్ చేసిన విధానం:

(i) 1902లో తను మరణించిన సమయంలో ఖుర్షీద్ జా మాతృక ఆస్తిని విడిచి పెట్టలేదు;

(ii) ఆ సమయంలో అతనికి పాయిగా/జాగీర్ ఆస్తి మాత్రమే ఉంది;

(iii) సదరు జాగీర్ ఆస్తి జాగీర్ నిర్మూలన నిబంధనలు , 1949 ప్రకారం రాష్ట్ర అధీనం చేయబడింది;

(iv) ఈ వాస్తవాలను 1929లో అప్పటి హైదరబాద్ ప్రధాన న్యాయమూర్తి – మీర్జాయార్ జంగ్ ద్వారా పాయిగా కమిటీ ధృవీకరించింది;

(v) పాయిగా కమిటీ నిర్ధారణ విస్పష్టమైనది మరియు పార్టీలను బద్దులుగా చేస్తుంది;

(vi) ఫర్మాన్ (రాజ పత్రం) ను గనక గమనించినట్లయితే పాయిగా కమిటీ నిర్ణయాలు నిజాం యొక్క విశేషాధికారం ద్వారా మరింతగా దృఢపరచబడ్డాయని తెలుస్తుంది;

(vii) రాజా రామ చంద్రా రెడ్డి వర్సెస్ రాణి శంకరమ్మ (ఎ.ఐ.ఆర్.1956యస్.సి.319) మరియు సికందర్ జెహాన్ బేగమ్ వర్సెస్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ (ఎ.ఐ.ఆర్.1962 యస్.సి .996) తీర్పులలో ఈ కోర్టులోని రెండు రాజ్యాంగ ధర్మాసనాలు అభిప్రాయపడినట్లుగా అన్ని జాగీర్ భూములు రాష్ట్రం అధీనంలో ఉన్నాయని మరియు అవి అన్యాక్రాంతానికి యోగ్యం కానీ మరియు వారసత్వ యోగ్యం కాని మరియు వారసత్వయోగ్యం కానివని , మరియు ఈ కోర్టు స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ప్రస్తుత తెలంగాణ రాష్ట్రం) వర్సెస్ ఏ.పీ.స్టేట్ వక్ఫ్ బోర్డు (2022యస్.సి.సి. ఆన్లైన్ యస్.సి.159) మరియు మహ్మద్ హబీబుద్దీన్ ఖాన్ వర్సెస్ జాగీర్ అడ్మినిస్ట్రేటర్ , గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ [(2011)12 యస్.సి.సి.220] కేసులలో వెలువరించిన ఇతర తీర్పులతో సహా వ్యవస్థాపిత సూత్రం పేర్కొంటుంది.

(viii) దావా పత్రం (ప్లెయి ంట్) షెడ్యూలు IV లోని ఐటమ్ నంబర్లు.37 నుండి 40 వరకు రాష్ట్రం స్వాధీనం చేసుకున్నట్లు సూచించే లిఖిత ప్రకటనను (రిటెన్ స్టేట్ మెంట్) 1వ ప్రతివాది దాఖలు చేసిన తర్వాత మాత్రమే దావాలో రాష్ట్రాన్ని 53వ ప్రతివాదిగా చేర్చారు.

(ix) రంగమ్మాల్ వర్సెస్ కుప్పు స్వామి [(2011) 12 యస్.సి.సి.] కేసులో సుప్రీం కోర్టు నిర్ధారించినట్టుగా విభాగ దావా అనేది హక్కు నిర్ధారణ దావా గాని టైటిల్ నిర్ధారణ దావా గాని కాజాలదు;

(x) నమోదైన నిర్ణయాల ప్రకారం , ఆస్తులు మాతృక ఆస్తులు అయినప్పటికి , ప్రారంభంలో దావాను వ్యతిరేకించిన ప్రతివాదుల లాలుచీ ఫలితమైతే, తర్వాత వారు ఒప్పందం కుదుర్చుకున్నారు;

(xi) హైకోర్టు వివాదాస్పద తీర్పులో పేర్కొన్నట్టుగా, ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీ కూడా వంచనతో నిష్ఫల మొనరించబడిందని , అందువల్ల అందులో నమోదు చేయబడిన నిర్ణయాల పైన నమ్మదిగి ఉండటానికి లేదు;

(xii) అతియత్ కోర్టు ముందున్న ప్రొసీడింగులు కూడా టైటిల్ నిర్ధారణకు సంబంధించినవి కావు , అవి పరిహారంలో భాగ పరిష్కారం కోసం మాత్రమే;

(xiii) నిజానికి రాష్ట్రం పరిహారం చెల్లించడం జరిగింది; మరియు

(xiv) జాగీర్ నిర్మూలన నిబంధనల ప్రకారం రాష్ట్ర అధీనంలో ఉన్న భూమిని డిక్రీ దారులకు గాని లేదా క్లెయిమ్ పిటిషనర్లకు గాని దానమివ్వడానికి లేదు.

**పార్ట్–IV:**

**పరిశీలనకు ఉత్పన్నమయ్యే వాదాంశాలు.**

100. వివేకవంతులైన సింగిల్ జడ్జి తీర్పు మరియు ద్విసభ్య ధర్మాసనం యొక్క ప్రస్తుత ఆక్షేపిత తీర్పు జాగ్రత్తగా పరిశీలించిన మీదట , ప్రతిస్పర్ధ వాదనలను కూడా పరిగణనలోకి తీసుకున్న తర్వాత ఈ కింది వాదాంశాలు మా పరిశీలనార్థం ఉత్పన్నమయ్యాయి:–

(i) 28-06-1963 తేదీ ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీ వంచనతో పూర్తిగా నిష్ఫలమైందని పర్యవసానంగా వ్యర్థమైందని , ముఖ్యంగా ఎలాంటి వాదన(ప్లీడింగ్) మరియు సాక్ష్యాలు లేనప్పుడు ద్విసభ్య ధర్మాసనం ఆవిధంగా వెల్లడించడం సరైనదేనా?

(ii) ఖుర్షీద్ జా మాతృక ఆస్తిని విడిచి వెళ్లలేదన్న సింగల్ జడ్జి మరియు ద్విసభ్య ధర్మాసనం ఏకీభావమైన నిర్ణయాలు (కంకరెంట్ ఫైండింగ్స్) , తీర్పులోను , మరియు ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీలోను నమోదు చేయబడిన ముగింపునకు విరుద్ధమైనవిగా ఉన్నాయా?

(iii) హైదర్ నగర్లోని భూములు మాతృక ఆస్తిగా తీర్పులోను మరియు ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీలోను నమోదు చేయబడిన నిర్ణయానికి తృతీయ పక్షాలు కట్టుబడి ఉండవలసి ఉంటుందా?

(iv) వ్యవహార స్మృతి (సీపీసీ) ఆర్డర్ XXI రూల్స్ 97,101 కింద విచారణ పరిధి ఏది?

(v) క్లెయిమ్ పిటిషనర్ల క్లెయిములు నిర్ధారితమైనవేనా? మరియు

(vi) తెలంగాణ రాష్ట్రానికి న్యాయబద్ధ క్లెయిమ్ ఏదైనా ఉందా మరియు కోర్టు గదిలో రాష్ట్ర ప్రభుత్వానికి వరుస పరాజయాల తర్వాత కూడా అలాంటి క్లెయిమ్ మనుగడ సాగించగలదా?

**వాదాంశం నంబర్లు (i) మరియు (iv):**

(i) 28-06-1963 తేదీ ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీ వంచనతో పూర్తిగా నిష్ఫలమైందని , పర్యవసానంగా వ్యర్థమైందని , ముఖ్యంగా ఎలాంటి వాదన (ప్లీడింగ్) మరియు సాక్ష్యాలు లేనప్పుడు ద్విసభ్య ధర్మాసనం ఆవిధంగా వెల్లడించడం సరైన దేనా?

(iv)వ్యవహార స్మృతి (సీపీసీ) ఆర్డర్ XXI, రూల్స్ 97, 101 కింద విచారణ పరిధి ఏది?

101. డిక్రీ గ్రహీతల తరపు విద్యావంతులైన సీనియర్ న్యాయవాది శ్రీ గోపాల్ శంకర నారాయణన్ సరియైన రీతిలో వాదించినట్లుగా ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీ వంచనతో పూర్తిగా నిష్ఫలమైందని ఎవరూ వాదనలు వినిపించలేదు. వంచన ఆరోపణలు , సముచిత రీతిలో వాదించినట్లుగా , వంచన ఆరోపణలకు సంబంధించి వ్యవహార స్మృతి (సీపీసీ) ఆర్డర్ VI, రూల్ 4 నిబంధనల కనుగుణంగా విశేష వాదనలు అవసరం.

102. వాస్తవానికి, 26-10-2004 తేదీ నాటి వివేకవంతులైన సింగిల్ జడ్జి తీర్పును సవాలు చేయడం ద్వారా ద్విసభ్య ధర్మాసనం వివాదాస్పద తీర్పు ఉత్పన్నమైంది. తీర్పులోని 19వ పేరాలో వివేకవంతులైన సింగిల్ జడ్జి పరిశీలనార్థం కొన్ని వాదాంశాలు రూపొందించారు. వివేకవంతులైన సింగల్ జడ్జి తీర్పులోని 19వ పేరా ఈ కింది విధంగా ఉంది:

"19. పార్టీల వాదనల ఆధారంగా , అన్ని దరఖాస్తులలో ఈ క్రింది వాదాంశాలు మరియు అదనపు వాదంశాలు రూపొందించబడ్డాయి:

1) హైదర్ నగర్ గ్రామంలోని సర్వే నంబరు. 172 పరిధిలోని భూమి దివంగత నవాబ్ కుర్షీద్ జా పాయిగా యొక్క మాతృక ఆస్తియా?

2) అన్య వ్యక్తికి అనుకూలంగా భూమిని బదిలీ చేయకుండా నిజాం ఈనామ్ (దయతో ఇవ్వబడిన కానుక) లను రద్దు చేయాడానికి ముందు నిజాం పాలన ఫర్మాన్ (రాజ పత్రం) ద్వారా నిషేధించిందా?

3) సంబంధిత భూములు ఈనామ్ (జాగీర్) (ప్రభుత్వం తరపున ఇవ్వబడిన భూమి) భూములేనా మరియు ఈనామ్ (జాగీర్)ల రద్దు తరువాత అవి ప్రభుత్వ అధీనంలో ఉన్నాయా?

4) 1947 సంవత్సరంలో బొడ్డు వీరాస్వామి ఇంకా ఇతరుల పేరిట పట్టా మంజూరు చేయబడిందా?

5) బొడ్డు వీరస్వామి ఇంకా ఇతరుల పేరిట అమలు చేయబడినట్లుగా చెప్పబడిన పట్టాలు నిజమైనవా కాదా?

6) బొడ్డు వీరస్వామి (పట్టాల మంజూరు) కాలం నుండి ఆస్తి క్లెయిమ్ దారుల స్వాధీనానుభవంలో ఉందా?

7) క్లెయిమ్ కాల పరిమితి ముగిసిందా?

8) సి.యస్.నంబరు.14/1958లోని తీర్పు మరియు డిక్రీకి పిటిషనర్లు/క్లెయిమ్ దారులు కట్టుబడి ఉండాలా?

9) క్లెయిమ్ దారులకు సంబంధిత ఆస్తిపై ఏదైనా హక్కు, టైటిల్ మరియు హితం ఉన్నాయా?

10) సుప్రీం కోర్టు రిమాండు ఉత్తర్వుల దృష్ట్యా క్లెయిమ్ పిటిషన్ కాల పరిమితి ముగిసిందా?

11) ఏ ఉపశమనానికి?

అదనపు వాదాంశాలు:

1) డిక్రీ సరైన స్టాంప్ పేపర్ పై రాయకపోవడం మరియు ఆస్తి కొలతలు వేసి సరిహద్దులు నిర్ణయించి భాగపరిష్కారం చేయకపోవడం వల్ల 17-04-1996 తేదీన పేర్కొనబడిన స్వాధీనత యొక్క అప్పగింత చెల్లకపోవడం , చట్టవిరుద్ధం మరియు న్యాయబద్ధ ప్రభావం కలిగి ఉండకపోవడం వంటివి సంభవమా?

2) ప్రతికూల స్వాధీనం ద్వారా క్లెయిమ్ దారులు తమ టైటిల్ ను ఇతర విధంగా సంరక్షించుకున్నారా?

3) దరఖాస్తు నంబరు.994/1995లో వాదాంశాలేవీ రూపొందించబడలేదు. అయితే , పైన పేర్కొనబడిన వాదాంశాలు ఆ దరఖాస్తులోని వాదాంశాన్ని కూడా ప్రస్తావిస్తాయా."

103. పైన పేర్కొనబడిన వాదాంశాలను గనక పరిశీలించినట్లయితే , వంచన అనేది రూపొందించబడిన వాదాంశాలలో ఏ ఒక్కటి కాదు లేదా వంచనకు సంబంధించివివేకంతులైన సింగల్ జడ్జి ఎటువంటి నిర్ణయం నమోదు చేయలేదు.

104. అంతే కాకుండా , వ్యవహార స్మృతి (సిపిసి) ఆర్డర్ XXI, రూల్స్ , 97 నుండి 101 కింద ద్విసభ్య ధర్మాసనం విచారణ పరిధిని గురించి వ్యవహరించే సందర్భంలో , ఒక వేళ వంచనకు

సంబంధించిన వాదాంశం క్లెయిమ్ పిటిషనులో గనక ప్రస్తావించినట్లయితే ఎగ్జిక్యూటింగ్ కోర్టు సదరు అంశాన్ని పరిశీలించవచ్చా అన్న విషయం విచారించింది. నేషనల్ టెక్స్ టైల్ కార్పోరేషన్ (మహా రాష్ట్ర సౌత్) లిమిటెడ్ వర్సెస్ స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్[(2000)10 యస్.సి.సి.592] కేసు మరియు బొంబాయి మరియు కలకత్తా హైకోర్టు తీర్పులు ప్రస్తావించిన మీదట , వంచనకు సంబంధించిన వాదాంశం, ఒకవేళ గనక క్లెయిమ్ పిటిషనులో ప్రస్తావించినట్లయితే , ఎగ్జిక్యూటింగ్ కోర్టు పరిశీలించవచ్చునని హైకోర్టు ఆక్షేపిత తీర్పులో పేర్కొంది. ఆవిధంగా పేర్కొన్న తర్వాత , 19-04-1996 తేదీ నాటి బెయిలిఫ్ (కోర్టు అమీనా అనబడే వ్యక్తి) నివేదిక , భూమి స్వాధీనత యొక్క స్వీకరణ వంచనతో కూడుకుని ఉన్నదని హైకోర్టు మొదట్లో నిర్ధారణకు వచ్చింది. 203వ పేరాలో ఆవిధంగా పేర్కొన్న తర్వాత , 208వ పేరాలో ఒకవేళ కోర్టు రికార్డుల్లో వంచన బయట పడితే , ప్రత్యేకమైన మరియు విశేష వాదనలు అవసరం లేదని హైకోర్టు అభిప్రాయపడింది. ఆవిధమైన నిర్ణయానికి రావడానికి హైకోర్టుకు లచ్ మన్ దాస్ వర్సెస్ జగత్ రామ్ అండ్ అదర్స్ [(2007)10 యస్.సి.సి.448] కేసులో ఈ కోర్టు తీర్పు ప్రేరణగా నిలిచింది. ఆ కేసులో ఈ కోర్టుతీర్పు వెలువరిస్తూ పార్టీలు లాలూచీ పడినట్లుగా రికార్డులో స్పష్టంగా కనిపించినట్లయితే , విశేష వాదనలు లేకపోవడమన్నది అప్రస్తుతం అని పేర్కొంది. అప్పుడు హైకోర్టు ఆస్తుల యొక్క నిర్ధిష్ట సరిహద్దులు మరియు సర్వే నంబర్లు దావా పత్రం (ప్లెయి ంట్ ) షెడ్యూలులో సూచించబడలేదని, అయితే రిసీవర్ ఆ ఆస్తులను ఆసక్తికరంగా తెలుసుకోవాలన్న అభిలాషతో గుర్తించాడని మరియు హైదర్ నగర్ లోని సర్వే నంబరు.172లోని భూమి 1948కి ముందు నుంచే చాలా కాలం తృతీయ పక్షాల ఆధీనంలో ఉండగా, వారి పరోక్షంలో ఒక డిక్రీని పొందడానికి వాది చేసిన ప్రయత్నం వంచనతో కూడు కున్నదని , అందువల్ల హైదర్ నగర్ గ్రామంలోని భూములకు సంబంధించి ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీ మొదటి నుంచి చెల్లనిదని (వాయిడ్ అబ్ ఇనీషియో) హైకోర్టు పేర్కొంది. దరఖాస్తు నంబర్లు.994/1995 మరియు 266/1983లోని వాస్తవాలను దాచి పెట్టినట్లు కూడా కోర్టు గుర్తించింది. అటువంటి బహిరంగం కాకుండా చేయడమన్నది వంచన వాదనను సమర్ధించడానికి సరిపడుతుంది.

105. కానీ పైన పేర్కొన్న హైకోర్టు నిర్ణయంలో ఇబ్బంది ఏమిటంటే ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీకి సంబంధించిన పార్టీలు ఎవరూ కూడా వంచనతో నిష్ఫలమొనరించిన కారణంగా దానిని సవాలు చేయలేదు. వ్యక్తులు అమలు పరచటాన్ని ఆటంకపరుస్తున్నప్పటికీ , మరియు వ్యవహార స్మృతి (సిపిసి) ఆర్డర్ XXI, రూల్స్ 97 నుండి 101ను అనుసరించి క్లెయిమ్లు చేస్తున్నప్పటికి , వంచన ఆధారంగా డిక్రీని ఆక్షేపించడాన్ని సవాలు చేయడానికి అర్హులు ,అటువంటి క్లెయిమ్ పిటిషనర్లు రికార్డుల ద్వారా వంచన ఏవిధంగా బయట పడిందోనన్న విషయం పైన వాదనలను వినిపించవచ్చు.

106. స్వాధీనానికి సంబంధించిన డిక్రీని అమలు చేయటాన్ని అడ్డుకునే లేదా నిరోధించే వ్యక్తులు వివిధ వర్గాల కిందకు రావచ్చని మనం గుర్తు ంచుకోవాలి. ఆటంకవాది అనేది డిక్రీకి సంబంధించిన పార్టీలలో ఒకరు చట్టబద్ధమైన స్వాధీనంలో ఉంచబడినట్లు చెప్పుకునే వ్యక్తి కావచ్చు. ఆటంకవాది తనంతట తానే స్వాధీనపు హక్కును క్లెయిమ్ చేసే వ్యక్తి కూడా కావచ్చు.

107. వాస్తవానికి వ్యవహార స్మృతి (సిపిసి) ఆర్డర్ XXI రూల్ 97 కింద దరఖాస్తును డిక్రీదారు( లేదా డిక్రీ అమలులో కొనుగోలుదారు) దాఖలు చేయాలి , శాసనాత్మక నిబంధనలలో సూచించినట్టుగా, ఆర్డర్ XXI రూల్ 97 ఈ కింది విధంగా ఉంది:

**"97. స్థిరాస్తి స్వాధీనత కలిగి ఉండటాన్ని నిరోధించడం లేదా ఆటంకపరచడం :-**

(1) డిక్రీ పొందిన వ్యక్తి స్థిరాస్తి స్వాధీనత నిమిత్తం లేదా డిక్రీ అమలులో అలాంటి ఆస్తిని దేనినైనా కొనుగోలుదారు స్వాధీనత కలిగి ఉండటానికి నిరోధించబడినా లేదా ఆటంక పరచబడినా సదరు వ్యక్తి అలాంటి నిరోధాన్ని లేదా ఆటంకాన్ని గురించి ఫిర్యాదు చేస్తూ దరఖాస్తును కోర్టులో దాఖలు చేసుకోవచ్చు.

(2) సబ్–రూల్ (1) ప్రకారం ఏదైనా దరఖాస్తు సమర్పించినట్లయితే ,కోర్టు ప్రస్తుత నిబంధనల కనుగుణంగా దరఖాస్తుకు సంబంధించి నిర్ణయాన్ని ప్రకటించే దిశగా ముందుకు సాగాలి."

108. ప్రతికూలంగా ఆర్డర్ XXI రూల్ 99 కింద స్థిరాస్తి ఆస్వాధీనం చేయబడ్డ వ్యక్తి , స్వాధీనం కోసం డిక్రీ పొందిన వ్యక్తి దాఖలు చేయాలి.

109. ఆర్డర్ XXI, రూల్ 101 ప్రకారం ఏదైనా ఒక ప్రొసీడింగుకు సంబంధించిన పార్టీల మధ్య సంభవించే ఆస్తి హక్కు, టైటిల్ లేదా ప్రయోజనానికి సంబంధించిన ప్రశ్నలతో సహా అన్ని ప్రశ్నలు ఒక దరఖాస్తుపై రూల్ 97 లేదా రూల్ 99 కింద ఎగ్జిక్యూటింగ్ కోర్టు ద్వారా నిర్ణయించబడతాయి తప్ప ప్రత్యేక దావా ద్వారా కాదు , మరియు రూల్ 101 కింద జారీ చేయబడిన ఏ ఉత్తర్వు అయినా ఆటంక వాది హక్కును నెలకొల్పడానికి ప్రయత్నించే దావా ఫలితానికి లోబడి ఉంటుంది.

110. రూల్స్ 101 మరియు 104 ఈ కింది విధంగా ఉన్నాయి:-

**"101.నిర్ణయించవల్సిన విషయం:-**రూల్ 97 లేదా రూల్ 99 ప్రకారం ఒక దరఖాస్తుపై విచారణకు పార్టీల మధ్య లేదా వారి ప్రతి నిధుల మధ్య సంభవించే అన్నిప్రశ్నలు (ఆస్తి

హక్కు, టైటిల్ లేదా ప్రయోజనానికి సంబంధించిన ప్రశ్నలతో సహా) మరియు దరఖాస్తులో ప్రకటించబడే నిర్ణయానికి సంబంధించినది,ప్రత్యేకదావా ద్వారా కాకుండా,కోర్టు ద్వారా నిర్ణయించబడతాయిమరియు ఈ లక్ష్యంతో,కోర్టు,ప్రస్తుతానికి అమలులో ఉన్న ఇతర చట్టంలో విరుద్ధంగాఉన్నప్పటికీ,అటువంటి ప్రశ్నలను నిర్ణయించే అధికార పరిధిని కలిగి ఉన్నట్లు భావించబడుతుంది.

**104. రూల్ 101 లేదా రూల్ 103 కింద ఉత్తర్వు పెండింగులో ఉన్నదావాలోనిఫలితానికి లోబడి ఉంటుంది. –**రూల్101 లేదా రూల్ 103 కింద ఉత్తర్వు చేయబడిన పార్టీ ఆఆస్తిని ప్రస్తుతం స్వాధీనంచేసుకున్నట్లుతాను చెప్పుకునే హక్కును నిర్ణయించడానికి ప్రయత్నించే పక్షంలో, అటువంటి ఉత్తర్వు చేసిన ప్రొసీడింగు ప్రారంభ తేదీ నాడు పెండింగులో ఉన్న ఏదైనా దావా ఫలితానికి లోబడి ఉంటుంది. ”

111. ఆస్తి హక్కు , టైటిల్ లేదా ప్రయోజనానికి సంబంధించిన ప్రశ్నలతో సహా అన్ని ప్రశ్నలను నిర్ణయించడానికి రూల్ 101 ఎగ్జిక్యూటింగ్ కోర్టును అనుమతిస్తుండగా ఆవిధంగా రూల్ 101 కింద వెలువడే ఉత్తర్వులను డిక్రీగా పరిగణించాలని రూల్ 103 కృత్రిమ అన్వయాన్ని సూచిస్తుండడం ఆసక్తిని రేకెత్తిస్తోంది.

112. రూల్స్ 101 మరియు 103 ఉన్నప్పటికీ , రూల్ 101 కింద వెలువడిన ఉత్తర్వు రూల్ 104 కింద పెండింగులో ఉన్న ఏదేని దావా ఫలితానికి లోబడి ఉంటుంది.

113. ప్రస్తుత కేసులో, ఆటంక వాదులు వ్యాజ్యంలో ఏ ఒక్క పక్షం కింద హక్కును క్లెయిమ్ చేయరు. వాళ్లు తమకు తాము స్వతంత్ర టైటిల్ ను ఏర్పరచుకున్నారు. దిల్దార్– ఉన్–నిస్సా బేగం దాఖలు చేసినది విభజన దావా మాత్రమే. విభజన దావాలో , క్లెయిమ్ యొక్క ప్రాథమిక ఆధారాంశం అనుబంధంగా ఉంటే తప్ప, సివిల్ కోర్టు టైటిల్ జోలికి వెళ్లదు.

114. ఉదాహరణకు హిందూ అవి భక్త కుటుంబంలోని ఒక సభ్యుడు విభజన కోసం దాఖలు చేసిన దావాను తీసుకోండి. సమష్టి కుటుంబ భాగస్థులలోఒకరు లేదా అటువంటి భాగస్థుల అన్యాక్రాంతమైన ఆస్థిని పొందిన వ్యక్తి నుండి తన వ్యక్తిగత పేరుతో కొనుగోలు చేసిన ఆస్తులలో ఒక దానికి స్వతంత్ర హక్కును క్లెయిమ్ చేస్తే , అటువంటి ఆస్తి ప్రత్యేకంగా ప్రతివాదికి మాత్రమే చెందినదా అని

నిర్ణయించడానికి విభజన దావాను విచారించేటప్పుడు కోర్టుకు స్వేచ్ఛ ఉంటుంది. ఈ పరిమిత మేర , విభజన కోసం దావాలో కూడా దావా షెడ్యూలు ఆస్తికి పార్టీ యొక్క టైటిల్ పరిశీలించడం అనుమతించబడుతుంది.

115. కానీ విభజన కోసం సాధారణ దావాలో , పార్టీలు పరాయి వ్యక్తులకు వ్యతిరేకంగా టైటిల్ ను స్థిరంగా చెప్పలేవు, వారిని లాంఛనప్రాయ ప్రతివాదులుగా చేర్చడం ద్వారా కూడా , విభజన దావాలో చేర్చబడిన పరాయి వ్యక్తులకు విభజన దావాకు స ంబంధించి చెప్పేందుకు ఏమీ ఉండకపోవచ్చు. కానీ వారు ఆస్తికి సంబంధించిన టైటిల్ పై క్లెయిమ్ ను కలిగి ఉండవచ్చు మరియు విభజన దావాలో అటువంటి క్లెయిమ్ నిర్ణయించబడదు.

116. ఈ సమస్యను గుర్తించిన అప్పీలుదారుల తరపు విద్యావంతులైన సీనియర్ న్యాయవాది శ్రీ గోపాల్ శంకర నారాయణన్, ఈ దావా శుద్ధ కేవలంగా ఉన్న (పార్టిషన్ సింప్లిసిటర్) దావా మాత్రమే కాదని, ఆస్తులు దివంగత నవాబ్ ఖుర్షీద్ జాకు చెందిన మాతృక ఆస్తుల హక్కు నిర్ధారణ దావా అని వాదించారు. ఈ సందర్భంలో దావా పత్రం (ప్లైంట్)లోని 18 (ఎ) పేరాలో అభ్యర్థించిన ఉపశమనాన్ని ఆయన మా దృష్టికి తీసుకువచ్చారు.

117. మరల చెప్పడానికై , మేము ఫిర్యాదులోని పేరా 18(ఎ)లోని అభ్యర్ధనను ఈ దిగువన పేర్కొంటున్నాము:

"పార్టీఆధీనంలో ఉన్న షెడ్యూలు IVలో వివరించిన ఆస్తులు మరియు పైన పేర్కొన్న పేరా(12)లో పేర్కొన్న ఇతర (బి)కేటరిగి ఆస్తులు 43వ ప్రతివాది ఆధీనంలోన్నాయి మరియు దివంగత నవాబ్ ఖుర్షీద్ జా యొక్క మాతృకకు చెందినవిగా గుర్తించబడే అన్ని ఇతర ఆస్తులు , కొలతలు వేసి సరిహద్దులు నిర్ణయిస్తూ విభజన చేసి అందులో వాదికి ఆమె 29/1944వ వాటాను ఇవ్వాలి."

118. దావా పత్రం (ప్లైంట్) లోని పేరా 18(ఎ)లో అభ్యర్థించిన ఉపశమనాన్ని దావా పత్రం (ప్లైంట్)లోని 12వ పేరా సూచిస్తుంది కాబట్టి మేము దావా పత్రం (ప్లైంట్) లోని 12వ పేరా వైపు దృష్టి సారించాల్సి ఉంటుంది. 12-01-1929 తేదీ నాటి ఫర్మాన్ (ఆజ్ఞా పత్రం) ప్రకారం , నిజాం రెండు రకాల మాతృక ఆస్తుల పంపిణీని నిరోధించారని మరియు షెడ్యూలు IV మరియు IV ఎలో వివరించిన పాయిగా ఆదాయం నుండి కొనుగోలు చేసిన ఆస్తుల జాబితా విలువ దాదాపుగా

రూ.6,52,058-2-0గా దావా పత్రం (ప్లైంట్) లోని పేరా 12 (మరొక చోట ఉదహరించబడింది) పేర్కొంది. కానీ దావా పత్రం (ప్లైంట్)లోని 13వ పేరాలో దావా షెడ్యూలుఆస్తుల సూమారు మొత్తం తాత్కాలిక విలువ ఓ.యస్. రూ.7 ,52,058-20 గా పేర్కొనబడింది. వాది వాటా విలువ అనగా 29/2944వ వాటా విలువ 13వ పేరాలో ఓ.యస్.రూ.7,408-1-1 గా చేరింది.

119. దావా క్లెయిమ్ కు విలువ కట్టి కోర్టుఫీజు చెల్లించిన విధానం చూస్తుంటే , ఇది ఏ ఆస్తికి చెందిన హక్కు నిర్ధారణ దావా కాదని చాలా స్పష్టంగా సూచిస్తున్నట్టుగా తెలుస్తోంది. ఇది విభజన దావా మాత్రమే. దావా షెడ్యూలు ఆస్తులన్నీ ఒక నిర్ధిష్ట రేటుకు విలువ కట్టబడ్డాయి మరియు వాది విభజన కోరుతున్న వాటా విలువపై కోర్టు ఫీజు చెల్లించబడింది. అది హక్కు నిర్ధారణ అభ్యర్ధన కలిగి ఉన్న దావా అయినట్లయితే ఆస్తి మొత్తం విలువ పైన కోర్టు ఫీజు చెల్లించాల్సి ఉంటుంది తప్ప విభజన చేయాల్సిన వాటాపై కాదు.

120. **కాబట్టి, 28-06-1963 తేదీ నాటి ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీ విభజన కోరుతూ చట్టరీత్యా వారసులు చేసిన టైటిల్ కు స ంబంధించిన క్లెయిమును తృతీయ పక్షాలకు వ్యతిరేకంగా నిర్ణయించలేదని మేము అభిప్రాయ పడుతున్నాము. ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీలో ఆస్తులు మాతృక ఆస్తులని, విభజనకు అర్హమైనవని సూచించబడిన ఏ నిర్ణయమైనా అది చట్టరీత్యా వారసుల క్లెయిముకు మాత్రమే పర్యవసానిక ఉత్తర్వులు మరియు అటువంటి నిర్ణయం తృతీయ పక్షాలకు వ్యతిరేకంగా ఆస్తికి వారి టైటిలును నిర్ధారిత మొనహరించదు.**

121. నిజానికి,దావాలో విచారణ కోసం వీలైనంత వరకు 50 వాదాంశాలను రూపొందించినట్లు ఇప్పటికే మేము గుర్తించాము. అయితే ఈ 50 వాదాంశాలన్నీ తీర్పు మరియు ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీలోని యథార్థత మరియు న్యాయం రెండిటికీ సంబంధించిన 10 విస్తృత విషయాల చుట్టూ మాత్రమే పరిభ్రమిస్తాయి. ఆ 10 విషయాలు ఈ కింది విధంగా ఉన్నాయి:

"దావాలో చేర్చిన వివాదాంశాలు ఈ కింది 10 విస్తృత విషయాల చుట్టూ యధార్థత మరియు న్యాయానికి సంబంధించి , పరిభ్రమిస్తాయి:

I. నవాబ్ ఖుర్షీద్ జా ఫర్మాన్ (ఆజ్ఞా పత్రం) ఎగ్జిబిట్.పి.30 తేదీ 5వ షాహ్ బాద్ , 1347 (17-01-1929కి సమానమైనది)లో వివరించబడిన విధంగా మరియు ఆర్డర్ -3 , నిబంధన 9 ప్రకారం ఆస్తి ఏదైనా విడిచి పెట్టి వెళ్లరా మరియు దాని విస్తృతి ఎంతమేర?

II. ఆ ఆస్తి అతని వారసత్వ క్రమంలో చట్టరీత్యా మిగిలి ఉన్న వారసులకు విభజించబడుతుందా?

III. అటువంటి విభజన నిమిత్తం క్లెయిమ్ పరిమిత గడువు లోనే ఉందా?

IV. వివిధ వారసులు ఏవరు?

V. ఈ ఆస్తులను కలిగి ఉన్న పాయిగా హక్కులతో సహా ఆ వారసుల సంబంధిత హక్కులు ఏమిటి?

VI. తను క్లెయిమ్ చేసినట్లుగా లెక్కల అప్పగింత మరియు మధ్యకాలీన లాభాలకు 1వ ప్రతివాది జవాబు దారీగా ఉంటారా?

VII. పార్టీలు వెల్లడించినట్లుగా ప్రతివాదులు ఎవరైనా మాతృక ఆస్తి నష్టం కలిగించడం లేదా ధ్వంసమొనరించడం చేశారా / అయితే ఎంత వరకు?

VIII. వారు లేదా వారిలో ఎవరైనా ఏదైనా అన్యాక్రాంతం చేశారా ; ఎంతమేర మరియు రికార్డులో బదిలీ గ్రహీత విషయంలో సమాన భాగాలు ఎలా సర్దుబాటు చేయబడతాయి?

IX. పార్టీల అపసంయోజనం (మిస్ జాయిండర్ ఆఫ్ పార్టీస్– దావాలో వ్యక్తులను పొరపాటున వాదులుగా గాని, ప్రతివాదులుగా గాని చేర్చటం) , లేదా వ్యాజ్య కారణాల మూలంగా దావా చెడుగా ఉందా?

X. చెల్లించిన కోర్టు ఫీజు సరిగా ఉన్నదా?

122. పైన పేర్కొనబడిన 10 విషయాలలో ఏదీ కూడా ఆస్తులపై టైటిల్ కోసం తృతీయ పక్షాలు (ప్రభుత్వం మినహా) చేసిన దావాకు సంబంధించినది కాదు.

123. **అందువల్ల, 28-06-1963 తేదీ నాటి తీర్పును మరియు ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీని వినియోగించాలని, దుర్వినియోగ పర్చాలని మరియు ప్రొసీడింగులకు సంబంధించిన పార్టీలు అలాగే ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీలోని అంశాలను కొనుగోలు చేసి , తృతీయ పక్షాల హక్కులను ఓడించి , కోర్టు ద్వారా వాటిని అమలు పరచేలా చేయాలని పోటీలోకి దూసుకు వెళ్లిన పార్టీలు కాని వారే , ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీ వంచన ద్వారా నిష్ఫల మొనహరించబడిందని హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం నిర్ధారించడానికి ప్రేరేపించబడింది** మేము ఆ మేరకు వెళ్లకపోయినప్పటికీ , (i) విభజనకు ఒక సాధారణ దావా ఏమిటి ; మరియు ( ii) ఆస్తులు మాతృక ఆస్తులుగా నమోదు చేయబడిన సంబంధిత నిర్ణయం పరాయి వ్యక్తులకు వ్యతిరేకంగా ఆస్తులకు టైటిల్ ను స్థిరంగా చెప్పడానికి వినియోగించారు. ఇది ఖచ్చితంగా చట్ట ప్రక్రియను దుర్వినియోగ పరచడమే.

124. ఈ కేసులో శాసన ప్రక్రియ దుర్వినియోగాన్ని ప్రముఖంగా ఉద్ఘాటించే మరో రెండు అంశాలు ఉన్నాయి. అవి ఈ కింది విధంగా ఉన్నాయి:

(i) విభజన కోసం ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీ 28-06-1963 తేదీన జారీ చేయబడింది , ఈ.పి. నంబరు.3/1996లో ఎగ్జిక్యూటింగ్ కోర్టు 29-03-1996 తేదీన హైదర్ నగర్ లోని సర్వే నంబరు.172లోని భూమిని డిక్రీదారునకు స్వాధీన పరచాల్సిందిగా బెయిలిఫ్ (కోర్టు అమీనా అనబడే వ్యక్తి)ను ఆదేశిస్తూ ఉత్తర్వులు వెలువరించింది ; మరియు ఆ తర్వాత దరఖాస్తు నంబరు. 517/1998లో 24-04-1998 తేదీన తుది (ఫైనల్) డిక్రీ వెలువరించింది. అయితే సాధారణంగా తుది (ఫైనల్) డిక్రీ ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీని అనుసరిస్తుంది మరియు ఉత్తర్వు అమలు తుది (ఫైనల్) డిక్రీని అనుసరిస్తుంది. కానీ , విచిత్రంగా, ఈ కేసులో తుది (ఫైనల్) డిక్రీ ఉత్తర్వు అమలును అనుసరించింది.

(ii) ఎగ్జిక్యూటింగ్ కోర్టు 29-03-1996 తేదీన ఈ.పి.నంబరు.3/ 1996లో కోర్టు బెయిలిఫ్ (కోర్టు అమీనా అనబడే వ్యక్తి)ను హైదర్ నగరులోని సర్వే నంబరు.172లోని భూమిని స్వాధీన పరచవలసిందని ఆదేశించడం ఒక నిరుపమానమైన రూపం. ఈ సందర్భంలో ఇంతకు మునుపు 1973లో హైదర్ నగర్ లోని సర్వే నంబర్లు.145 , 163 మరియు 172లోని భూములను స్వాధీన పరచాల్సిందిగా ఆదేశించాలని అభ్యర్థిస్తూ రిసీవర్- సహితమైన-కమిషనర్ దరఖాస్తును , దరఖాస్తు నంబరు.19/1973 సమర్పించారని గుర్తుచేసుకోవడం ఆవశ్యకం. ఈ దరఖాస్తుపై , హైకోర్టు 05-07-1974 తేదీన హైదర్ నగర్ లోని సర్వే నంబర్లు.145 మరియు 163లోని 220 ఎకరాల 18 గుంటలు మరియు 175 ఎకరాల 6 గుంటల భూములను, వరుస క్రమంలో, రిసీవరుకు లాంఛనమైన అప్పగింత ద్వారా స్వాధీన పరచవలసిందిగా ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ ఉత్తర్వులు వెలువరించింది. కానీ ఇతర భూములకు (అనగా సర్వే నంబరు. 172) సంబంధించి కోర్టు 05-07-1974 తేదీన వెలువరించిన ఉత్తర్వులలో ప్రభుత్వం కనీసం లాంఛనమైన అప్పగింత ద్వారా స్వాధీన పరచే పరిస్థితిలో లేదని అందువలన చట్ట ప్రకారం చర్యలు రిసీవర్- సహితమైన- కమిషనర్ మాత్రమే తీసుకోవలసి ఉంటుందని నమోదు చేసింది. మరో విధంగా చెప్పాలంటే 1974 సర్వే నంబరు.172లోని భూమిని లాంఛనమైనఅప్పగింత ద్వారా స్వాధీన పరచడం వీలు కాలేదు. కానీ డిక్రీలను అసైన్ మెంట్ల ద్వారా విక్రయించిన తర్వాత వాస్తవ స్వాధీనం 1996లో సాధ్యమైంది. అయితే చమత్కారంగా ఈ అసాధ్యాన్ని సుసాధ్యం చేయడానికి ఫిలాసఫర్స్ స్టోన్ లాగా (ఏదైనా లోహాన్ని

బంగారం లేదా వెండిగా మార్చడానికి లేదా అన్ని వ్యాధులను నయం చేయడానికి మరియు జీవితాన్ని నిరవధికంగా పొడిగించడానికి ఒక ప్రాచీన పదార్థం) గోల్డ్ స్టోన్ ఏ మాయాజాలం చేసిందో మనకు తెలియదు.

125. 28-06-1963 తేదీ నాటి తీర్పు మరియు ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీలో వెలువరించిన నిర్ణయాలను సద్వినియోగ పరచుకున్న గ్రహీతలు (అసైనీలు) తుది (ఫైనల్) డిక్రీతో పాటు దాతల (అసైనార్స్)తో కుదుర్చుకున్న ఒప్పదం ఆధారంగా అనేక కేటాయింపులు జరిగాయని మరియు దావా షెడ్యూలులో పేర్కొనబడిన ఆస్తులలో కొంత భాగం స్వాధీనత కోరుతూ అనేక దరఖాస్తులు చేసినట్లుగా రికార్డులో ఉంది. హైకోర్టు ఇప్పటి వరకు పరిష్కరించిన తుది (ఫైనల్) డిక్రీ దరఖాస్తుల సంఖ్య మరియు ఇప్పటి వరకు హైకోర్టు ముందు పెండింగులో ఉన్న తుది (ఫైనల్) డిక్రీ దరఖాస్తుల సంఖ్య శాసన ప్రక్రియా దుర్వినియోగానికి కావలసినంత దృష్టాంతాన్ని కలిగి ఉండడమే కాక అది ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీని వంచనతో నిష్ఫలమైనదిగా ముద్ర వేసేలా హైకోర్టును ప్రేరేపించింది మరియు పర్యవసానంగా చెల్లుబాటు కానిదయింది. నిజానికి , 2017-19 మధ్యకాల ంలో, కొన్ని పార్టీల మధ్య కుదిరిన ఒప్పందం ఆధారంగా, ఆ ప్రకారంగా దాఖలైన వందలాది తుది (ఫైనల్) డిక్రీ దరఖాస్తులను విచారించడానికి మరియు పరిష్కరించడానికి హైకోర్టు ప్రత్యేక ద్విసభ్య ధర్మాసనం ఏర్పాటు చేసింది. వాటిలో చాలా వరకు ఇంకా పెండింగులోనే ఉన్నాయి.

126. తీర్పు మరియు ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీ తేదీ. 28-06-1963 వంచనతో నిష్ఫల మొనరించినప్పటికి, అది క్లెయిమ్ పిటిషనర్ల వంటి తృతీయ పక్షాలను మరియు స్వతంత్ర క్లెయిమ్ లను ముందుకు తీసుకువచ్చిన ప్రభుత్వాన్ని తప్పనిసరి బద్ధులుగా చేయజాలదని వాదంశాలు( i) మరియు (iv)కు సంబంధించి మేము కేవలం మా నిర్ణయంగా ప్రకటిస్తున్నాము. వ్యవహార స్మృతి (సిపిసి) ఆర్డర్ XXI, రుల్సు97 నుండి 101 కింద విచారణలో ఎగ్జిక్యూటింగ్ కోర్టు , తమంతట తాముగా స్వతంత్రటైటిలును నిశ్చితంగా చెప్పుకునే తృతీయ పక్షాలు ముందుకు తెచ్చిన టైటిలుకు సంబంధించిన విషయాలను నిర్ణయించడానికి లేదని కూడా మేము పేర్కొంటున్నాము. మెరీనా బీచ్ (చెన్నై)లో లేదా హుస్సేన్ సాగర్ (హైదరాబాదులో) లేదా ఇండియా గేట్ (న్యూఢిల్లీ)లను దావా పత్రం (ప్లేయింట్) షెడ్యూలులోని ఆస్తులలో , కుటుంబ సభ్యుల మధ్య విభజన దావాలో , ఒకటిగా చేర్చలేము, ఈ ఆస్తుల టైటిల్ విషయాలను క్లెయిమ్ పిటిషన్లలో న్యాయబద్ధంగా తీర్పు ఇవ్వడానికి ఆర్డర్ XXI, రూల్స్ 97-101 వ్యవహారస్మృతి (సిపిసి) అనుమతించదు.

127. ప్రభుత్వానికి సంబంధించినంత వరకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 53వ ప్రతివాదిగా చేర్చబడిందని మరియు వారు వ్రాత పూర్వక వివరణను దాఖలు చేయడమే కాకుండా నలుగురు సాక్షుల

వాంగ్మూలాలను కూడా నమోదు చేశారని , అందువల్ల ప్రభుత్వ క్లెయిమ్ తెరవరాదంటూ అప్పీలుదారుల తరపు విద్యావంతులైన సీనియర్ న్యాయవాది తన వాదనలో అధిక విశ్వసనీయతను కనబరిచారు.

128. ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీ ఆధారంగా వాదాంశం నంబర్లు.13(సి) మరియు 14 (ఎ) కింద దావా పత్రం (ప్లేయింటు) షెడ్యూలు IV ను తీర్పులో పరిగణనలోకి తీసుకున్న విషయం నిజమే. కోర్టు డి.డబ్ల్యు.26 మరియు 32 నుండి 34 వరకు సాక్షుల సాక్ష్యాలను పరిశీలించినవిషయం కూడా వాస్తవమే. చివరికి , కోర్టు (తీర్పులో ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీని సమర్ధిస్తూ ఐటం నంబర్లు. 38 మరియు 39 , అంగీకరించిన ప్రకారం , ఖుర్షీద్ జా కాలం నుండి వచ్చినప్పటికి , విలీనీకరణ సమయంలో వాటిని ప్రభుత్వం స్వాధీన పరచుకున్నట్లుగా ఎటువంటి సాక్ష్యం లేదన్న నిర్ణయానికి వచ్చింది. అక్కడితో ఆపకుండా , కోర్టు తీర్పులోను మరియు ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీలోను 1వ ప్రతివాది ఖండించిన మాత్రాన వాది క్లెయిమ్విఫలమైనట్లు కాదనే నిర్ణాయన్ని నమోదు చేసింది. ఆవిధమైన నిర్ణయం ఐటమ్ నంబర్లు. 38 మరియు 39 ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయంటూ ఆరంభ దశలో 1వ ప్రతివాది తీసుకున్న స్పష్టమైన వైఖరి వల్ల నమోదు చేయబడింది.

129. వాస్తవానికి, ఆస్తిలోని ఒక భాగంలో హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ మరియు సివరేజ్ బోర్డు భవనం ఉన్నట్టుగా మా ముందున్న అన్ని పార్టీలు అంగీకరించాయి. మరి అటువంటి అంగీకారం ఉన్నప్పటికీ , ప్రభుత్వాన్ని అన్యాయాక్రమదారు గాను , అనవసరం జోక్యం కలిగించుకునే దాని గాను ఏవిధంగా విశదీకరించవచ్చో మాకు తెలియడం లేదు.

130. మేము మరో చోట స్పష్టం చేసినట్లుగా , 28-06-1963 తేదీ నాటి తీర్పు మరియు డిక్రీలో భాగమైన దావా పత్రం (ప్లెయింట్) షెడ్యూలు IVలో, ప్రస్తుత వ్యాజ్యానికి సంబంధించిన ఆస్తి , సీరియల్ నంబరు.32 వద్ద చూడవచ్చు మరియు అది దావా పత్రం (ప్లెయింట్) షెడ్యూలు IVకు సంబంధించిన అంశం నంబరు.38కి సరిపడేది. దావా పత్రం (ప్లెయింట్) షెడ్యూలు IVలోని ఆస్తికి సంబంధించిన వివరణ ఈ కింది విధంగా ఉంది:-

"హైదర్ నగర్ పట్టా భూములు. సంఘటిత విస్తృతి 1210 ఎకరాలు. "

131. దావా పత్రం (ప్లైంట్) షెడ్యూలు IVలో ఐటమ్ నంబరు 38గా ఏదైతే చేర్చబడిందో మరియు తీర్పు ఇంకా డిక్రీకి జతపరచబడిన అనుబంధం IVలోని జాబితాలో సీరియల్ నంబరు.32వద్ద చేర్చబడిన వాటిలో(i) పట్టా భూముల సర్వే నంబర్లు ; లేదా (ii) భూమి సరిహద్దులు భర్తీ చేసిలేవు. తీర్పు మరియు డిక్రీకి జత పరచబడిన అనుబంధం IV జాబితాలో 4వ వరుస (కాలం)లో మహల్లా లేదా నివాస స్థానానికి సంబంధించిన వివరాలున్నాయి. వరుస నంబరు.4లో హైదర్ నగర్ పట్టా భూములకు వ్యతిరేకంగా 'హైదర్ నగర్ తాలూకా ;గర్బి' అని పేర్కొనబడింది. 28-06-1963 తేదీ నాటి తీర్పుకు ముందు హైదర్ నగర్ అనేది గ్రామమా , తాలూకాయా మరియు మొత్తం హైదర్ నగర్ భూమి విస్తీర్ణం 1210 ఏకరాలా లేదా అంతకంటే ఎక్కువా అన్న విషయం ఎవరికీ తెలియదు సరికదా ఆ విషయం గురించి ఎవరూ ఖాతరు చేయలేదు. ఒకవేళ హైదర్ నగరులో అందుబాటులో ఉన్న మొత్తం భూమి విస్తీర్ణం కేవలం 1210 ఎకరాలు అయి ఉంటే , గనక దావా పత్రం (ప్లేయింట్) షెడ్యూలులో'హైదర్ నగర్ మొత్తం ' అని పేర్కొనబడి ఉండేది. మరోవైపు , ఏదైతే చేర్చబడిందో అది హైదర్ నగర్ లోని ఒక భాగమే గనక అయి ఉంటే సర్వే నంబర్లు , (సరి) హద్దులు పేర్కొనబడేవి. కానీ అలా జరగలేదు.

132. వాస్తవానికి, ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీకి ఆధారమైన తీర్పులో ఒక చిక్కు ప్రశ్న ఇమిడి ఉంది. దావాలో పరిశీలనకు 50 వాదాంశాలు ఉన్నట్టుగా కోర్టు తొలుత నమోదు చేసింది. ప్రాథమికంగా నమోదు చేసిన వాదాంశాలలో వాదాంశం 14 (ఎ) నిర్దిష్టంగా ఐటమ్ నంబరు.38 (హైదర్ నగర్ )కు సంబంధించినది. ఈ వాదాంశం ఈ కింది విధంగా ఉంది:-

"14(ఎ). షెడ్యూలులోని 347 నుండి 40 ఐటమ్ ల వరకు పేర్కొనబడిన ఆస్తులు , మక్తాలు మరియు ఇనాం ఆస్తులేనా, మరి అలాంటప్పుడు వీటికి సంబంధించి అధికార పరిధి సివిల్ కోర్టుకు లేదా ?"

133. దావా పత్రం (ప్లెయి ంటు) షెడ్యూలు IVలోని ఐటమ్ నంబరు 38కి ప్రత్యక్షంగా సంబంధించిన వాదాంశం నంబరు. 14 (ఎ) ను ప్రభుత్వ ఆధీనంలోని కొన్ని కార్యాలయ భవనాలు ఉన్న ఐటమ్ నంబర్లు.35 మరియు 36కు సంబంధించిన వాదాంశం నంబరు 13 (సి)తో కలిపి చేపట్టారు.

134. ఈ విధంగా కలిపి చేపట్టిన వాదాంశాలపై , అనగా వాదాంశం నంబర్లు. 13(సి) మరియు 14(ఎ), వివేకవంతులైన న్యాయమూర్తి ఈ కింది విధంగా నిర్ణయించారు:–

(i) ఐటమ్ నంబర్లు.35 మరియు 36 షాబాద్ మరియు బల్కిలో జాగీర్ నిర్మూలన నిబంధనల తర్వాత ప్రభుత్వం స్వాధీన పరచుకున్న కార్యాలయం భవనాలు , మరియు రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ తరువాత , ఈ భవనాలు మైసూరు రాష్ట్రాధికార పరిధిలోకి చేరాయి మరియు వాటిని మైసూరు ప్రభుత్వానికి అప్పగించడం జరిగింది;

(ii) జాగీర్ నిర్మూలన నిబంధనల ప్రకారం ఈ ఆస్తులు ప్రభుత్వానికి చెందినవి కావడంతో , ఖుర్షీద్ జా యొక్క మాతృక ఆస్తిగా క్లెయిమ్ చేయడానికి పార్టీలకు అర్హత లేదు;

(iii) ఐటమ్ నంబర్లు.37,38 మరియు 40 హైదరాబాద్ రాష్ట్రాధికార పరిధిలో ఉన్నాయి మరియు ఐటమ్ నంబరు. 39 నల్గొండ జిల్లాలో ఉంది;

(iv) ఐటమ్ నంబర్లు.38 మరియు 39 సంబంధించి ప్రభుత్వం ఎటువంటి క్లెయిమ్ ప్రతిపాదించలేదని మరియు అవి మక్తా భూములని లేదా వాటిని ప్రభుత్వ స్వాధీన పర్చుకున్నట్టుగా సాక్షులు చెప్పలేదు;

(v) ఐటమ్ నంబరు. 40కి సంబంధించి, టైటిల్ అనుమానమే;

(vi) కాబట్టి ఐటమ్ నంబర్లు. 35, 36, 37 మరియు 40 తప్పనిసరిగా దావా పత్రం (ప్లెయింట్) షెడ్యూలు IV నుండి తొలగించబడాలి;

(vii) విభజన నిమిత్తం ఐటమ్ నంబర్లు 37 మరియు 40 అందుబాటులో ఉంటాయి , ప్రభుత్వం గనక విచారణ ఫలితంగా వాటిని విడుదల చేసినట్లయితే;

(viii) ఇనాములు లేదా మక్తాలపై విచారణ ఖచ్చితంగా సివిల్ కోర్టు ప్రత్యేకాధికార పరిధిలో లేనిది ; మరియు

(ix) కాబట్టి, వాదాంశం నంబరు 14(ఎ)కి సమాధానం నిర్ణయాత్మకంగా నిశ్చ యించబడింది. మరియు వాదాంశం నంబరు.13(సి)కి సమాధానం వాదికి వ్యతిరేకం.

135. వాదాంశం నంబర్లు13(సి) మరియు 14(ఎ) పై జరిగిన చర్చ మొత్తం గనక చూసినట్లయితే దావా పత్రం (ప్లెయింట్) షెడ్యూలు IVలోని ఐటమ్ నంబరు.38 ఏవిధంగా కుటుంబానికి చెందుతుందో మరియు విభజనకు ఆస్కారమవుతుందోనన్న విషయం పైన అసలు ట్రయల్ కోర్టు స్పష్టమైన నిర్ణయాన్ని నమోదు చేయలేదు. చర్చ మొత్తం ఐటమ్ నంబర్లు.35నుండి 40 చుట్టూ పరిభ్రమించింది. తొలగింపు ప్రక్రియ ద్వారా, కోర్టు ముందుగా ఐటం నంబర్లు.35 మరియు 36లను తీసివేసింది, జాగీర్ నిర్మూలన నిబంధనల తర్వాత వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నందున

మరియు సదరు ఆస్తులు మైసూరు రాష్ట్రం అధీనంలో ఉండడం వలన. ఆ తరువాత ఐటమ్ నంబర్లు.37 మరియు 40కి సంబంధించిన టైటిల్ తాత్కాలికంగా నిపుదల చేయబడిందని మరియు ఈ ప్రశ్నకు సమాధానం సంబంధిత అధికారుల నిర్ణయంపై ఆధారపడి ఉంటుందన్న కారణంగా వాటిని కోర్టు తొలగించింది. ఆ ప్రకారం 35 , 36 ,37 మరియు 40 ఐటమ్ నంబర్లను తొలగించిన తర్వాత ఐటమ్ నంబర్లు.38 మరియు 39 విభజనకు అందుబాటులో ఉన్నాయని కోర్టు నేరుగా నిర్ణయానికి వచ్చేసింది. 1వ ప్రతివాది ప్రకారం ఈ ఐటమ్ లు ప్రభుత్వ అధీనంలో ఉన్నప్పటికీ ఇది జరిగింది. అయితే ఐటమ్ నంబర్లు.35 మరియు 36లకు కోర్టు వర్తింపజేసిన ఈ తర్కం (లాజిక్) ఐటమ్ నంబర్లు.38 మరియు 39లకు వర్తింపజేయలేదు.

136. వాదాంశం నంబరు. 14(ఎ)ను రూపొందించిన విధానం మరియు దానికి సమాధానం ఇవ్వబడిన విధం ఆసక్తి గొల్పుతాయి. పునరుక్తి క్రమంలో , వాదాంశం నంబరు.14(ఎ)ను తిరిగి పేర్కొంటున్నాము.

137. అది ఈ కింది విధంగా ఉంది:-

"14(ఎ) షెడ్యూలు IVలోని 37 నుండి 40 వరకు ఉన్న ఐటమ్ నంబర్లలో పేర్కొనబడిన ఆస్తులు ,మక్తాలు ఇంకా ఈనాం ఆస్తులు మరియు, అట్లయినచో,వీటికి సంబంధించి అధికార పరిధి సివిల్ కోర్టుకు లేదా ?" ఈ వాదాంశానికి సమాధానంగా కోర్టు ఈ కింది విధంగా స్పష్టీకరించింది:

"వాదాంశం నంబరు 14(ఎ)కి సమాధానం నిర్ణయాత్మకంగా నిశ్చయింపబడాలి.

138. ఒక వేళ వాదాంశం నంబరు.14(ఎ)కి సమాధానం నిర్ణయాత్మకంగా నిశ్చయించబడిన పక్షంలో ఐటమ్ నంబర్లు. 37 నుండి 40 వరకు మక్తాలు మరియు ఈనాం ఆస్తులు మరియు సివిల్ కోర్టుకు అధికార పరిధి లేదు. ఇది ప్రారంభ (ప్రిలిమినరీ )డిక్రీ ద్వారా సమర్పించబడిన చిక్కు ప్రశ్న అందువల్ల, ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీని కలిగి ఉన్న వారు మరియు వారి గ్రహీతలు (అసైనీలు) , మరియు కొనుగోలుదారులు ప్రభుత్వం అప్పటికే అనంగీకృతంగా మారినట్టుగా (పర్సోనా నాన్ గ్రేటా) క్లెయిమ్ చేయలేదు.

139. **కాబట్టి, తుదకు , వాదాంశం నంబరు( i) పైన 28-06-1936 తేదీ నాటి తీర్పు మరియు ప్రాథమిక (ప్రిలిమినరీ) డిక్రీ వంచనతో నిష్ఫల మొన రించనప్పటికీ స్వతంత్ర క్లెయిములు ఏర్పాటు చేసిన క్లెయిమ్ పిటిషనర్లు ఇంకా ప్రభుత్వం వంటి తృతీయ పక్షాలను ఖచ్చితంగా బద్ధులుగా**

**చేయలేవని మరియు ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీకి అనుగుణంగా చేసినదంతా శాసనిక ప్రక్రియను దుర్వినియోగ పరచడమే అవుతుందని మేము అభిప్రాయ పడుతున్నాము. ఇంకా వాదాంశం నంబరు(iv) పైన ఆర్డర్ XXI, రూల్స్ 97 నుండి 101 , వ్యవహారస్మృతి (సిపిసి) కింద విచారణలో తమకు తాము స్వతంత్ర టైటిల్ ను కలిగి ఉన్నట్లుగా చెప్పుకునే తృతీయ పక్షాలు (దావాలోని పక్షాలు లేదా వారి కుటుంబ సభ్యులు) ఏర్పాటు చేసుకున్న టైటిల్ కు సంబంధించిన ప్రశ్నలను ఎగ్జిక్యూటింగ్ కోర్టు నిర్ణయించడానికి లేదని కూడా మేము అభిప్రాయపడుతున్నాము.** అటువంటి సందర్భాలలో అమలు చేసే దశలో చేయగలిగినది ఏమంటే విభజన దావాకు సంబంధించిన పక్షాల స్వతంత్ర హక్కులతో సంబంధం లేకుండా ఆటంక వాదులు / క్లెయిమ్ పిటిషనర్లు టైటిల్ పై నిజాయితీతో కూడిన క్లెయిమును కలిగి ఉన్నారా లేదా అనేది ప్రాథమికంగా తెలుసుకోవడం. టైటిల్ పై వారికి స్వతంత్ర క్లెయిమ్ ఉన్నట్లుగా గుర్తించినట్లయితే విభజన కోసం డిక్రీని కలిగి ఉన్నావారు ఈ ప్రొసీడింగులలో తృతీయ పక్షాల హక్కులను విఫల మొనరించడానికి అనుమతించబడరు.

<u>వాదాంశలు నంబర్లు (ii) మరియు(iii)</u>

(ii) **ఖుర్షీద్ జా ఏ విధమైన మాతృక ఆస్తిని విడిచి పెట్టలేదని సింగిల్ జడ్జి మరియు ద్విసభ్య ధర్మాసనం ఏకీ భావమైన నిర్ణయాలు, తీర్పు మరియు పరిసమాప్తికి చేరుకున్న ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీలో నమోదు చేయబడిన దానికి విరుద్ధంగా ఉన్నాయా? మరియు**

(iii) **హైదర్ నగర్ లోని భూములు మాతృక ఆస్తి అంటూ తీర్పులోను మరియు ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీలో నమోదు చేయబడిన నిర్ణయం తృతీయ పక్షాలను బద్ధులుగా చేస్తాయా?**

140. వాదాంశం నంబరు ( iii)కు సమాధానం కనుగొనడం ఏమంత కష్టం కాదు. ( i) మరియు (iv) నంబర్ల వాదాంశాలతో వ్యవహరించే సమయంలో , విభజన నిమిత్తం ఒక సాధారణ దావాలో నమోదు చేయబడిన ఆస్తికి సంబంధించిన టైటిల్ నిర్ణయం తృతీయ పక్షాలను బద్ధులుగా చేయదంటూ మేము ఇప్పటికే నిర్ణయాన్ని వెల్లడించాము. దావా షెడ్యూలు ఆస్తులలో అధిక భాగం మాతృక ఆస్తులు అని ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీలో నిర్ధారించిన దానికి సంబంధించి కూడా అదే అమల్లో ఉంటుంది. దీన్ని స్పష్టం చేస్తూ వాదాంశం నంబరు (ii)కు మరలుదాం.

141. దరఖాస్తు నంబరు.994/1995లో వివేకవంతులైన సింగిల్ జడ్జి నమోదు చేసిన నిర్ణయం మరియు ఖుర్షీద్ జా ఏవిధమైన మాతృక ఆస్తిని విడిచి పెట్టలేదనిఆక్షేపిత తీర్పులో ద్విసభ్య ధర్మాసనం

నమోదు చేసిన నిర్ణయం పరిసమాప్తికి చేరుకున్న ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీలో నమోదు కాబడిన నిర్ణయానికి విరుద్ధంగా ఉందా అన్నది మా ముందున్న వాదాంశం నంబరు (ii).

142. ఈ వాదాంశానికి సమాధానం కనుగొనడం కోసం , ముందుగా ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీకి అనుకూలంగా ఇచ్చిన తీర్పును పరిశీలిద్దాం మరియు ఖుర్షీద్ జా విడిచి పెట్టిన దావా ఆస్తులలో చాలా వరకు మాతృక ఆస్తులు అని ఒక వేళ ట్రయల్ జడ్జి నిర్ధారించారో లేదో చూద్దాము.

143. ప్రారంభ (ప్రిలిమినరీ ) డిక్రీకి అనుకూలంగా వెలువరించిన తీర్పులో , ట్రయల్ జడ్జి రెండు వాదాంశాలు, నంబర్లు 7(ఎ) మరియు 7(బి)లను రూపొందించారు. వాదాంశం నంబరు 7(ఎ) , దావా పత్రం (ప్లేయింట్ ) షెడ్యూలు IV,IVలు మరియు IV బిలలో వివరించిన దావా ఆస్తి ఖుర్షీద్ జా యొక్క మాతృక ఆస్తులేనా. వాదాంశం నంబరు 7(బి) , ఈ తరుణంలో మీర్జాయార్ జంగ్ కమిటీ తీసుకున్న నిర్ణయాల ప్రభావానికి సంబంధించినది.

144. ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీకి అనుకూలంగా వెలువరించిన తీర్పులో వాదాంశం నంబర్లు 7(ఎ) మరియు 7(బి) కింద విచారణ మొదలైన సందర్భంలో ఈ కేసులో విజయం సాధించడానికి సంబంధిత ఆస్తి ఖుర్షీద్ జా విడిచి వెళ్లిన ఆస్తిగా వాదులు నిరూపించాల్సి ఉంటుందన్న సరైన వివరణతో మొదలవుతుంది. జాఫర్ జంగ్ ఇంకా ఇమామ్ జంగ్ ల మాతృక ఆస్తి ఖుర్షీద్ జా యొక్క మాతృకకు భిన్నమైందని చర్చ ప్రారంభంలోనే గుర్తించబడింది. ఆసక్తి దాయక ంగా, ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీకి అనుకూలంగా ఉన్న తీర్పు వాదాంశం నంబరు 7(ఎ) ను పరిశీలించేటప్పుడు ఖుర్షీద్ జా చేసిన ఒప్పందానికి సంబంధించిన వాదాంశం నంబరు 8(ఎ) వంటి ఇతర సంబంధిత వాదాంశాలతో వ్యవహరించిన తీరును పరిశీలించాల్సిన అవసరముంది ; 1వ ప్రతివాది కొన్ని నిర్దిష్ట ఆస్తులకు ఏకైక యజమానిగా వ్యవహరించిన క్లెయిముకు సంబంధించిన వాదాంశం 9; 2 మరియు 4 వరుస ఆస్తుల ఐటములకు యాజమాన్యానికి సంబంధించిన వాదాంశం నంబర్లు 10 మరియు 11 ; 1వ ప్రతివాది నిర్దిష్ట ఆస్తులకు సంబంధించిన వాదాంశం నంబరు 12 ; మరియు 1వ ప్రతివాది ప్రతికూల స్వాధీనానికి సంబంధించిన వాదాంశం నంబరు 20.

145. అందువల్ల, వాదాంశం నంబర్లు 7(ఎ) మరియు 7(బి)పై చర్చను ట్రయల్ జడ్జి వేర్వేరు భాగాలుగా విభజించారు , మొదటి భాగం వాదాంశం నంబర్లు 8(ఎ) , 11 మరియు 12తో వ్యవహరిస్తుంది మరియు తరువాయి భాగం వాదాంశం నంబర్లు 7(ఎ) మరియు (బి)లతో పాటుగా వాదాంశం నంబర్లు.9 మరియు 20లతో వ్యవహరిస్తుంది.

146. ఈ వాదాంశాలన్నింటిని 7(ఏ) మరియు (బి) వాదాంశాలతో చేర్చడం ద్వారా ట్రయల్ జడ్జి మామూలుగా క్రమం తప్పినట్లుగా తెలుస్తోంది, ఫలితంగా వాదాంశం నంబర్లు 7(ఏ) మరియు 7 (బి) లకు సంబంధించి ఎలాంటి ప్రత్యక్ష తీర్పు లేదు.

147. " ప్రస్తావిత వాదాంశాలు 8 (ఏ) మరియు 8(బి), 9 ,11,12 మరియు 20తో వాదాంశాలు 7(ఏ) మరియు 7(బి)" శీర్షికన ట్రయల్ జడ్జి నమోదు చేసిన నిర్ణయాలు ఈ కింది విధంగా ఉన్నాయి.

( i) ఎగ్జిబిట్లు డి.1 (6) మరియు డి.1(29) గా గుర్తులు వేయబడిన 1 మరియు 2వ ప్రతివాదులు ఆధారపడ్డ పత్రాలు రెండున్నాయి, విభజనకు సంబంధించినది ఒకటైతేమరొకటి బహుమతికి సంబంధించినది.

(ii)ఈ పత్రాల ప్రకారం,ఖుర్షీద్ జా తన ఆస్తులన్నింటిని వినియోగంలోకి తెచ్చుకున్నారు

iv)పత్రంలో ఉన్న ఒక ప్రకటనలో తన ఇరువురు కుమారుల మధ్యవిభజించబడిన స్థిరాస్తులు తన ఆధీనంలోనూ మరియు తన వినియోగంలోనూ ఉండాలని ఆయనఆదేశించారు.

iv) ఈ ప్రకటన పత్రానికి వీలునామా రంగులు అద్దింది.

( v) రెండవ పత్రం (వీలునామాకు) అనుబంధ (పత్రం) ( కోడిసిల్) స్వరూపంలో ఉంది ;

(vi) ముస్లించట్ట ప్రకారం , వీలునామాలోని ఆస్తి పంపకపు చర్య ఆస్తులకు సంబంధించి 1/3 వ వంతుకంటే ఎక్కువ కాకుండా ఉండాలి.

(vii) ఆస్తి పంపకపు చర్య వారసుడికి అనుకూలంగా ఉన్న పక్షంలో, ఇతర వారసులు అందుకు అంగీకరించకపోతే అది చెల్లుబాటు కాదు;

(viii) ఖుర్షీద్ జా వారసులలో ఒకరు తన సమ్మతిని తెలుపలేదని , అందువల్ల వీలునామానిష్ఫలమైంది ;

(ix) డి .డబ్ల్యూ–25 ( విట్టల్ రాయ్ , పాయిగా యొక్క పాత ఉద్యోగి ) సాక్ష్యం ప్రకారం , ఖుర్షీద్ జామరణం తరువాత , పాయిగా ఆస్తిని అమీర్ పాయిగా గా ఎన్నడూ నియమించబడనిజాఫర్ జంగ్ పర్యవేక్షణలో ఉంచారు ;

(x) జాఫర్ జంగ్ మరణం తర్వాత, ఖుర్షీద్ జా యొక్క మొత్తం ఆస్తిని వార్ట్స్ కోర్టు (మైనర్లవివాదాల కోర్టు) స్వాధీనపరచుకుంది. ఇది 1338 ఫసల్ (సంవత్సరం) వరకు నిర్వహించబడింది;

(xi) 1338 ఫసలి (సంవత్సరం) ఫర్మాన్ (రాజపత్రం) తర్వాత అన్నీ ఆస్తులు ఖుర్షీద్ జాఎస్టేట్ కు చెందిన ఆస్తులుగా ప్రకటించబడ్డాయి .

(xii) పాయిగాను రద్దు చేసేవరకు ఆస్తులను ఇంత్ జామీ పాయిగా కమిటీ నిర్వహించింది;

(xiii) పి.7(ఏ) ఎగ్జిబిట్ భూములు మరియు మక్ తజాత్ లకు సంబంధించినది;

(xiv) అవి హస్మత్ పేట్, హఫీజ్ పేట్, హైదర్ నగర్ మొదలైనవి;

(xv) ఎగ్జిబిట్ లు పి .2(ఏ), పి .3(ఏ), పి .4(ఏ) మరియు పి .7(ఏ) పత్రాలన్నీ సెంట్రల్ రికార్డ్స్కార్యాలయంనుండి పొందిన ఆదాయ వ్యయల ప్రకటనల కాపీలు ;

(xvi) ఎగ్జిబిట్ లు డి .1(6) మరియు డి .1(29) కింద ఖుర్షీద్ జా కు చెందిన ఆస్తులు బహుమతిగాఇవ్వబడ్డాయి మరియు విభజించబడ్డాయి అనే 1వ ప్రతివాది క్లెయిము ఆమోదించబడదు;

(xvii) ఖుర్షీద్ జా విడిచిపెట్టి వెళ్ళిన ఆస్తి ఎన్నడూ విభజించబడలేదని , వారు క్రమాగత అమీర్పాయిగా అధీనంలో కొనసాగారు;

(xviii) పాయిగాల రద్దువరకు, ఈ ఆస్తులను అమీర్ పాయిగాల కమిటీ నిర్వహించింది;

(xix) జాగీర్ల రద్దుకు ముందు కొంత కాలంవరకు ఖుర్షీద్ జా యొక్క ఎస్టేట్ ను ప్రత్యేక కోర్ట్ ఆఫ్వార్ట్స్ (మైనర్ల వివాదాల కోర్ట్) కింద ఉంచారు;

(xx) ఎగ్జిబిట్ డి.1(3) తేదీ 25-4-1950 కింద ఎస్టేట్ ను ఒక ఫర్మాన్ (రాజపత్రం) కింద విడుదల చేయాలని ఆదేశించినప్పటికీ ఖుర్షీద్ జాపాయిగా ముఖ్యమంత్రి ఆదేశాలమేరకు ఎస్టేట్ పర్యవేక్షణ కొనసాగింది;

(xxi) కేవలం ప్రభుత్వం ఎస్టేట్ ను హిమాయత్ నవాజ్ జంగ్ ను ,అమీర్ పాయిగా గా అతనికున్నహక్కును గుర్తించి, అతను ప్రత్యేక యజమానిగా పరిగణించబడదు; మరియు

(xxii) 1వ ప్రతివాది బహుశా ఖుర్షీద్ జా యొక్క వారసత్వ క్రమంలో వచ్చే ఏ ఇతర ప్రతివాదికివ్యతిరేకంగా దావా పత్రం (ప్లేయింటు) షెడ్యూల్ iv యొక్క ఐటం నంబర్ 1 టైటిల్ నుఏర్పాటు చేయలేరు.;

148. ముందరి పేరాలో వాదాంశాలు నంబర్లు 8(ఏ) మరియు 8 (బి), 9, 11, 12 మరియు 20 లతో కలిపి వాదాంశాలు నంబర్లు 7(ఏ) మరియు 7 (బి) కింద ట్రయల్ జడ్జి నమోదు చేసిన అన్నీ నిర్ణయాలను మేము క్లుప్తీకరించాము . వాస్తవానికి, వాదాంశాలు 7(ఏ) మరియు 7(బి) లకు సంబంధించిన విచారణ 28-6-1963 తేదీనాటి తీర్పు ధృవీకరించిన ప్రతి (ఛాయా ముద్రితం ) లోని లోపలి పేజీ నంబరు 198వ పేజీలో మొదలై లోపలి పేజీ నంబరు 224 వరకు కొనసాగుతుంది;**మొత్తం ఈ 27 పేజీలలో,'మాతృక' అన్న పదం కేవలం బహుశా ఒకటో పేజీలో అనగా 212వ** పేజీలో మాత్రమే కనిపిస్తుంది , అది కూడా జాఫర్ జంగ్ మరియు ఇమామ్ జంగ్ మధ్య మాతృక ఎన్నడూ విభజించబడలేదంటూ సాక్షులలో ఒకరు వాంగ్మూలంలో పేర్కొన్న ప్రకారం;

149. **మరో విధంగా చెప్పాలంటే, ఖుర్షీద్ జా విడిచిపెట్టి వెళ్ళిన ఆస్తులు మాతృక ఆస్తులని ట్రయల్ జడ్జి 28-6-1963 తేదీనాటి తీర్పులో ఎక్కడా నమోదు చేయలేదు. అందువల్ల ఆ విధమైన నిర్ధారణ ఉన్నట్లుగా మరియు ఆ నిర్ణయం అంతిమమని మరియు వివాదాస్పద తీర్పు ఆ విధమైన నిర్ణయానికి విరుద్ధమని నివేదించిన వాదన పూర్తి పొరపాటుతో కూడుకున్నది**

150. **ఖుర్షీద్ జా విడిచిపెట్టి వెళ్ళిన ఆస్తులు మాతృక ఆస్తులని ప్రస్తావించడానికి అప్పీలుదారులు 28-6-1963 తేదీనాటి తీర్పులోని భాగాలను ఆధారంగా చేసుకున్నారు . అయితే ఇవన్నీ వాదాంశాలు నంబర్లు 7(ఏ) మరియు 7(బి) కింద నమోదు చేయబడినవి కావు** . అవి మీర్జాయర్ జంగ్ కమిటీ నివేదిక కు సంబంధించి , జీవించి ఉన్న చట్టబద్ధమైన వారసులను ఎవరు ఏర్పాటు చేశారనే ప్రత్యేక సూచనతో వాదాంశం నంబరు 6(బి) కింద నమోదు చేయబడిన లిఖిత పూర్వక కథనంలోని భాగం లేదా నమోదు చేయబడిన నిర్ణయాలలోని భాగం . అందువల్ల, ఆస్తి మాతృక ఆస్తి

అని పేర్కొనడానికి 28-6-1963 తేదీ నాటి తీర్పులోని కొన్ని భాగాలను అప్పీలుదారులు ఆధారంగా చేసుకోవటం పొరపాటు.

151. దావా ఆస్తులు మాతృక ఆస్తులుగా క్లెయిమ్ చేయడానికి అప్పీలుదారులు ఈ కింది వాటిని కూడా ఆధారంగా చేసుకున్నారు;

★ 3.12.1877 తేదీనాటి సనద్ (ప్రమాణ పత్రం)
★ ఇనాం దర్యాప్తు ఆదేశిస్తూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం జారీ చేసిన జి .వో. నంబరు 1106 తేదీ. 6-6-1959.
★ నజీమ్ అతియత్ కోర్టు మొదట్లో 11-9-1959 తేదీన మరియు తరువాత 30-10-1968 తేదీన జారీ చేసిన ఉత్తర్వులు; మరియు;
★ 14-2-1983 తేదీన కమీషనర్ జారీ చేసిన ముస్తఖబ్

152. కానీ ఖుర్షీద్ జా విడిచిపెట్టి వెళ్ళిన ఆస్తులు మాతృక ఆస్తులు అనే వాదనకు మద్దతుగా అప్పీలుదారులు ఈ పత్రాలను ఎలా ఆధారంగా చేసుకున్నారో మాకు తెలియటంలేదు . ఒకసారి కాలక్రమానుసార సంఘటనలను గనక చూసినట్లయితే , అప్పీలుదారులు ఆధారంగా చేసుకున్నా సనద్ (ప్రమాణ పత్రం) కేవలం ఈ కింది విధంగా తెలియజేస్తోంది:-

"హఫీజ్ పేట్ లోని నజ్రా (సాగుబడి నేల) మరియు హైదర్ నగర్ లోని మజ్రా (సాగుబడి నేల), పాత సరిహద్దుల ప్రకారం , సదరు పరగణా సర్కాలోని శివారు (సరిహద్దులు) గ్రామం మియాపూర్ మరియు సదరు నహసిల్ తో యస్బా యొక్క లాండ్ రెవెన్యూ అసెస్మెంటు ఒక వెయ్యి నూట ముప్పై నాలుగు రూపాయల పది అణాలు , పరగణాలోని అమీర్ ఖంగుడ గ్రామ శివారుకు చెందిన మజ్నా తిమ్మాయి పల్లెకి బదులుగా ఇవ్వబడిందని చెప్పబడింది ."ఖల్సా" లో చేర్చబడిన ఇబ్రహీంపట్నం అనగా ప్రభుత్వ భూములు మరియు రైల్వే రోడ్డు కింద ఉన్న ఖుర్షీద్ నగర్ భూమి , రెండు ఖుర్షద్ జా కు చెందినవి (అనగా అతని జార్ ఖరీద్ అనగా , కొనుగోలు చేసిన భూములు ) మరియు 'ఖరీజ్ 'జమా' అనగా ప్రభుత్వ అభ్యర్థననుండి మినహాయించబడింది .అందువల్ల 1286 ఫస్లీ (సంవత్సరం) ప్రారంభంనుండి 'ఇనామ్ ఆల్తమ్ ఘా ' మరియు ఖరీజ్ 'జామా' ( అనగా ప్రభుత్వ డిమాండ్ నుండి మినహాయించబడింది) చెప్పి సదరు బహదూర్ పేరుమీద అనగా ఖుర్షీద్ జా బహదూర్ మరియు అతని వంశీయులు ఇంకా వారసుడు , అనగా అస్సామీ కండిషన్ లేకుండా అనగా ప్రత్యేకంగా ఎవరి పేరు చెప్పకుండా 'చౌత్' వగైరా వస్తువుల సడలింపుతోపాటుగా . మేరు, చెప్పిన బహదూర్ అనగా నాయబ్ ఒప్పందం ద్వారా , అనగా డిప్యూటీ ఖుర్షీద్ జా బహదూర్ , సకాలంలో మరియు సీజన్లో

రెవెన్యూ అసెస్ మెంట్ బకాయి మొత్తాన్ని చెల్లించడం కొనసాగించాలి . ఈ విషయంలో దీనిని కఠినమైన ఉత్తర్వు అనగా 'తకీద్' గా పరిగణించి పైన పేర్కొన్న విధంగా చర్య తీసుకోవాలి."

153. ప్రభుత్వ భూములు మరియు ఖుర్షీద్ నగర్ భూములు రైల్వే రోడ్డు కోసం స్వాధీనం చేసుకున్నట్లు మరియు ఆ విధంగా స్వాధీనపరచుకున్న భూమి ఖుర్షీద్ జా కొనుగోలు చేసిన భూమి అని మాత్రమే సనద్ (ప్రమాణ పత్రం) లో పేర్కొనబడినవి. ఈవిధమైన వివరణ కారణంగా, ఆ భూమిని మాతృక అని భావించవలసివస్తే, ఖుర్షీద్ జా మరణం తరువాత ఈ భూములు కూడా పైగా కమిటీ అధీనంలోకి ఎలా వెళ్లాయో మాకు అర్థం కాని విషయం . ఏది ఏమైనా ఇవి విభజన దావాలో కోర్టు నిర్ణయించలేని ప్రశ్నలు.

154. 30-10-1968 తేదీ నాటి నజీమ్ అతియత్ ఉత్తరువు మరియు 14-2-1983 తేదీన కమిషనర్ జారీ చేసిన ముంతఖబ్ లను సి.యస్.నం. 14/1958లో ట్రయల్ జడ్జి ముందు దాఖలు పరచలేదు, ఈ పత్రాలు 28-6-1963 తేదీనాటి తీర్పు మరియు ప్రారంభ (ప్రీమిలినరీ) డిక్రీ తరువాత ఉనికిలోకి రావడం మూలాన.

155. అప్పీలుదారుల దావా మొత్తం ప్రారంభ(ప్రిలిమినరీ) డిక్రీ ప్రకారం ఈ ఆస్తులన్నీ మాతృక ఆస్తులన్న అంశంమీద ఆధారపడిందన్న విషయం గమనార్హం. అయితే ఇదేవిషయం ట్రయల్ జడ్జి తన 28-6-1963 తేదీ నాటి 27 పేజీల తీర్పులోని వాదాంశం నంబర్లు 7(ఎ) మరియు 7(బి)లలో నమోదు చేయబడిన నిర్ణయాలలో ధృవీకరించబడలేదు.

156. నజీమ్ అతియత్ ఉత్తరువుకు అనుబంధం 'ఎఫ్' ప్రకారం సూచనప్రకటనలోసీరియల్ నంబర్లు 380 మరియు 381 వద్ద చేర్చబడిన హఫీజ్ పేట్ మరియు హైదర్ నగర్ లోని భూములు ఇనామ్-అల్-తమ్ గా నజీమ్ అతియత్ కోర్టు నమోదు చేసిన నిర్ణయం నుండి చాలా అభ్యర్థించే ప్రయత్నం చేశారు. నజీమ్ అతియత్ ఉత్తర్వుకు జతపరచిన అనుబంధం ఇనామ్-అల్-తమ్ గా అంటే ఏమిటో వివరిస్తోంది. అది ఈ కింది విధంగా ఉంది:

"1. సీరియల్ నంబరు.380మరియు 381వద్దనున్న గ్రామాలు 1296హెచ్ యొక్క "కైఫియత్-ఐ-జాగీర్దారన్" ప్రకారం ఖుర్షీద్ జా బహదూర్ పేరిట ఈనాయమం -ఇనామ్-అల్ తమ్ గా ధృవీకరించబడ్డాయి.

"తమ్ గా " అనే పదానికి అర్థం "రాయల్ ఛార్టర్ ". జాగీర్దార్లకు లేదా మరెవరికైనా జాగీర్ లేదా ఈనామ్ మంజూరు చేయడానికి ఉపయోగించే పత్రాలలో , జాగీర్/ఈనామ్/గ్రాంట్

గురించిన సమాచారం యొక్క ప్రాధమిక సూచిక ఉండేది , దాని దశను వివరించడానికి ,
"జాగీర్ తరహా / ఈనామ్ / గ్రాంట్" అని గుర్తు వేయబడింది. నవాబ్ ఖుర్షీద్ జా బహదూర్ కు మంజూరు చేయబడిన జాగీర్ "ఇనామ్-అల్-తమ్ గా " గా అతను చేసిన సేవలకు గుర్తింపుగా లేదా అతని వ్యక్తిగత ఆస్తినుండి ఎదైనా నిర్దిష్ట ఉద్దేశంతో బహుశా రహదారి / రైల్వే లైన్ లేదా ప్రజా సౌకర్యం వగైరాల నిమిత్తం ప్రభుత్వం సేకరించిన ఏదైనా జాగీరు / భూమి లేదా భూభాగం. "

157. మేము మరోచోట చెప్పినట్లుగా , నజీమ్ అతీయత్ ఉత్తరువు ట్రయల్ జడ్జి ముందు లేదు. అది ఇనామ్-అల్-తమ్ ఘూ అని ట్రయల్ జడ్జి నమోదు చేయలేదు. ఎట్లైనా అది విభజన దావా మాత్రమే.

158. ఇది ఇనామ్-అల్-తమ్ ఘూ అని మనం భావించినప్పటికి , హైదరాబాద్ ఈనామ్ ల నిర్మూలన చట్టం , 1955 (చట్టం నంబరు VIII, 1955)(సంక్షిప్తంగా "చట్టం, 1955) వచ్చిన తరువాత ఇది రద్దు చేయబడిందా అన్నప్రశ్న ఉత్పన్నమవుతుంది. **ఈ చట్టం సెక్షన్ 2 (1) (సి) కింద " ఈనామ్ " అనే పదం నిజాం లేదా ఏ జాగీర్దార్ , సంస్థాన్ హక్కుదారో లేదా ఇతర సమర్థ మంజూరుదారో అందించిన బహుమతి లేదా మంజూరు క్రింద ఉన్న భూమిని సూచిస్తుంది.** అందువల్ల, కనీసం నజీమ్ అతియత్ మరియు ముంతఖాబ్ యొక్క ఉత్తరువు ప్రారంభ (ప్రీలిమినరీ) డిక్రీకి ముందే ఉనికిలోకి వచ్చి , వాటిని దావాలో ఎగ్జిబిట్లుగా సమర్పించి ఉంటే , ట్రయల్ జడ్జ్ కి ఇనామ్-అత్-తమ్ పైన చట్టం , 1955 చూపే ప్రభావాన్ని తెలుసుకునే ఆలోచన చేయడానికి అవకాశం ఉండేది.

159. ప్రతి ఒక్కరు హైదరాబాద్ జాగీర్ రద్దు నిబంధనలు , 1948 పై మాత్రమే దృష్టి సారించినందున, జాగీర్ల వ్యక్తిగత ఆస్తులను సెక్షన్ 18 కింద ఇవ్వబడిన మినహాయింపు చట్టం 1955 ప్రభావితం గావించడాన్ని ఎవరూ పరిశీలించలేదన్న వాదన ప్రస్తావించబడింది. జాగీర్ రద్దు నిబంధనల ప్రకారం సంబంధిత ఆస్తిని వేరుపరచేమారణాయుధం నుండి తపించుకున్నప్పటికీ, చట్టం 1955 ప్రకారం దాని విధిని అదే ఎదుదుర్కోంటుంది.

160. అందువల్ల, వాదాంశం నంబర్లు ( ii) మరియు ( iii) పై ఏకసభ్య ధర్మాసనం(సింగిల్ జడ్జి) అలాగే ద్విసభ్యధర్మాసనం (ఆక్షేపిత తీర్పులో) ఆస్తులు మాతృక ఆస్తులుగా నిరూపించబడలేదని తీర్పునీయడం సరియైదేనని మేము నిర్ధారిస్తున్నాము. నజీమ్ అతియత్ ఉత్తరువు యొక్క ప్రభావాన్ని ట్రయల్ జడ్జి పరిశీలించలేదు. ఏదేమైనా , చట్టం 1955 మరియు వ్యవసాయ భూసంస్కరణలు

మరియు పట్టణ భూపరిమితికి సంబంధించిన వివిధ తదుపరి చట్టాలను దృష్టిలో ఉంచుకుని , విభజన దావా లో కాకుండ స్వతంత్రంగా ఇటువంటి పరిశీలన చేయవలసివచ్చింది.

## వాదాంశం నంబరు. (V):

క్లెయిమ్ పిటిషనర్ల క్లైములు నిరూపించబడ్డాయా?

161. అప్పీలుదారుల తరపున విద్యావంతులైన సీనియర్ న్యాయవాది శ్రీ గోపాల్ శంకరనారాయణన్ వాదనలు వినిపిస్తూ హైదరాబాద్ లోని సర్వే నంబరు 172లోని భూభాగాలకు టైటిల్ ను ఎలాపొందగలిగారో చూపించడానికి ఒక్క కాగిత ంము ముక్క కూడ సమర్పించలేకపోయారని విన్నవించారు.

162. అయితే ఆ వాదన పూర్తి సరైనదిగా అనిపించడంలేదు. వివేకవంతులైన సింగల్ జడ్జి 26-10-2004వ తేదీ ఉత్తరువులోని 58వ పేరాలో పేర్కొన్న ద్విసభ్య దర్మాసనం ఆక్షేపిత తీర్పులోని కొంత భాగం ఈ క్లెయిమ్పిటీషనర్లు తమ పూర్వ హక్కుదారులకు అనుకూలంగా మంజూరైన అసలు లేదా సర్టిఫైడ్ పట్టాల కాపీలను దాఖలు చెసినట్లుగా పేర్కొంటో ంది. ఇతర విధంగా బొడ్డువీరస్వామి ఇంకా ఇతరులకు పట్టా మంజూరయి ందా అనేదానిపై వివేకవంతులైన సింగల్ జడ్జి వాదాంశం నంబర్ 4 గురించి పేరా 59 నుండి పేరా 61 వరకు పరిశీలించారు. క్లైముదారులు ఇతరవిధ ంగా ప్రతికూల స్వాదీనం ద్వారా నిర్దుష్టమైన హక్కును పరిపూర్ణం చేశారా అనేదానికి సంబందించి ఆయన అదనపు వాదాంశం నంబరు 2 ను కూడా పరిశీలించారు. బొడ్డు వీరాస్వామి మరియు ఇతరులకు 1947 సంవత్సరం లో పట్టాలు మంజూరు చేయబడ్డాయ ని , ఈ పత్రాలు 30 సంవత్సరాల కంటే పాతవి కాబట్టి సాక్ష్యాధారాల చట్టం , 1872 లోని సెక్షన్ 90 దృష్ట్యా ఈ పత్రాలకు తదుపరి రుజువులు అవసరం లేదని వివేకవంతులైన సింగల్ జడ్జ్ నమోదు చేసారు. సేత్వార్ , ఫైసత్ పట్టీ , జామాబందీ, పన్నురసీదులు మరియు వివిధ అదికారుల ముందు ప్రొసీడింగులు ఉన్నాయని కూడా వివేకవంతులైన సింగల్ జడ్జ్ నమోదు చేశారు. చివరికి వివేకవంతులైన సింగిల్ జడ్జి తన తీర్పులోని 61 వ పేరాలో , క్లైముదారుల ఆధారంగా చేసుకున్న పత్రాలు లోపభూయిష్టంగా ఉన్నట్లు తేలిసినప్పటికీ , క్లెయిముదారూల స్వాదీనత ప్రస్తుతఅప్పీలుదారులకు ప్రతికూలంగా మారిందంటూ ముగించారు.

163. సదరు నిర్ణయాన్ని ఆక్షేసపిస్తూ అప్పీలుదారుల తరపు విద్యావ ంతులైన సీనియర్ న్యాయవాది శ్రీ గోపాల్ శంకర నారాయణన్ వాదనలు వినిపిస్తూ అసలు పత్రాన్ని సమర్పించినప్పుడు మరియు అది

సముచిత స్వాధీనంలోనుండి వచ్చినట్టుగా నిరూపితమైనప్పుడు మాత్రమే సెక్షన్ 90 కింద అభిప్రాయం వర్తిస్తుందని వెల్లడించారు.

164.కానీ సెక్షన్ 90 కింద ఉన్న వివరణ అధీనంలో వుంచుకోవడానికి న్యాయసమతమైన మూలం ఉందని నిరూపించబడినా లేదా నిర్ధిష్ట కేసు పరిస్థితులు అటువ ంటి మూలాన్ని సంభావ్య దిశగా మార్చినట్లయితే అది సముచితం కాదని స్పష్టీకరిసోంది.

165. ఏదైమైనా, వివేకవంతులైన జడ్జి టైటిల్ దావాతో వ్యవహరించడం లేదు. క్లెయిమ్ పిటిషనర్లు టైటిల్ యొక్క క్రమాగత దశలు నిరూపించడానికి పత్రాలను సమర్పించలేకపోయారని భావించి వారు అంగీకార సూచకంగానే స్వాధీనంలో ఉన్నారని మరియు జిల్లా కోర్టు , రంగారెడ్డి జిల్లా వారిని తొలిగించాల్సిందిగా కోరింది.

166. ఆస్తులు శాసనరీత్యా వారసులు వారసత్యం ద్వారా పొందదగిన మాతృక ఆస్తులు అన్న అప్పీలు దారుల పూర్తి క్లెయిమ్ విఫలమైనప్పుడు , ఆ ఆస్తి మాతృక ఆస్తి అనే అభ్యర్ధనతో కూడిన మద్దతు మీద డిక్రిని అమలు చేసే విషయం తలెత్తదు.

167. క్లెయిమ్ దారులకు పట్టాదారు హోదాను సమకూర్చడానికి హైదరాబాద్ ల్యాండ్ రెవెన్యూ యాక్ట్ 1317 ఫస్లీ ( 1907 ఎ. డి) (అన్నోడొమిని) లోని సెక్షన్ 86, సబ్-సెక్షన్లు (2) మరియు (3) పైన హైకోర్టు తప్పుగా ఆధారపడిందని అప్పీలుదారుల తరపు విద్యావంతులైన సీనియర్ న్యాయవాది వాదనలు వినిపిస్తూ సెక్షన్ 86 లోని సబ్-సెక్షన్లు ( 2) మరియు (3) లను ఎ.పి అడాప్టే షన్ ఆర్డర్ , 1957 లో విస్మరించబడ్డాయని సూచించారు.

168. కానీ పైన పేర్కొనబడిన వాదన అప్పీలుదారుల అభిప్రాయన్ని ప్రకటించదు. ఇది మాతృక ఆస్తి అని అప్పీలుదారుల క్లెయిమ్ విఫలమైన క్షణమే అప్పీలుదారులు ఆస్తిపైన తమ హక్కును కోల్పోతారు. అయితే వారు తమ హక్కుమూల క్లెయిమ్ ప్రతిపాదన విజయవంతంగా నిరూపించిన తర్వతేభారం క్లైముదారుల వైపు మరులుతుంది.

169. క్లెయిమ్ పిటిషనర్లు వాదించినట్టుగా సర్వే నంబర్ 172 లోని భూమిని 1978-79 సంవత్సరంలో ఉప విభాగాలుగా విభజించి 24/25 భాగాలుగా చేయడం సాధ్యపడలేదని చూపించడానికి సర్వే మరియు ల్యాండ్ రికార్డు డిపార్ట్మెంటు దృవీకరించిన హైదర్ నగర్ అసలు మ్యాప్ ను మా ముందుంచాలని అభ్యర్ది ంచారు. అయితే ఇటీవల సంపాదించిన ఈ మ్యాప్ సింగల్ జడ్జి లేదా

ద్విసభ్య ధర్మాసనం ముందు లేదు. అందువల్ల ఆక్షేపిత తీర్పు కచ్చితాన్ని పరీక్షించడానికి మేము దానిని పరిశీలించలేము.

170. ఇదిగాక, 1978 సంవత్సరంలో సర్వే నంబరు 172 ను ఉపవిభాగాలుగా విభజించి 24/25 భాగాలుగా చేయడం సాధ్యం కాదనే వాదన కూడా స్వయం-నైరాశ o టైటిల్ కు సంబంధించిన క్లెయిము ఏర్పాటు నిమిత్తం కొంతమంది అప్పీలుదారులు మరియు వారి పూర్వీకులు రిసీవరు-సహితమైన-కమిషనరు నివేదికపైన మరియు దరఖాస్తు నంబర్ 139/1971లో 31-1-1976తేదీన ట్రయల్ జడ్జి వెలువరించిన ఉత్తరువు పైన ఆధారపడ్డారు. ఈ పత్రం కింద ప్రతివాది నంబర్లు 50, 51 మరియు 52 ఇంకా ప్రతివాది నంబర్ 116 ఉపవిభాగాలుగా విభజించిన సర్వే నంబర్ 172 లో భూమిలోని కొన్ని భాగాలకు టైటిల్ ను క్లెయిమ్ చేశారు. సైరస్/గోల్డ్ స్టోన్ /ట్రినిటీ దరఖాస్తు నంబరు 139/1971 లోని ఉత్తరువుపై ఆధారపడలేదన్నది వాస్తవం. వారు ప్రతివాది నంబర్లు 157 మరియు 206 నుండి టైటిల్ ను క్లెయిమ్ చేస్తారు, కాని వారి క్లెయిమ్ ను రిసీవరు-సహితమైన కమీషనరు రూపొందించిన విభజన పథక ంలో మాత్రమే గుర్తించబడుతుంది. ఇది సెక్షన్ 54 వ్యవహారస్మృతి (సీ.పీ.సీ) ప్రకారం కలెక్టరు ఆదేశాలమేరకు రెవెన్యూ డివిజినల్ ఆఫీసరు-సహితమైన-కమిషనరు సమర్పించిన పథకం ఆధారంగా రూపొంది ంచబడినది. ప్రతివాది న ంబర్లు 51 మరియు 52 1వ ప్రతివాది యొక్క శాసనరీత్యా వారసులు. అప్పీలుదారులైన సైరస్/గోల్డ్ స్టోన్/ట్రినిటీ కి ఎలాంటి క్లెయిమ్ లు ఉండక పోవచ్చు.అయితే హిజ్ ఎగ్జాల్టెడ్ హైనెస్ (హెచ్ ఇహెచ్) నిజాం 80% అవిభక్త వాటాలను కొనుగోలు చేసినందున, ఆయన ప్రతివాది నంబరు 156 గా చేర్చబడ్డారు. అందువల్ల, అప్పీలుదారుల పూర్వీకులు ప్రశస్త ఉప-విభాగాల పైన ఆధారపడ్డారని స్పష్టమవుతోంది, కాని అప్పీలుదారులు దానిని అంగీకరించలేదు. ఆవిదంగా, అంగీకరించందుకు (యాప్రొ బేటింగ్) మరియు అంగీకరించకపోయినందుకు (రిప్రొబేటీంగ్) అప్పీలుదారులు దోషులయ్యారు.

171. క్లెయిమ్ పిటిషనర్ల ఫైసల్ పట్టీ 1978 లోనే నమోదుఅయ్యిందని అప్పీలుదారుల పూర్వీకులకు తెలుసు. రిసీవరు 9-4-1980 తేదీన కలెక్టరుకు రాసిన లేఖను బట్టి ఈ విషయం రిసివరు కు తెలుసుననే సంగతి అవగతమవుతోంది. అయినప్పటికీ సర్వే నంబరు 172 లోని సదరు భూమి స్వాధీనతను ప్రతివాది నంబర్లు.157 మరియు 206లకు అప్పగించవచ్చునని రిసివరు కోర్టుకు వివరించారు. ఈ విషయంలో రిసీవరు-సహితమైన-కమిషనరు నివేదిక మరియు ఈ తీర్పులో తెలిపిన వాస్తవాల దృష్ట్యా రిసీవరే స్వయంగా తన 9-4-1980 తేదీ లేఖలో ఫస్లీపట్టి క్లెయిమ్

పిటిషనర్ల పేరిట ఉందని నమోదు చేసినందున స్వాధీనత అప్పగింతకు కోర్టు వెలువరించిన 20-1-1984 తేదీనాటి ఉత్తరువు దిగ్భ్రాంతి గొలుపుతో ంది. అందు వల్ల క్లెయిమ్ పిటిషనర్ల క్లెయిము ఎలా నిరూపితమైయిందో నన్న ప్రశ్ననుసంధించడానికి అప్పీలుదారులకు సమయం మించిపోయింది. తదనుగుణంగా, ఈ 5వ నంబర్ వాదాంశాన్ని క్లెయిము పిటిషనర్లకు అనుకూలంగా నిర్ధారించడమైనది.

**వాదాంశం నంబరు: (vi):**

తెలంగాణ రాష్ట్రానికి ఏదైనా న్యాయసమ్మతమయిన క్లెయిము ఉందా మరియు కోర్టు గదిలో రాష్ట్ర ప్రభుత్వానికి వరుస ఆటంకాల తర్వాత కూడా అలాంటి క్లెయిము మనుగడ సాగిస్తుందా?

172. ఆక్షేపిత తీర్పులోని 244వ పేరాలో, 1948 కి ముందు వ్యవసాయం చేసిన రైతులకు పట్టాలు మంజూరు చేయబడ్డాయని, అందువల్ల హైదరాబాద్ జాగీర్ నిర్మూలన నిబంధనలు ఉనికిలోకి వచ్చిన తర్వాత భూమి రాష్ట్ర ప్రభుత్య ం అధీనంలో స్థిరపరచబడలేదని హైకోర్టు ఒక నిర్ణయాన్ని నమోదు చేసింది. హైకోర్టు ఇంకా నిర్ణయాలు వెలిబుచ్చుతూ తదుపరి రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ శాఖ ఈ పట్టాలను వాస్తవమైనవిగా అంగీకరించి 1947లో జారీ చేసిన సేత్వా మరియు 1978-79లో జారీ చేసిన ఫస్లీ పట్టీలను అమలుపరచినట్టుగా అభిప్రాయపడింది.

173. పైన పేర్కొన్న తీర్పుననుసరించి హైదరాబాద్ జాగీర్ నిర్మూలన నిబంధనలు ఉనికిలోకి వచ్చిన తర్వాత ఈ భూమి రాష్ట్ర ప్రభుత్వ అధీనంలో స్థిర పరచబడలేదని హైకోర్టుఉత్తరువు 414 (డి) పేరాలో వెల్లడించింది. అటువంటి నిర్ణయం మరియు ముగింపుతో నష్టపోయిన తెలంగాణ రాష్ట్రం,యస్.యల్.పీ (సివిల్) నంబర్లు.2373-2377/2020 కేసులో తమను పార్టీలుగా చేర్చుకోవలసిందిగా అభ్యర్థిస్తూ, ప్రాథమికంగా ఒక ధరఖాస్తూ ఐ.ఏ.నంబరు.75869/2022తో ముందుకు వచ్చింది. కానీ తరువాత, రాష్ట్రం స్వతంత్ర అప్పీలు, యస్.యల్.పీ. (డైరీ) నంబరు.19266/2022 దాఖలు చేసింది. అందువల్ల, దావాలో చేర్చడంకోసం దరఖాస్తు అనవసరం కాబట్టి దాన్ని కొట్టివేయడమైనది.

174. తెలంగాణ రాష్ట్రం దాఖలు చేసిన అప్పీలు విషయానికి వస్తే, హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం ముందు రాష్ట్రం పార్టీ కాదని వివాదాస్పద తీర్పును బట్టి తెలుస్తోంది. అందువల్ల, పైన పేర్కొన్న నిర్ణయాలకు తెలంగాణ రాష్ట్రం కట్టుబడి ఉండాల్సిన అవసరం లేదు. వాస్తవానికి, తెలంగాణ రాష్ట్రం ఆక్షేపిత తీర్పునకు వ్యతిరేకంగా ఎటువంటి అప్పీళ్లు దాఖలు చేయాల్సిన అవసర ం లేదు, అందుకు

కారణం పేరా 414 (డి)లో ప్రకటించిన విషయాన్ని పిటిషనర్లు అప్పీలుదారుల హోదాలో (క్లెయిమ్)పిటిషనర్ల క్లెయిముకుసంబంధించిన నిర్ణయంగా భావించాలి.

175. తెలంగాణా రాష్ట్రం అప్పీళ్ళతో ముందుకు వచ్చినందున, అప్పీలుదారులు (డిక్రీదారులు) అలాగే క్లెయిము పిటిషనర్లు కనీసం తోలి మూడు రౌండ్లలో రాష్ట్రం దాని క్లెయిమును కోల్పోయిందన్న కారణంగారాష్ట్రాన్ని ఆక్షేపించే ప్రయత్నం చేశారు. అందువల్ల మళ్ళీ ఉనికిలోకి వచ్చే ందుకు వారికి మరో అవకాశం ఇవ్వలేము. ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీని సవరించాలని, 35-38 ఐటమ్ న ంబర్లు మరియు దావాపత్రం (ప్లేయింటు) షెడ్యూలు IV ను తొలగించాలని ఇంతకుమునుపు 1982లో రాష్ట్రం ఒక ధరఖాస్తు ప్రవేశపెట్టిందని సూచించబడింది, అయితే దానిని హైకోర్టు 18-12-1982 తేదీనాటి ఉత్తరువు ద్వారా రాష్ట్రం దాఖలు చేసిన అప్పీలు, ఓయస్ఏ నంబర్ 1/1995 24-12-1999 తేదీన కొట్టివేయబడి ంది. దానిని వ్యతిరేకిస్తూ దాఖలైన స్పెషల్ లీవ్ పిటిషన్ను ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీకి వ్యతిరేక ంగా క్రమబద్ధ అప్పీలు దాఖలు చేసుకునే స్వేచ్ఛతో 5-5-2000 తేదీన ఉపసంహరించబడింది. కానీ ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీకి వ్యతిరేకంగా 2000 వ సంవత్సరంలో దాఖలైన అప్పీలు 38 సంవత్సరాల జాప్యం కారణంగా కొట్టివేయబడింది. సదరు ఉత్తర్వును ఈ కోర్టు దృఢపరిచింది. అందువల్ల, రాష్ట్ర దావా భవితవ్యాన్ని కనీసం ఇప్పటికైనా మూసివేయాలని వాదనలు వినిపించారు.

176. అయితే ఒక నిర్దిష్ట పరిస్థితిలో ఒక వ్యక్తికి ఏది ఆమోదయోగ్య ంగా ఉంటుందో అదే పరిస్థితిలో ఉన్న మరొక వ్యక్తికి అది ఆమోదయోగ్య ంగాఉండాలన్న విషయం మనం గుర్తుంచుకోవాలి. విభజన దావాలో, ఆస్తికి సంబంధించిన టైటిల్ విభజనను క్లెయిము చేసే పార్టీలు (క్వా) అపరిచితులకు అనుకూలంగా నిర్ణయించలేకపోతే, అదేరకమైన తర్కం క్లెయిమ్ పిటిషనర్లకు (క్వా) రాష్ట్ర ప్రభుత్వానికి కూడా వర్తిస్తుంది. రాష్ట్రం తరపు విద్యావంతులైన సీనియర్ న్యాయవాది శ్రీసి.ఎస్. వైద్యనాథన్ సరియైన దిశలో వాదించినట్టుగా, ఈ విషయానికి సంబంధించి పెక్కు సమస్యలు పరిష్కరించాల్సిఉంది. ఇప్పటివరకైతే 1955 చట్ట ప్రభావం పరిశీలించాల్సిన సందర్భమైతే కోర్టుకు రాలేదు. క్లెయిమ్ పిటిషనర్లు సర్వే నంబరు.172లో కొంత భూభాగానికి టైటిల్ ను కలిగియున్నారని భావించినప్పటికీ హైదర్ నగర్ (మొత్తం 196.20 ఎకరాలలో కొంచెం ఇంచుమించుగా 11 ఎకరాలు), డిక్రీగ్రహీతలు గనక తప్పితే, మిగిలిన భూభాగానికి ఎవరు టైటిల్ కలిగి ఉంటారనే విషయం ఇప్పటికీ మిగిలిపోయే ఉంటుంది. జాగీర్ నిర్మూలన నిబంధనల కారణంగా అప్పీలుదారులకు మిగులు భూములపై టైటిల్ అనేది లేకపోయినట్లయితే మరియు 1948 సంవత్సరానికి ముందు పట్టాలు మంజూరు చేసిన

కారణంగా క్లెయిమ్ పిటిషనర్లు ఒక భూభాగానికి మాత్రమే టైటిల్ కలిగి ఉంటే, మిగిలిన మేర భూమికి చెందినవారు ఎవరైనా ఉండిఉండాలి. భూమి మరొకరికి చెందినదిగా భావించినట్లయితే గనక వ్యవసాయ భూసంస్కరణలు మరియు పట్టణ భూపరిమితి చట్టాల ప్రభావాన్ని ఇంకా పరిశీలించాల్సి ఉంటుంది.

177. అయితే మేము ఇంతకు ముందే చెప్పినట్లుగా, ఈ ప్రొసీడింగులలో భూమి టైటిల్ ను నిర్ణయించడం లేదు. **అందువల్ల, వాదాంశం నంబరు ( vi) పేరా 244 లో నమోదు చేయబడిన నిర్ణయం మరియు అక్షేపిత తీర్పులోని 414 (డి) పేరాలో చేరుకున్న అభిప్రాయానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉండాల్సిన అవసరం లేదు.**

**పార్ట్–v :ఏ క్లెయిమ్ పిటిషనర్లు ఇంప్లీడ్ కోసం ఉన్న దరఖాస్తులను హైకోర్టు కొట్టివేసిందో, ఆక్లెయిమ్పిటిషనర్ల కేసుల మాదిరిగానే ఉన్న వ్యక్తుల అప్పీళ్లు.**

178. ఇతరులెవరో దాఖలు చేసిన క్లెయిమ్ పిటిషనులో మూడవ పక్షం చేరడానికి లేదు మరియు అలాంటి పార్టీలకు ఉన్న ప్రత్యపాయం విడిగా క్లెయిమ్ పిటిషన్లను దాఖలు చేసుకోవడమేనని పేర్కొంటూ ఆక్షేపిత తీర్పులో హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఇంప్లీడ్ కోసం దాఖలైన 24 దరఖాస్తులను కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.

179. ఇంప్లీడ్ కోసం దాఖలైన 24 దరఖాస్తులు వివిధ వర్గాల పరిధిలోకి వస్తాయి, అవి :

(i) హైదర్ నగర్ సర్వే నంబరు 172 లో సైరస్/గోల్డ్ స్టోన్ /ట్రినిటీ కొనుగోలు చేసిన సగం వాటాను సూచించే కొంత భూభాగాన్ని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పుకునేవారు;

(ii) హైదర్ నగర్సర్వేనంబరు.172 లో మిగిలిన భూభాగంలో కొంత భాగాన్ని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పుకునేవారు;

(iii) ఇతర సర్వే నంబర్ లలో భూములను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పుకునేవారు;

(iv) తనఖా గ్రహీతగా చెప్పుకునే అస్సేట్ రికన్ స్ట్రక్షన్ కంపెనీ, మరియు

(v) ఓయస్ఏ నంబరు 59/2004 లోఇంప్లీడ్ కోసం దరఖాస్తు చేసిన వారు.

180. ఇంప్లీడ్ కోసం పైన పేర్కొనబడిన వివిధ వర్గాల ద్వారా దాఖలైన దరఖాస్తులు కొట్టివేయబడ్డాయి, అసెట్ రికన్ స్ట్రక్షన్ కంపెనీ కేసును మాత్రం తీర్పుతదుపరి భాగంలో చర్చించాము.

181. ఇంప్లీడ్ కోసం దాఖలుచేసుకున్న దరఖాస్తులను కొట్టివేయబడిన ఇతర వ్యక్తులకు సంబంధించినంతవరకు, వారు ఆక్షేపిత తీర్పు ద్వారా తమకు తామే ఎందుకు ప్రభావితం కాబడుతున్నామనుకుంటున్నారో మాకు తెలియదు. హైకోర్టు ద్విసభ్యధర్మాసనం ఆక్షేపిత తీర్పులోని 414 (ఇ) పేరాలో, మునుపటి ధర్మాసనం వెలువరించిన 23-6-2006 తేదీ ఉత్తరువు మొత్తాన్ని కోరమ్ నాన్ జూడీస్ (కేసుపై అధికార పరిధి లేని కోర్టు ముందు జరిగిన విచారణ) సూత్రం ఆధారంగా రద్దు చేసినట్లుగా వెల్లడించింది. 414 (ఎఫ్) పేరాలో ,హైదర్ నగర్ గ్రామంలోని భూములకు సంబంధించి (ఎటువంటి నిర్దిష్ట సర్వే నంబరుకు మాత్రమే పరిమితం కాకుండా) మొత్తం ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీని ప్రారంభంనుంచి చెల్లనిది (వాయిడ్ అబ్ ఇనీషియో) గా హైకోర్టు వెల్లడించింది. 414(జి) పేరాలో, దరాఖాస్తు నంబరు 266/1983లో20-1-1984 తేదీ ఉత్తరువు మరియు ధరఖాస్తు నంబరు 994/1985 లో 28-12-1995 తేదీ ఉత్తరువు, క్లెయిము పిటిషనర్లకు వ్యతిరేకంగా మాత్రమే కాకుండా తృతీయ పక్షాలకు వ్యతిరేకంగా కూడా అమలు చేయదగనిదిగా నిర్ణయించడమైనది. 414 (హెచ్) పేరాలో, హైకోర్టు తుది (ఫైనల్) డిక్రీని కూడా నిష్ఫలమైనదిగా ప్రకటించింది. 414( i) పేరాలో, జిల్లా కోర్టు వెలువరించిన ఈపి నంబరు 3/1996లో 29-3-1996 తేదీ ఉత్తరువు మరియు 19-4-1996 తేదీ నాటి బెయిలిఫ్ (కోర్టు అమినా అనబడే వ్యక్తి) నివేదిక క్లెయిము పిటిషనర్లకు వ్యతిరేకంగా మాత్రమే కాకుండా ఏదైనా తృతీయ పక్షానికి వ్యతిరేకంగా కూడా ఉనికిలో లేనిదిగాను వ్యర్థమైనదిగాను నిర్ణయించబడింది. మరోమాటలో చెప్పాలంటే, ఇంప్లీడ్ కోసం దాఖలైన ధరఖాస్తులను కొట్టివేసినప్పటికీ, డిక్రీని అమలు పరచాలని కోరిన వ్యక్తుల ప్రయోజనాలు హైకోర్టు పరిరక్షించింది. ఏ విధంగానైనా ఆటంకవాదులతో సమానంగా క్లెయిమ్ వున్న, ఆక్షేపిత తీర్పును సవాలు చేస్తూ స్వతంత్ర అప్పీళ్లను ధాఖలు చేసినవారు తీర్పుప్రయోజనాలను పొందుతారు. కానీ ఈ తీర్పు ప్రయోజన o (i) సీయస్ నంబరు 14/1958 లోని పార్టీలు మరియు (ii) సీయస్ నంబరు 14/1958 లో డిక్రీలు లేదా డిక్రీల అసైన్ మెంట్ లను క్లెయిమ్ చేసే వారికి కలిగేవిధంగా అమలులోకి రాదు.

## పార్ట్-VI

వివాదాస్పదమైన తీర్పులోని ఒక భాగాన్ని సవాలు చేస్తూ సదరు తీర్పులోని ఒక భాగాన్ని సవాలు చేస్తూ సదరు తీర్పులో ఏ పక్షానికి చెందని పార్టీల అప్పీళ్ళు.

182. దివంగత మీర్జా మజహర్ బేగ్ కుమార్తెలైన సమీన కౌసర్ ఇంకా నలుగురు ఓ యస్ ఏ నంబర్లు 54, 56 , 58 మరియు 59/2004 ల వెలువరించబడిన తీర్పులో (సివిల్ అప్పీళ్ళలోని 1వ పేరా

ప్రకారం) హై కోర్టు డివిజ సభ్య ధర్మాసనం ప్రారంభ (ప్రిలిమినర్) డిక్రీ వంచనలో నిష్ఫలంనరించబడిందని 414(ఎఫ్) పెరాలో ప్రొక్నబడిన భాగాన్ని మాత్రమే సవాలు చేస్తూ వేర్వేరు అప్పీళ్లతో ముందుకు వచ్చారు.

183. అదే విధంగా , దివంగత నవాబ్ గౌశుద్దీన్ @ మహమ్మద్ గౌస్ మొహియుద్దీన్ ఖాన్ భార్య అయిన సాహెబ్ జాదీ హమీదున్నిస్సా బేగమ్ ఓ ఎస్ ఏ నంబర్ 54/2004 లో వెలువడిన తీర్పును సవాలు చేస్తూ ప్రత్యేక అప్పీలుతో ముందుకు వచ్చారు. సివిల్ అప్పీలులోని 1వ పేరాలో గమనించినట్లుగా, ఈ అప్పీలుదారు తీర్పులోని పేరా 44(ఎఫ్) లో పేర్కొన్న భాగాన్ని మాత్రమే సవాలు చేశారు.

184. ఈ అప్పీళ్ళలోని అప్పీలుదారులు హై కోర్టు వెలువరించిన ఆక్షేపిత తీర్పులో పార్టీలు కాదు. దావాలోని 52వ ప్రతివాది నవాబ్ గౌశుద్దీన్ @ మహమ్మద్ గౌస్ మొహియుద్దీన్ ఖాన్ అని , ఆయన భార్య అయిన సాహెబ్ జాదీ హమీదున్నీసా బేగమ్ 58వ ప్రతివాది అని మరియు గౌసుద్దీన్ ఖాన్ 1వ ప్రతివాది కుమారుడని వాదన. హైదర్ నగర్ లోని సర్వే నంబర్ 172లోని గౌసుద్దీన్ ఖాన్ (52వ ప్రతివాది) కు దరఖాస్తు నంబర్ 139/1971 మరియు దరఖాస్తు నంబర్ 185/1973 లలో హై కోర్టు ఉత్తర్వులననుసరించి 62 ఎకరాల 2 గుంటల భూమిని కేటాయించరనేది అప్పీలుదారుల కేసు. అప్పీలుదారుల ప్రకారంగా ప్రభుత్వం 30-10-1968 తేదీ నాటి నాజీమ్ అతియత్ కోర్టు నివేదికను అంగీకరించింది మరియు గౌసుద్దీన్ ఖాన్ మరియు అతని ఇద్దరు సోదరులు హైదర్ నగర్ గ్రామంలోని 2/5 వాటాకు అర్హులుగా ప్రకటిస్తూ ముంతఖాబ్ నంబర్ 4 తేదీ 14-2-1983 ను జారీ చేసింది. ఆ తర్వాత, 19-12-1978 తేదీ నాటి దృధికారణ పత్రం ప్రకారం , గౌసుద్దీన్ ఖాన్ (ప్రతివాది నంబర్ 52) కు 60.00 ఎకరాల విస్తీర్ణం మేర ఉన్న భూమిని మహబూబ్ బేగ్ కు బహుమతిగా ఇచ్చారు. సమీన కౌసర్ మరియు ఇతరులు (నాలుగు అప్పీళ్లలో అప్పీలుదారులు) మహబూబ్ బేగ్ కు మానవరాళ్ళు. వారు మీర్జా మహబూబ్ బేగ్ యొక్క శాసనరీత్యా వారసులైన ఇతరులతో కలిసి హైదర్ నగర్ సర్వే నంబర్ 172లో 60 ఎకరాల విస్తీర్ణం మేర భూమిని వారసత్వంగా పొందినట్లుగా పేర్కొన్నారు. ఆ తర్వాత , వారు మోతమ్ 60 ఎకరాల విస్తీర్ణంలోని భూమిలో 30 ఏకరాలని మెస్సర్స్ జయహో ఎస్టేట్స్ కు విక్రయించారు.

185. క్లుప్తంగా చెప్పాలంటే , నాలుగు అప్పీళ్లలో అప్పీలుదారులైన సమీన కౌసర్ ఇంకా మరో నలుగురు హైదర్ నగర్ లోని సర్వే నెంబర్ 172లో 60 ఎకరాల విస్తీర్ణం మేర ఉన్న భూమి గౌశుద్దీన్ ఖాన్ (ప్రతి వాది నంబర్ 52) తమకు బహుమతిగా ఇచ్చినందుకు వారు సదరు భూమికి టిటిల్ ను

క్లైము చేస్తున్నారు. ఒక అప్పీలులో అప్పీలుదారు అయిన సాహెబ్ జది హమీదున్నీసా బేగమ్ దవలో 58వ ప్రతివాది.ఈ అప్పీలుదారులందరూ , ప్రారంభ (పిలిమినరీ) దేక్రీ వంచనలో నిష్ఫల మొనరించబడిందని అందువల్ల చెల్లనిది అన్న ఆక్షేపిత తీర్పులోని వివాదాస్పద వ్యాధిత వ్యక్తులయ్యారు.

186. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే , ఆక్షేపిత తీర్పులోని సవాలు చేయబడిన పేరా నంబరు.414 (ఎఫ్) నకు మాత్రమే అప్పీళ్ళు పరిమితమయినట్లుగా ఈ వ్యక్తులు దాఖలు చేసిన సివిల్ అప్పీల్లో ని 1వ పేరా స్పష్టంగా పేర్కొంది. అయితే , వాదనల సందర్భంలో , అప్పీలుదారుల తరపు విద్యావంతులైన సీనియర్ న్యాయవాది శ్రీ వి.వి.యస్.రావు కూడా ఆక్షేపిత ఉత్తరువులోని ఫారాలు 414(సి) మరియు 414(డి) లను సవాలు చేశారు. పేరా 414(సి) లో హైదర్ నగర్ గ్రామంలోని భూమి ఖుర్షీద్ జా యొక్క మాతృక ఆస్తిగా నిరూపించడంలో హైకోర్టు ముందున్న అప్పీలుదారులు విఫలమైనట్లుగా హైకోర్టు వివరించింది. పేరా నంబర్ 414(డి)లో, హైదర్ నగర్ గ్రామంలోని భూమి జాగీర్ భూమిగా హైకోర్టు నిర్ధారించింది , కానీ 1948 కన్నా ముందే సేద్యం చేసే రైతులకు పట్టాలను మంజూరు చేసింది , అందువల్ల 1948 కన్నా ముందే భూమికి టైటిల్ సేద్యం చేసే రైతులకు అప్పగించటం జరిగింది.

187. కానీ మేము మరోచోట గమనించినట్లుగా , కొన్ని పరిస్థితుల కారణంగా ప్రారంభ (ప్రిలిమినర్) డిక్రీ వంచనతో నిష్ఫలమొనరించబడిందని హై కోర్టు ఒత్తిడితో చెప్పవలసివచ్చింది. మిక్కిలి హానికరం కానీ విభజన దావా టైటిల్ దావాగా మార్చబడిన విధానం , కేవలం కొన్ని పక్షాల మధ్య కుదిరిన ఒప్పందాల ఆధారంగా పదుల సంఖ్య లోను , వందల సంఖ్యలోను తుది (ఫైనల్) డిక్రీలు వెలువడిన విధానం , డిక్రీలోని భాగాలను తృతీయ పక్షాలకు అప్పగించిన మరియు/లేదా విక్రయించిన విధానం , మ్యూటేషన్ (యజమాని పేరు మార్పు) ప్రభావితం చేయడానికి హైకోర్టు నుండి రెవెన్యూ అధికారులు ఆదేశాలు పొందిన విధానం , తుది (ఫైనల్) డిక్రీ ఆమోదించడానికి ముందే అమలు ప్రొసీడింగుల ద్వారా లేదా ఇతరత్రా స్వాధీనత పొందినట్లుగా క్లయిము చేసిన విధానం, ఇవన్నీ చట్ట ప్రక్రియ దుర్వినియోగం మరియు దురుపయోగం కాబడ్డాయని నిరూపించాయి. నేటి పరిస్థితి ఏమిటంటే , హైదరాబాద్ నగరంలోను మరియు తెలంగాణలోని కొన్ని ప్రాంతాలలో ఏదైనా ఆస్తిని దావా పత్రం (ప్లేయింటు) షెడ్యూలు IVలో చేర్చబడినదని ఆస్తికి ఆనవాలు. దావా పత్రం (ప్లేయింటు) షెడ్యూలు IV లో సర్వే నంబర్లేని గ్రామాలు మరియు సరిహద్దులు లేని గ్రామాలు ఉన్నాయి. నేటికీ దావా షెడ్యూలులో వివరించిన ఆస్తుల భాగాలకు సంబంధించి తుది (ఫైనల్) డిక్రీ

దరఖాస్తులు చాలావరకు పెండింగులో ఉన్నాయి. ఎన్నో ఒప్పందాలు , ఎన్నో తుది ఉత్తరువులు , ఎన్నో అమలు నిర్వహణలు సి యస్ నంబర్ 14/1958లో సంభవించాయి.రాష్ట్రం తరపున విద్యావంతులైన సీనియర్ న్యాయవాది శ్రీ సి.యస్.వైద్యనాథన్ సరియైన దిశలో వాదించినట్లుగా సివిల్ దావా (సియస్)గా ప్రారంభమైనది. వాస్తవంలో సివిల్ అపవాదుగా మారింది. గాలిలో మేడలు కట్టే బదులు, దాని పార్టీలు అసలుకు సి.యస్.నంబర్ 1/1958 నుండి కోటలను నిర్మించాయి.

188. దావా పత్రం (ప్లేయింటు) లోని ఐటం నంబర్లు 35 నుండి 38 మరియు 40 వరకు ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీనుండి తొలగింపుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం దరఖాస్తు సమర్పించడంలో సదరు ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీ అంతిమ స్థాయికి చేరుకున్నట్లైందని విద్యావంతులైన సేనియర్ న్యాయవాది వాదించారు. 18-12-1982 తేదీన ఆ దరఖాస్తు కొట్టివేయబడింది. ఆ ఉత్తరువును సవాలు చేస్తూ దాఖలైన ఓ యస్ ఏ నంబర్ 1/198524-12-1999 తేదీన కొట్టివేయబడింది. రాష్ట్రం స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసినప్పటికీ అది 5-5-2000 తేదీన ఉపసంహరించబడింది , తిరిగి హై కోర్టుకు వెల్లే స్వేచ్ఛ కల్పిస్తూ ఆ విధంగా మంజూరైన స్వేచ్ఛ ఆధారంగా ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీనీ సవాలు చేస్తూ రాష్ట్రం మళ్ళీ అప్పీలు , ఓ యస్ ఏ (యస్ ఆర్) నంబరు.3526/2000 దాఖలు చేసింది. అయితే, దీనిని హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం 7-2-2001 తేదీన కొట్టివేసింది. దానిని సవాలు చేస్తూ దాఖలైన స్పెషల్ లీవ్ పిటిషన్ యెస్ యల్ పి(సి) నంబర్లు 10622-23/2001 ను ఈ కోర్టు 16-7-2001 తేదీన కొట్టివేసింది. అందువల్ల వెంకటరెడ్డి వర్సస్ పేతిరెడ్డి (ఏ ఐ ఆర్ 1963 యస్ సి 992) కేసులో ఈ కోర్టు వెలువరించిన తీర్పు ప్రకారం ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీ అంతిమ స్థాయికి చేరుకున్నందున దాన్ని సవాలు చేయడానికి లేదని విద్యావంతులైన సీనియర్ న్యాయవాది శ్రీ వి.వి.యస్.రావు వాదనలు వినిపించారు. అంతిమ స్థాయికి చేరుకున్న ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీనీ సవాలు చేస్తూ ఎటువంటి అప్పీలు దాఖలు చేయడానికి లేదంటూ నారాయణ శర్మ (పైన పేర్కొనబడినది) కేసులో నిర్ధారించబడిన పరిశీలనను ఈ సందర్భంలో విద్యావంతులైన సీనియర్ న్యాయవాది మా దృష్టికి తీసుకువచ్చారు.

189. కానీ , మేము ఇంతకుముందు చెప్పినట్లుగా , 28-6-1963 తేదీ తీర్పు మరియు ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీ మరియు తరువాత జరిగినవేవీ (ఈ) విభజన దావాలో అనుసరించాల్సిన విధానం; మరియు (ఈ) విభజన దావాలో విచారణ పరిధికి అనుగుణంగా లేవు.

190. సి.యస్.నంబరు.14/1958లో ప్రొసీడింగుల ప్రగతిని జాగ్రత్తగా పరిశీలించినట్లయితే గనక హై కోర్టు దాని నిమిత్తం ఒక ప్రత్యేక నియమావలిని అనుసరిచారని , వ్యవహార స్మృతి (సివిల్ ప్రొసెజర్ కోడ్, 1908) మాత్రం కాదని తెలుస్తుంది.

191. వ్యవహార స్మృతి (సివిల్ ప్రొసెజర్ కోడ్ , 1908) లో ఆర్డర్ xx రూల్ 18 విభజన దావా లో డిక్రీనీ ఆమోదించేటపుడు కోర్టు అనుసరించాల్సిన విధానాన్ని నిర్ధారిస్తుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఆర్డర్ xx రూల్ 18 లో రెండు సబ్ రూల్స్ ఉన్నాయి. మొదటి సబ్ రూల్ ప్రకారం , విభజనకోసం డిక్రీనీ ఆమోదించే కోర్టు , ప్రభుత్వానికి ఆదాయ చెల్లింపునకి అంచనా వేసిన ఆస్తులకు సంబంధించిన డిక్రీ ఉంటే , కలెక్టర్ లేదా ఆయన నియమించే ఏ గెజెటిడ్ సబార్డినెట్ ద్వారా విభజన లేదా ఏర్పాటు చేయాలని ఆదేశించవచ్చు. ఆస్తిపై ఆసక్తి ఉన్న అనేక పార్టీల హక్కులను మొదట ప్రకటించిన తర్వాత ఇది జరగాలి. రెండవ సబ్ రూల్ కింద తదుపరి విచారణ లేకుండా విభజన మరియు వేర్పాటు సులువుగా చేయలేమని కోర్టు భావించినట్లయితే , అనేక పార్టీల హక్కులను ప్రకటిస్తూ ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీనీ ఆమోదిస్తూ మరిన్ని అవసరమైన ఆదేశాలను ఇవ్వవచ్చు, డిక్రీ గనక సబ్ రూల్ (1) పరిధిలోకి రాని ఇతర స్థిరాస్తికి సంబంధించినది అయితే.

192. సి.యస్ నంబర్.14/1958 లో 28-6-1963 తేదీన ఆమోదించిన ప్రారంభ (ప్రిలిమినరీ)డిక్రీ ఆర్డర్ xx రూల్ 18(1)లో సూచించిన వర్గానికి చెందినది కాదన్నది సుస్పష్టం. ఇది ఆర్డర్ xx రూల్ 18(2) లో పేర్కొనబడిన వర్గానికి చెందినది.

193. అలాంటి కేసులలో ఏం చేయాలన్నది నిబంధనావళిలో ఆర్డర్ xxvi రూల్ 13లో సూచించబడింది. సెక్షన్ 54 (మరియు ఆర్డర్ xx రూల్ 18(1) పరిధిలోకి రాని ఏ సందర్భంలోనైనా విభజన కోసం ప్రారంభ (ప్రిలిమినర్) డిక్రీ ఆమోదించబడినట్లయితే , అటువంటి డిక్రీలో ప్రకటించబడిన హక్కుల ప్రకారం విభజన మరియు వేర్పాటు చేయడానికి కోర్టు యుక్తమని భావించే వ్యక్తికి కమిషన్ జారీ చేయాలని ఆర్డర్ 26 రూల్ 13 సూచిస్తుంది. ఆ విధంగా నియమించబడిన కమిషనర్ విచారణ జరిపి ఆస్తిని ఎన్ని వాటాలుగా అయితే అన్నీ వాటాలుగా విభజించి మరియు ఆ విధమైన వాటాలను పార్టీలకు కేటాయించి , ఆర్డర్ xxiv రూల్14(1) ప్రకారం , వాటాల విలువను సమానం చేసే విధంగా చెల్లించాల్సిన మొత్తాలను అవసరమైన చోట మరియు అధికారం చోట ప్రదానం చేయాలి. అప్పుడు కమిషనర్ ఆర్డర్ xxvi, రూల్ 14 , సబ్ రూల్ (2) కింద కోర్టుకు నివేదికను సమర్పించాలి. ఆ నివేదికపై అభ్యంతరాలను దాఖలు చేయడానికి మరియు ఆ తరువాత కమిషనర్ నివేదికలో చేసిన సిఫార్సులను దృఢ పరచడానికి , మార్పులు చేయడానికి లేదా పక్కన

పెట్టడానికి కోర్టులు పార్టీలకు అవకాశం ఇవ్వచ్చు. కోర్టు ఈ విధంగా చేసిన తర్వాత , నిబంధనావళిలోని ఆర్డర్ xxvi రూల్ 14(3) కింద ప్రకారం దేక్రీనీ కోర్టు ఆమోదించాలి.

194. అందువల్ల , నిబంధనావళి సెక్షన్ 54 పరిధిలోకి రాని విభజన మరియు ప్రత్యేక స్వాధీనత విషయంలో, ఆర్డర్ xx రూల్ 18(2) నిబంధనావళి ప్రకారం ప్రారంభ (ప్రిలిమినర్) డిక్రీ మొదట ఆమోదించబడుతుంది, ఆర్డర్ xxvi రూల్ 13 కింద తదుపరి ప్రొసీడింగులో కమిషనర్ నియమించబడతారు మరియు ఆయన నివేదిక ఆధారంగా నిబంధనవళి ఆర్డర్ xxvi రూల్ 14(3) కింద తుది (ఫైనల్) డిక్రీ ఆమోదించబడుతుంది. ఆ తర్వాత , అటువంటి ఆస్తి స్వాధీనత , అది స్థిరాస్తి గనక అయితే నిబంధనావళి ఆర్డర్ xxi రూల్ 35 ప్రకారం ఆ విధమైన తుది డిక్రీనీ అమలు చేయడం ద్వారాగా అది తీసుకోబడుతుంది.

195. కాబట్టి , అవిభాజ్య వాటాకు సంబంధించి ప్రారంభ (ప్రిలిమినర్) డిక్రీని కలిగివున్న ఏ వ్యక్తికైనా నిర్ధిష్ట స్థిరాస్తులు లేదా నిర్ధిష్టంగా గుర్తించబడిన స్టిరాస్తుల భాగాలను కేటాయించే ప్రశ్న ఉత్పన్నం కాదు. విభజన దావాలో ప్రాధమిక డిక్రీ కేవలం దావా పత్రం (ప్లెయింటు) షెడ్యూలులో చేర్చబడిన ఏవైనా ఆస్తులలో పార్టీలకు అర్హతలున్న వాటాలను మాత్రమే సూచిస్తుంది మరియు విభజనకు అర్హమవుతుంది. ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీ కింద జరిగే హక్కుల ప్రకటన ఆధారంగా, పార్టీలు నిర్ధిష్ట ఆస్తులపై లేదా దావా షెడ్యూలు ఆస్తుల నిర్ధిష్ట భాగాలపై క్రయవిక్రయాలు చేయలేవు. విభజన దావాలో మూడు రకాల దశలు ఉన్నందున, అనగా (i) ఆర్డర్ xx రూల్ 1 మరియు 2 నిబంధనల ననుసరించి ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీనీ ఆమోదించడం ; (ii) ఆర్డర్ xxvi రూల్ 14(3) నిబంధనల ప్రకారం కమిషనర్ నియామకం మరియు తుది (ఫైనల్) డిక్రీనీ ఆమోదించడం ; మరియు (ఈ) ఆర్డర్ xxi రూల్ 35 కింద అటువంటి డిక్రీనీ అమలు చేయడంలో స్వాధీనత , విభజనకోసం దావాలో ఏ పార్టీ అయినా రాజీ ద్వారా కూడా , ఏదైనా నిర్ధిష్ట ఆస్తికి లేదా నిర్ధిష్ట ఆస్తిలోని ఏదైనా నిర్ధిష్ట భాగానికి ఏ హక్కును పొందలేము , అటువంటి రాజీ దావాలో ఉన్న కొన్ని పార్టీలతో మాత్రమే అటువంటి రాజీ కుదిరితే.

196. వాస్తవానికి , సమీన కౌసర్ మరియు ఇతరులు హైదర్ నగర్ సర్వే నంబర్ 172 లోని 60 ఎకరాల విస్తీర్ణం మేర భూమిని 52వ ప్రతివాది బహుమతి మీద క్లైము చేశారు. సమీన కౌసర్ మరియు ఇతరులు అంగీకరించిన విధంగానే గతంలో 1997 సంవత్సరంలోనే ఆ భూమిలో సగ భాగాన్ని మెసర్స్ జయహో ఎస్టేట్స్ కు విక్రయించారు. అయినప్పటికీ సమర్ కౌసర్ మరియు ఇతరులు అప్పీళ్లతో ముందుకొచ్చారు.

197. ఏవైనప్పటికీ , గౌసుద్దీన్ ఖాన్ (52వ ప్రతివాది) అమలు చేసిన 19-12-1978 తేదీనాటి ఓరల్ గిఫ్ట్ మెమోరాండమ్ ను పరిశీలిస్తే గనక , ఈ పత్రం ఇప్పటికే 10-10-1978 తేదీన చేసిన మౌఖిక బహుమతి (హిబ్బా) యొక్క రికార్డుగా పేర్కొనబడింది. దాత బాగుమతిగా ఇచ్చిన ఆస్తిని స్వీకర్త స్వాధీనం చేసుకున్నట్లు ఓరల్ గిఫ్ట్ ఆఫ్ మెమోరాండం సూచించింది. ఆసక్తికరంగా, ఓరల్ గిఫ్ట్ మెమోరాండం ఆస్తుల అనుసూచి (షెడ్యూల్) కలిగిలేదు కానీ చాలా విచిత్రంగా సరిహద్దులను మాత్రం కలిగి ఉంది. 19-12-1978 తేదీనాటి ఓరల్ గిఫ్ట్ మెమోరాండం కడపటి భాగాన్ని ఇక్కడ ఉదహరించడం సముచితం. అది ఈ కింది విధంగా ఉంది:-

"ఈ రోజు 19 డిసెంబర్ 1978 న నేను స్వీకర్తకు అనుకూలంగా 10 అక్టోబర్ 1978 న ఇచ్చిన మౌఖిక బహుమతిని దృఢపరిచాను మరియు ఈ కింది సాక్షుల సమక్షంలో గిఫ్ట్ మెమోరాండంను అమలుపరిచాను.

అందువల్ల గిఫ్ట్ మెమోరాండం గా ఈ కొన్ని పదాలను నేను రాయడమైనది , తద్వారా ఇది ఒక ప్రమాణంగా ఉండి, అవసర సమయాలలో ఉపయోగించబడుతుంది.

తేదీ : 19 డిసెంబర్, 1978

సరిహద్దులు:

ఉత్తరం: నిజాంపేట్ గ్రామం

దక్షిణం: బొంబాయి రహదారి (హైవే)

తూర్పు: హైదర్ నగర్ గ్రామం

పడమర: జిలానీ బేగమ్ కు చిందిన సర్వే నెంబర్ 28 లోని భూమి

సంతకం/సాక్షులు: సంతకం/సాక్షులు

198. మెమోరాండం ప్రధాన భాగంలో తను హైదర్ నగర్ లోని సర్వే నంబర్ 172 లో 60 ఎకరాల భూమిని స్వాధీనంలో కలిగి వున్నట్లుగా దాత పేర్కొన్న విషయం వాస్తవం. హైదర్ నగర్ లోని సర్వే నంబర్ 172 లో మొత్తం 196.20 ఎకరాల భూమి ఉంది. మొత్తం విస్తీర్ణంలో 60 ఎకరాలకు దరఖాస్తు నంబర్ 139/1971 31-1-1976 తేదీన మొదట ఆమోదించబడిన ఉత్తర్వు ఆధారంగా 52వ ప్రతివాది క్లైమ్ ఉన్నట్లుగా తెలుస్తోంది. కానీ ఈ దరఖాస్తులో జారీ చేయబడిన ఏకైక ఉత్తర్వు

ఏమిటంటే, వాటాల కేటాయింపుపై పార్టీ ఏకాభిప్రాయానికి రాలేకపోయారు. అందువల్ల ఈ విషయాన్ని సెక్షన్ 54 వ్యవహార స్మృతి (సిపిసి) కింద కలెక్టరుకు పంపాల్సి వచ్చింది. కానీ అకస్మాత్తుగా దరఖాస్తు నంబర్ 185/1973 లో ఒప్పంద డిక్రీ ఆధారంగా రిసీవర్ /కమీషనర్ అయిన పి.నరసింహా రావు దాఖలు చేసిన తుది నివేదిక తెరపైకి వచ్చింది. ఆ తుది నివేదికలోని పట్టికలోని, సర్వే నంబర్ 172 , సర్వే నంబర్లు 172/1 నుండి 172/25 వరకు 25 వేర్వేరు భాగాలుగా విభజింపబడినట్లు చూపబడింది. అందులో 52వ ప్రతివాదికి కేటాయించినట్లు చూపబడినవి ఈ కింది విధంగా ఉన్నాయి.

| సర్వే నెం. | 52వ ప్రతివాదికి కేటాయించబడినది | మొత్తం విస్తీర్ణం |
|---|---|---|
| 172/8 | 0.2 గు | 9 ఎకరాల 39 గుంటలు |
| 172/9 | 10.2 గు | 10 ఎకరాల 2 గుంటలు |
| 172/17 | 7.08గు | 7వ ఎకరాల 08 గుంటలు |
| 172/18 | 10.00 గు | 10 ఎకరాల 00 గుంటలు |
| 172/19 | 10.07 గు | 10 ఎకరాల 7 గుంటలు |
| 172/20 | 9.34 గు | 9 ఎకరాల 34 గుంటలు |
| 172/21 | 5.04 గు | 5 ఎకరాల 04 గుంటలు |
| 172/22 | 5.38 గు | 5 ఎకరాల 38 గుంటలు |
| 172/23 | 5.00 గు | 5 ఎకరాల 25 గుంటలు |
| | 62.12 గు | |

199. ఆసక్తికరమైన విషయం ఏమంటే , దరఖాస్తు నంబర్.139/1971లో వెలువరించిన ఉత్తరువు 21-1-1976 నాటిది. దీని ప్రకారం , సర్వే నంబర్.172 ఉపవిభజన చేయబడి అందులోని వివిధ ఉప విభాగాలలో 52వ ప్రతివాదికి వివిధ భూభాగాలను కేటాయించినట్లయితే , 19-12-1978 తేదీ గిఫ్ట్ మెమోరాండం సర్వే నంబర్లలోని ఈ ఉప విభాగాలతోపాటు సరైన వివరణ కూడా కలిగి ఉండేది. సర్వే నంబర్ 172లో ఉప విభాగాల నంబర్లు సూచించకుండా మరియు అడ్వకేట్ కమిషనర్ చేసిన కేటాయింపు ప్రకారం , భూమి సంబంధిత వివిధ అంశాలను వివరించకుండా , గిఫ్ట్ మెమోరాండం కేవలం సరిహద్దులకు మాత్రమే పేర్కొంది. ఆసక్తిగొలిపే విషయమేమంటే, ఉతర సరిహద్దు నిజాంపేట

గ్రామంగాను, దక్షిణ సరిహద్దు బొంబాయి హైవే గాను మరియు పశ్చిమ సరిహద్దు జిలానీ బేగమ్కు చెందిన సర్వే నంబర్ 28 గాను పేర్కొనబడ్డాయి. అందువల్ల , 52వ ప్రతివాది ఆధీనంలో క్లెయిమ్ చేసే వ్యక్తులు చేసిన మొత్తం క్లెయిమ్వట్టి బూటకంలా స్ఫురిస్తోంది.

200. సర్వే , సెటిల్మెంట్స్ అండ్ లాండ్ రికార్డ్స్ కమిషనర్ జారీ చేసిన నజీమ్ అతియత్ కోర్టు , ముంతఖాబ్ నివేదికకు సంబంధించి అప్పీలుదారుల టైటిల్ ను గుర్తించడానికి విద్యావంతులైన సీనియర్ న్యాయవాది శ్రీ వి.వి.యెస్.రావు ప్రయత్నించారు. కానీ ఇప్పటికే మేము పేర్కొన్నట్లుగా, దావా టైటిల్ కోసం కాదు.

201. ఆసక్తికరమైన విషయమేమంటే , ఈ అప్పీల్లోని అప్పీలుదారులకు ప్రాతినిధ్యం వహించిన సీనియర్ న్యాయవాది శ్రీ వి.వి.యస్.రావు వాదనలు వినిపిస్తూ గోల్డ్ స్టోన్/ట్రినిటీ చేసిన క్లైమును ఆక్షేపిస్తూ నిజం తన కాన్స్టిట్యూటెడ్ అటార్నీ సి.బి.తారాపోర్ వాలా ద్వారా ఎఫ్.ఈ.దిన్షా కంపెనీ పేరున అమలు పరచిన 23-2-1967 తేదీ విక్రయ దస్తావేజు చెల్లుబాటు కాదని వెల్లడించారు. అయితే దీనికి సంబంధించి వాదన ఏమంటే , నిజామ్ 17-1-1962 తేదీన వ్యవహారాధికార హక్కు (పవర్ ఆఫ్ అటార్నీ) ను అమలు పరచినప్పటికీ , ఆయన తీవ్ర అనారోగ్యం పాలవడంతో ఆయన పరిస్థితి 22-2-1967 తేదీనాటికి క్షీణించింది. దాంతో ఆయనను ఆక్సిజన్ మీద ఉంచారు. ఆయన వ్యవహారాధికార ఏజంటు ద్వారా విక్రయ దస్తావేజు 23-2-1967 తేదీన సిద్ధపరచబడింది. నిజా ం 24-2-1967 తేదీన మరణించారు. కానీ తారాపోర్ వాలా 17-3-1967 తేదీన విక్రయ దస్తావేజును రిజిస్ట్రేషన్ కోసం సమర్పించారు.అందువల్ల , అప్పీలుదారుల ప్రకారం , భారతీయ ఒప్పందాల చట్టం (ఇండియన్ కాంట్రాక్ట్ యాక్ట్) సెక్షన్ 201 కింద తన ఏజెన్సీని రద్దు చేయబడిన తర్వాత సదరు ఏజెంటు చేయబడిన విక్రయం చెల్లుబాటు కాదు.

202. అప్పీలుదారులు చెప్పేది వాస్తవమే గనక అయినట్లయెతే , నిజాం నుండి సైరస్ నుండి గోల్డ్ స్టోన్ వరకు విక్రయ టైటిల్ వెళ్ళేది కాదు. అందువల్ల , కేవలం 52వ ప్రతివాది అధీనంలో క్లైము చేసే వ్యక్తులు మాత్రమే కాదు, సైరస్/గోల్డ్ స్టోన్/ట్రినిటీ సహితం మునుగుతారు.

203. సీనియర్ న్యాయవాది శ్రీ వి.వి.యస్.రావుతో పాటుగా కొంతమంది అప్పీలుదారుల తరపున సీనియర్ న్యాయవాది శ్రీ కె.యస్.మూర్తి వాదనలు వినిపిస్తూ హైదర్ నగర్ గ్రామాన్ని గ్రాంటు గ్రామంగా ప్రకటించారని, ఇది రాయల్ డిక్రీ అయిన ఆల్టమాఘ పరిధిలోకే వస్తుందని నివేదించారు. సీనియర్ న్యాయవాది ఈనామ్ విచారణ మరియు రెవెన్యూ బోర్డు ఇంకా ముంతఖాబ్ ఆదేశాలను కూడా మా దృష్టికి తీసుకువచ్చారు.

204. కానీ మేము ఇంతకు ముందు చెప్పినట్లుగా , ప్రస్తుతం మన ముందు ఉన్నది విభజన దావా మరియు అన్ని పార్టీలు అయోమయ పరిస్థితిని సృష్టించడమే కాకుండా సమస్యాత్మకమైన జలాల్లో చేపలు పట్టే ప్రయత్నం కూడా చేయనారంభించాయి.

205. సీనియర్ న్యాయవాది శ్రీ వి.వి.యస్.రావు ఆక్షేపించబడిన తీర్పును సవాలు చేసిన మరో అప్పీలుదారుల వర్గం , అనగా ఫరీదుద్దీన్ ఖాన్ , మరో ఇద్దరి తరపున కూడా వాదనలు వినిపించసాగారు. ఈ అప్పీలుదారులు సర్వే నంబరు 145/2 లోని 30 ఎకరాలు , సర్వే నంబర్ 145/1 లోని 62 ఎకరాలు మరియు హైదర్ నగర్ గ్రామంలోని సర్వే నంబరు.163/3 లో 30 ఎకరాల విస్తీర్ణం మేర ఉన్న భూమికి టైటిల్ క్లైమ్ చేస్తున్నారు. యస్ యల్ పి (సి) నంబర్లు 8888-8891/2022 నుండి ఉత్పన్నమయే ఈ నాలుగు అప్పీళ్లలో ముగ్గురు అప్పీలుదారులు ఉన్నారు. కానీ 2వ అప్పీలుదారు సర్వే నంబరు.145/1 లోని మొత్తం విస్తీర్ణం గల 62 ఎకరాలలో 42 ఎకరాల విస్తీర్ణం గల భూమిని కొ ఆపరేటటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీకి అమ్మివేశారు. హైదర్ నగర్ గ్రామంలోని సర్వే నంబరు 163/3 లోని 30 ఎకరాల విస్తీర్ణం గల భూమినంతటినీ తృతీయపక్షాలకు విక్రయించినట్లుగా 3వ అప్పీలుదారు పేర్కొన్నాడు.

206. తుది డిక్రీలు మరియు రిసీవర్ నివేదికలు పుష్కలంగా ఉన్న విభజన దావాలో భూమియొక్క అవిభాజ్య వాటాలనుండి వ్యక్తులు తమకు కేటాయించబడినట్లుగా గుర్తించబడిన వివిధ భూభాగాలను ఎలా విక్రయించగలరోనన్న విషయం మాకు తెలియటంలేదు.

207. శాసన రీత్యా 1వ ప్రతివాది వారసులుగా చెప్పుకునే ఈ అప్పీలుదారుల తరపున సీనియర్ న్యాయవాది శ్రీ వి.వి.యస్.రావు వాదన ఏమిటంటే , సర్వే నంబర్ 172 లోని భూమికి సంబంధించి ఆర్డర్ xxi రూల్స్ 97 నుండి 101 వ్యవహార స్మృతి (సిపిసి) కింద క్లైము పిటిషన్లనుండి ఉత్పన్నమయ్యే వివాదంలో, సర్వే నంబర్లు 145 మరియు 163 లకు సంబంధించిన లావాదేవీలను హై కోర్టు లెక్క చేయలేకపోయింది. ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీ వంచన ద్వారా నిష్ఫలమొనరించబడిందని చేసిన ప్రకటన, సర్వే నంబర్లు 145 మరియు 163 లలోని ఇతర భూములకు ఈ అప్పీలుదారుల క్లెయిమును ప్రభావితమొనరించింది. అందువల్ల ఈ అప్పీలుదారులు ఆక్షేపించబడిన తీర్పుకు పరిమిత సవాలుతో ముందుకు వచ్చారు.

208. ఈ వాదనకు ప్రతిస్పందనగా మనం చెప్పగలిగేది ఏమంటే , పార్టీలు కోర్టును మోసగించి మైసూరువరకు కోర్టును డొంక తిరుగుడు దారిన తీసుకువెళ్లగలిగితే (రెండు దావా షెడ్యూలు ఆస్తులు

మైసూరులో ఉన్నాయి) మరియు అన్నీ రకాల వివాదాలకు ఒక సాధారణ విభజన దావా వేస్తే , కోర్టు మాత్రమే సరిహద్దులను వదలకుండా పట్టుకుని ఉండదు.

209. పైన పేర్కొన్నవాటి దృష్ట్యా , యస్ యల్ పి (సి) నంబర్లు 8884-8887/2022, యస్ యల్ పి(సి) నంబర్లు.8888-8891/2022 మరియు యస్.యల్.పి(సి) నంబరు 24098/2022 నుండి ఉత్పన్నమయిన అన్నీ అప్పీళ్లు కొట్టివేయబడటానికి అర్హమైనవి. తదనుసారం వాటిని కొట్టివేయడమైనది.

## <u>పార్ట్-vii</u>

యస్ యల్ పి (సి) నంబర్.8884/2022 లో ఐ.ఏ. నంబరు.118143/2022.

210. సమీన కౌసర్ మరియు ఇతరులు దాఖలు చేసిన యస్ యల్ పి (సి) నంబర్ 8884/2022 నుండి ఉత్పన్నమయ్యే అప్పీలులో మహమ్మద్ ముస్తఫా ఉద్దేన్ మరియు మరొకరు జోక్యం చేసుకోవాలని కోరుతూ ఈ దరఖాస్తును దాఖలు చేశారు.

211. ప్రస్తుత దరఖాస్తుదారులు దావాలో 52వ ప్రతివాది అయిన మహమ్మద్ గౌసుద్దీన్ యొక్క శాసనరీత్యా వారసులు. 52వ ప్రతివాడికి హైదర్ నగర్లోని సర్వే నంబర్ 172లో 62 ఎకరాల విస్తీర్ణం మేర భూమి కేటాయించబడిందని దరఖాస్తుదారులు పేర్కొన్నారు. ఆసక్తికరమైన విషయం ఏమంటే , వారు ఈ ఆస్తిపై హిజ్ ఎగ్జాల్టెడ్ హైనెస్ (హెచ్ ఈ హెచ్) నిజాం డిక్రీ రూప హక్కులను కొనుగోలు చేసినట్లు ఆరోపణలు ఉన్న 30-08-1964 తేదీ నాటి విక్రయ దస్తావేజునే సవాలు చేశారు. దరఖాస్తుదారుల ప్రకారం 52వ ప్రతివాది తన వాటాను హిజ్ ఎగ్జాల్టెడ్ హైనెస్ (హెచ్ ఈ హెచ్) నిజాం మరియు ఖాసిం నవాజ్ జంగ్ లకు విక్రయించలేదు. ఆంధ్ర ప్రదేశ్ (తెలంగాణ ప్రాంతం) వ్యవసాయ భూముల చట్టం, 1950 లోని సెక్షన్లు 47 మరియు 48 కింద అనుమతి లేదని మరియు ఈ విక్రయానికి ఎటువంటి పరిహారం చెల్లించే వాగ్దానం లేదని ఏ విధంగానైనా అమ్మకం చెల్లదని వారు వాదించారు.

212. ఈ దరఖాస్తుదారులు వెలుగులోకి తెచ్చిన మరో ఆసక్తికరమైన అంశం ఏమంటే ఇంప్లీడ్ కోసం దాఖలైన దరఖాస్తు నంబర్ 109/1966 పెండింగులో వుండగానే హిజ్ ఎగ్జాల్టెడ్ హైనెస్ (హెచ్ ఈ హెచ్) నిజామ్ మరణించారని అందువల్ల ఇంప్లీడ్ దరఖాస్తుకు అనుగుణంగా జరిగిన ప్రతీదీ పూర్తి నిష్ఫలమని పేర్కొన్నారు.

213. దురదృష్టవశాత్తు హిజ్ ఎగ్జాల్టెడ్ హైనెస్ (హెచ్ ఈ హెచ్) నిజాంను 156 వ ప్రతివాదిగా చేర్చిన తేదీ గల రికార్డును మా ముందు ప్రవేశపెట్టలేదు. కానీ ఆయన 24-2-1967 తేదీన మరణించినట్లుగా రికార్డులో ఉంది. ఆయన మరణానికి ముందు , ఆయన వ్యవహారాధికార ఏజెంటు అనగా తార పోర్ వాలా దిన్షా కంపెనీ (తరువాత సైరస్) పేరిట ఒక విక్రయ పత్రాన్ని అమలు చేసినట్లు తెలుస్తోంది. అయితే , విక్రయ పత్రాన్ని రిజిస్ట్రేషన్ కోసం నిజాం మరణం తర్వాత సమర్పించారు. అందువల్ల , 156 వ ప్రతివాది (నిజాం) దావాలో పార్టీగా చేర్చబడటానికి ముందే మరణించారన్న వాదన కచ్చితత్వాన్ని ధృవీకరించే స్థితిలో మేము లేము. ఒక వేళ దరఖాస్తుదారులు చెప్పేది నిజమైతే, చనిపోయిన వ్యక్తి పేరిట చేసినదంతా పూర్తి నిష్ఫలమనే వారి వాదన సరియైనదే.

214. కానీ హిజ్ ఎగ్జాల్టెడ్ హైనెస్ (హెచ్ ఈ హెచ్) నిజాంను 156వ ప్రతివాదిగా చేర్చబడిన ఊటర్యా తేదీకి సంబంధించిన వివరాల సేకరణ కోసం మేము ఈ దశలో మా తుది వైఖరిని వెలువరించడం లేదు. ప్రస్తుతానికి, సమీనా కౌసర్ మరియు ఇతరులు దాఖలు చేసిన అప్పీల్ల కొట్టివేత దృష్ట్యా ఈ మధ్యస్థ దరఖాస్తు వారి వాదనల పూర్వాపరాలలోకి చేరకుండా కొట్టివేయదగినది.

**పార్ట్-viii**

స్పెషల్ లీవ్ ల్పిటీషన్ (సి) నంబర్లు 2373-2377/2020 ఐ.ఏ.నంబరు 112090/2022.

215. ఈ దరఖాస్తును మెస్సర్స్ రేర్ అసెట్ రీకంస్ట్రక్షన్ లిమిటెడ్ (గతంలో రేతియోన్ అసెట్ రీ కంస్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్) అనే పేరు గల రీ కంస్ట్రక్షన్ కంపనీ తీసుకువచ్చింది. మెస్సర్స్ ఎంబిబిఎస్ జువెలర్స్ ప్రైవేట్ లిమిటెడ్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఆంధ్ర బ్యాంక్ (ఇపుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) మరియు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ నుండి కొన్ని పరపతి సౌకర్యాలను పొందింది మరియు రుణాలను తిరిగి చెల్లించడానికి సెక్యూరిటీగా , తృతీయ పక్షాలు హైదర్ నగర్ గ్రామంలోని సర్వే నంబర్ 172లో 196 ఎకరాల 20 గుంటల విస్తీర్ణం గల ప్లాట్ నంబర్ 10కి సంబంధించిన హక్కు పత్రాలను డిపోజిట్ చేయడం ద్వారా సమాన న్యాయ తనఖాను కల్పించడంలో సదరు సంస్థ స్పెషల్ లీవ్ పిటిషన్లలో పార్టీలుగా చేరాలని కోరుతున్నారు. సదరు సంస్థ స్పెషల్ లీవ్ పిటిషన్లలో పార్టీలుగా చేరాలని కోరుతున్నారు. సదరు సమాన న్యాయ తనఖా కల్పించిన తృతీయ పక్షాలు , మెస్సర్స్ ఇండియా టెలికాం ఫైనాన్స్ కార్పోరేషన్ లిమిటెడ్, మెస్సర్స్ సాయి అనుపమ ఏజెన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్, మెస్సర్స్ కీర్తి అనురాగ్ ఇన్వెస్ట్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ , మెస్సర్స్ జయశ్రీ ఏజన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్, మెస్సర్స్ సై కీర్తి కంస్ట్రిక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్, మెస్సర్స్ సాయి పవన్ ఎస్టాట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు మెస్సర్స్ గ్రేటర్ గోల్కొండ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ , ఎసెట్ రీకన్ స్ట్రక్షన్ కంపనీ ప్రకారం

హక్కు పత్రాల డిపాజిట్ పనులు 25-3-2009 తేదీన జరిగాయి. బ్యాంకుల సహా వ్యవస్థకు చెల్లించాల్సిన మొత్తం సుమారు రూ.550 కోట్లు , బ్యాంకులు ది ఆర్ టి , హైదరాబాద్ ముందు దరఖాస్తులు దాఖలు చేశాయని మరియు ఈ దరఖాస్తులు పెండింగులో వున్నాయని తెలుస్తోంది. అందువల్ల, అసెట్ రీకంస్ట్రక్షన్ కంపనీ తనఖాదారులు ఈ కోర్టునుండి ఒక ఉత్తర్వును అనుభవించినట్లయితే, చివరికి బ్యాంకులకు చెందిన ప్రజా ధనంపైన ఇబ్బందికర ప్రభావం పడుతుందని పేర్కొంది.

216. అసెట్ రీకంస్ట్రక్షన్ కంపెనీ తరపున సీనియర్ న్యాయవాది శ్రీ దుష్యంత్ దవే వాదనలను వినిపిస్తూ ప్రైవేట్ పార్టీల మధ్య వివాదంతో సంబంధం లేకుండా , ప్రజాధనం ప్రమాదంలో పడిందని విన్నవించారు. సివిల్ కోర్టు అధికార పరిధి కూడా నిషేధించబడిందని మరియు ఈ రెండు చట్టాల నిబంధనలు ఇతర చట్టలన్నింటినీ అధిగమిస్తాయన్నా తన వాదనకు మద్దతుగా బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం , 1993 కారణంగా రుణాల రికవరీ మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకంస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (సర్ఫేసీ) యాక్ట్ లోని అనేక నిబంధనలను సీనియర్ న్యాయవాది మా దృష్టికి తీసుకు వచ్చారు.

217. కానీ ఈ ఐ.ఏ. లో దరఖాస్తుదారు అయిన అసెట్ రీ కంస్ట్రక్షన్ కంపెనీకి రెండు ప్రధాన అడ్డంకులు ఉన్నాయి. మొదటిది ఈ అసెట్ రీకంస్ట్రక్షన్ కంపెనీ వాస్తవానికి ఓ యస్ ఏ నంబర్ 54/2004 లో ఐ.ఏ.నంబరు.3/2019 మరియు ఓ యస్ ఏ నంబర్ 56/2004 లో ఐఏ నంబరు.3/2019 మరియు ఓ.యు.ఎ.నం.59/2004లో ఐ.ఎ.నం.4/2019 హైకోర్టులో దాఖలు చేసేంది. ఈ అప్పీళ్లలో ఇంప్లీడ్ కోసం దాఖలైన ఈ దరఖాస్తులన్నింటిని ఆక్షేపిత ఉత్తరువు ద్వారా హైకోర్టు కొట్టివేసింది. అయితే ఈ విధమైన ఇంప్లీడ్ కోసం దాఖలు చేసిన దరఖాస్తులను కూడా హైకోర్టు కొట్టివేయడంతో, స్వతంత్ర అప్పీళ్లతో మా ముందుకు వచ్చారు. ఎందుకంటే ఇంప్లీడ్ కోసం దాఖలైన వారి దరఖాస్తులను కొట్టివేసే ఉత్తరువు మొత్తం ఆక్షేపిత తీర్పులోని ఆపరేటివ్ భాగంలోని ఒక భాగం. అందువల్ల అసెట్ రీకంస్ట్రక్షన్ కంపెనీవారి ఇంప్లీడ్ కోసం దాఖలైన దరఖాస్తులను హైకోర్టు కొట్టివేయడాన్ని వ్యతిరేకిస్తూ స్వతంత్ర అప్పీళు దాఖలు చేసి ఉండాల్సింది. అయితే ప్రయోజనం పొందేందుకు ఇతరులు దాఖలు చేసిన అప్పీళ్లను (పిగ్గీ బ్యాక్ రైడ్) వారు అనుసరించలేరు.

218. అసెట్ రీ కంస్ట్రక్షన్ కంపెనీకి ఉన్న రెండో ఇబ్బంది ఏమంటే , ఆరు వేర్వేరు కంపనీలు హక్కు పత్రాలను డిపాజిట్ చేయడం ద్వారా సమాన న్యాయ తనఖాను కల్పించాయి. ఐ.ఏ. నంబర్ 110290/2022లోని 2వ పేరాలో వెల్లడించిన ప్రకారం , హక్కు పత్రాలను 25-3-2009 తేదీన

డిపాజిట్ చేయడం జరిగింది. అయితే డిపాజిట్ చేయబడినట్లుగా చెప్పుకుంటున్నవి.సి.యస్ నంబరు.14/1958 లోని దరఖాస్తు నంబరు.517/1998కి సంబంధించిన తుది (ఫైనల్) డిక్రీ తేదీ 24-04-1998 సెర్టిఫైడ్ కాపీలు.

219. విభజన దావాలో తుది (ఫైనల్) డిక్రీ , అది కూడా సి యస్ నంబర్ 14/1958 వంటి అప్రతిష్ట పూర్వక దావాలో సమాన న్యాయ తనఖా ద్వారా ఆమోదించ గల హక్కు పత్రమ్ ఎలా స్వీకరించబడిందో మాకు తెలియటం లేదు. ఏదేమైనప్పటికీ , 25-3-2009 తేదీన హక్కు పత్రాలు డిపాజిట్ చేయబడ్డాయి. ఆ సమయానికె పత్రాలు డిపాజిట్ చేయబడ్డాయి. సింగల్ జడ్జి (ఎల్.నరసింహ రెడ్డి, జె) ఆటంకవాదుల వాదనలను అనుమతిస్తూ వెలువరించిన 26-10-2004 తేదీ ఉతరువులు ఉనికి లోకి వచ్చాయి. అయితే , సింగల్ జడ్జి 26-10-2004 తేదీన వెలువరించిన ఉత్తర్వులను ద్విసభ్య ధర్మాసనం 23-06-2006 తేదీ ఉత్తరువుల ద్వారా పక్కన పెట్టినప్పటికీ , ద్విసభ్య ధర్మాసనం వెలువరించిన సదరు ఉత్తరువు ఆ సమయంలో కూడా సివిల్ అప్పీళ్ల విషయమైంది. ఈ సివిల్ అప్పీళ్లను చివరికి ఈ కోర్టు 5-3-2014 తేదీన వెలువరించిన ఉతరువుల ద్వారా అనుమతించింది. అయితే , ఈ మధ్య కాలంలో ఇంత తీవ్రమైన సుదీర్ఘ వ్యాజ్యానికి సంబంధించిన విషయం అయినప్పటికీ బ్యాంకులు ఈ ఆస్తిని సెక్యూరిటీగా ఎలా అంగీకరించగలవోనన్న విషయం మాకు అవగతం కావటంలేదు.

220. ఏదేమైనా , అసెట్ రీ కంస్ట్రక్షన్ కంపెనీ ఇంప్లీడ్ కోసం దాఖలు చేసిన దరఖాస్తులను ఈ అప్పీళ్లలో ఆరోపించబడిన ఉతరువు ద్వారా హై కోర్టు కొట్టివేసింది. దీనిని సవాలు చేయకుండా , తృతీయ పక్షాలు మరియు తనఖా రుణగ్రస్తులు దాఖలు చేసిన అప్పీళ్లలో అసెట్ రీ కంస్ట్రక్షన్ కంపెనీ దానంతట అదే ఇంప్లీడ్ కావడంకోసం అభ్యర్థించడానికి లేదు. అందువలన ఐ.ఏ. నంబరు 110290/2022 కొట్టివేయదమైనది.

**పార్ట్-ix**

స్పెషల్ లీవ్ పిటిషన్ (సి) నంబర్లు 2373-2377/2020 లో ఐ.ఏ. నంబర్లు 36417 ,36419 మరియు 36422/2023

221. ఈ దరఖాస్తులు వరుసగా , ( i) ఇంప్లీడ్ కోసం అనుమతి ; ( ii) ఇంప్లీడ్ కావడం ; మరియు (iii) మెస్సర్స్ దుర్గమాతా హౌస్ బిల్డింగ్ కంస్ట్రక్షన్ కొ ఆపరేటీవ్ హౌసింగ్ సోసైటీ ఆదేశాలు ; ఈ

సొసైటీ యస్ యల్ పి (సి) నంబర్లు 2373-2377/2020 నుండి ఉత్పన్నమయ్యే అప్పీళ్లలో ఇంప్లీడ్ కావాలనుకోవడంతోపాటు తగిన ఆదేశాలను అభ్యర్థిస్తోంది.

222. ఈ మధ్యంతర దరఖాస్తులలోని వివరం క్లుప్తంగా...

( i) 23-2-1967 తేదీనాటి విక్రయ దస్తావేజు ఆధారంగా హిజ్ ఎగ్జాల్టెడ్ హైనెస్ (హెచ్ ఈ హెచ్) నిజాం హైదర్ నగర్ సర్వే నంబర్ 163 లోని 175.06 ఎకరాల విస్టీర్ణం గల భూమిలో తన సగం వాటాను సైరస్ మరియు నవాబ్ ఖైమ్ నవాజ్ జంగ్ లకు విక్రయించారు.

( ii) విక్రేతలు మరియు కొనుగోలుదారులు సి యస్ నంబర్ 14/1958 లో 156 ,157 మరియు 206 వ ప్రతివాదులుగా చేర్చబడ్డారు.

( iii) నవాబ్ ఖాసిం నవాజ్ జంగ్ (157వ ప్రతివాది) జీవించి వున్న భార్య మరియు కుమార్తెను (334 మరియు 335 వ ప్రతివాదులు) వదిలి మరణించారు.

( iv) వ్యవహార స్మృతి (సి పి సి) సెక్షన్ 54 కింద భూమిని విభజించడానికి జిల్లా కలెక్టర్ ద్వారా అధికారం పొందిన సీవర్-సహితమైన-కమిషనర్ మరియు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ భూ విభజన చేసి దరఖాస్తు నంబర్ 139/1971 తో పాటుగా సర్వేక్షణ పటం మరియు మేమో తేదీ 3-3-1981 ను హై కోర్టులో దాఖలు చేశారు.

(v) మెమో అనుసారం , హైదర్ నగర్ లోని సర్వే నంబరు.163 లో గల భూమిని దరఖాస్తు నంబర్ 31/1982 లో 8-7-1983 తేదీన హై కోర్టు వెలువరించిన ఉత్తరువుల ప్రకారం 157 మరియు 206వ ప్రతివాదులకు సగం వాటా చొప్పున కేటాయించారు.

( vi) ఆ తర్వాత ఆ ప్రతివాదులు దరఖాస్తుదారు-సోసైటీ తో సహ తృతీయ పక్షలకు అనుకూలంగా అనేక హక్కు పత్రాలను మరియు విక్రయ దస్తావేజులను అమలు చేశారు.

( vii) దరఖాస్తుదారు-సొసైటీ నవాబ్ ఖాసిం నవాజ్ జంగ్ నుండి 18-4-1987 తేదీ అసైన్ మెంట్ డీడ్ ద్వారా 50 ఎకరాల విస్తీర్ణం గల భూమిని పొందింది మరియు మరో 16 ఎకరాల విస్తీర్ణం గల భూమిని కూడా 1989 సంవత్సరంలో అసైన్ మెంట్ డీడ్ ద్వారా పొందింది.

( viii) దరఖాస్తుదారు – సొసైటీ ఆ విధంగా యజమాని అయి , హైదర్ నగర్ లోని సర్వే నంబర్ 163 లో గల 66 ఎకరాల విస్తీర్ణం గల భూమిని స్వాధీనం చేసుకుంది;

( ix) భూమిలో కొంత భాగం తమ స్వాధీనంలోనే ఉందంటూ చెపుకునే వ్యక్తులు కొందరు దరఖాస్తుదారు –సొసైటీ ఆధీనానికి సంబంధించిన దానిలో జోక్యం చేసుకోవడం ప్రారంభించినపుడు , సొసైటీ స్పష్టమైన నిషేదాజ్ఞ కోసం సివిల్ దావా వేసింది;

( x) ఐడిపిఎల్ ఎంప్లాయీస్ కో అపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ పేరుగల మరొక అలాంటి కొ ఆపరేటివ్ సొసైటీ దాఖలు చేసిన మరో దావాతో కలిపి ఈ దావాను విచారించారు;

( xi) 16-11-2005 తేదీ ఉమ్మడి తీర్పు వెలువరిస్తూ ట్రయల్ కోర్టు రెండి దావాలను కొట్టివేసింది;

( xii) దీనినుండి ఉత్పన్నమైన ప్రథమ అప్పీల్లు ఇపుడు పెండింగులో ఉన్నాయి.

( xiii) హైకోర్టు ఆక్షేపిత తీర్పు తర్వాత , సొసైటీ మొత్తం ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీ ఆక్షేపిత తీర్పు ద్వారా వంచనతో నిస్ఫలమొనరించబడిందని నిర్ధారించబడినందున ప్రథమ అప్పీళ్లలోని ప్రతివాదులలో ఒకరైన దరఖాస్తుదారుని అప్పీలును తిరసకరించడానికి ఒక దరఖాస్తును దాఖలు చేశారు.

( xiv) 20-12-2019 తేదీనాటి ఆక్షేపిత తీర్పు గురించి తెలుసుకున్న తర్వాత దరఖాస్తుదారు – సొసైటీ హైకోర్టులో పునస్సమీక్షకోసం ఒక పిటిషన్ ను దాఖలు చేసింది;

( xv) ఇంతలో , అదే ఆక్షేపిత తీర్పు నుండి ఉత్పన్నమయ్యే అప్పీళ్లను ఈ కోర్టు గురించిన దరఖాస్తుదారు – సొసైటీకి కూడా తెలిసింది; మరియు

( xvi) అందువల్ల హైదర్ నగర్ లోని సర్వే నంబర్ 163లో గల భూమిపై గల తమ హక్కులకు నష్టం వాటిల్లకుండా దరఖాస్తుదారు–సొసైటీ ఇంప్లీడ్ కోసం ఒక దరఖాస్తు మరియు ఆదేశాలకోసం మరో దరఖాస్తు ద్వారా తప్పనిసరి పరిస్థితులలో ఈ కోర్టును ఆశ్రయించవలసి వచ్చింది.

223. ప్రస్తుత దరఖాస్తుదారు తరపున సీనియర్ న్యాయవాది శ్రీ హేమేంద్రనాథ్ రెడ్డి వాదనలు వినిపిస్తూ ...

( i) ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీ రాష్ట్ర ప్రభుత్వం మొదలు పెట్టిన వాటితో సహ అనేక ప్రొసీడింగులలో నిశ్చయత్వం పొందిన తర్వాత వంచనతో నిష్ఫలమొనరించబడిందని నిర్ధారించడంలో హైకోర్టు అతిగా వ్యవహరించింది;

( ii) రెవెన్యూ దివిసీఓనల్ ఆఫీసర్ వ్యవహార స్మృతి (సి పి సి) సెక్షన్ 54 లోని నిబంధనల ప్రకారం చేసిన విభజన ఆధారంగా మరియు రిసీవరు–సహితమైన–కమిషనర్ నివేదిక ఆధారంగా , భూమి నిర్ధారించబడి ఉప విభగాలుగా చేయబడి స్వాధీనపరచబడింది;

( iii) గతంలో 1989 సంవత్సరంలోనే మ్యూటేషన్ (యజమాని పేరు మార్పు) అమలుపరచబడింది, కానీ అది రద్దు చేయగానే దరఖాస్తుదారు రిట్ పిటిషన్ను దాఖలు చేసి సదరు మ్యూటేషన్ ను పునరుద్ధరింపజేసుకున్నాడు.

( iv) భూకబ్జా ప్రొసీడింగులు కూడా దరఖాస్తుదారుడికి అనుకూలంగా ముగిశాయి ;

( v) హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం పరిష్కరిస్తున్న అన్నీ అప్పీల్లు ,ఆక్షేపించబడిన తీర్పులో, హైదర్ నగర్ లోని సర్వే నంబర్ 172 లో గల భూమికి మాత్రమే సంబంధించినవి;

( vi) ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీ వంచనద్వారా నిష్ఫలమొనరించబడిందని ప్రకటించడం ద్వారా, హైకోర్టు ఆక్షేపిత తీర్పు ప్రకారం,తుది స్థాయికి చేరుకుని పరిష్కరించబడిన వివాదాంశాలమీద గట్టి దెబ్బ వేసింది; మరియు

( vii) వంచనకు సంబంధించి వాదనలు లేనప్పుడు , ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీ వంచన ద్వారా నిశాలమొనరించబడిందని హై కోర్టు పేర్కొనజలదని , మరియు ఈ అప్పీళ్లలో ఆక్షేపించబడిన తీర్పు ద్వారా ప్రస్తుత అప్పీలుదారునివలే సదరు తృతీయ పక్షాలు ఆక్షేపిత తీర్పునకు పార్టీలు కానప్పుడు హై కోర్టు ఇతర భూభాగాలపై తృతీయ పక్షలకున్న హక్కులను మసకబారెల చేసింది.

224. ప్రస్తుత దరఖాస్తుదారుని తరపున సీనియర్ న్యాయవాది శ్రీ హేమేంద్రనాథ్ రెడ్డి రిట్ పిటిషన్ నంబరు.20707/2018 (బ్యాచ్) లో 30-3-2021 తేదీన వెలువరించిన మరో తీర్పును ఆధారంగా చేసుకున్నారు. ఆ కేసులో ద్విసభ్య ధర్మాసనం తీర్పు వెలువరిస్తూ మోసాలకు సంబధించిన నిర్ణయాలు కేవలం సర్వే నెంబర్ 172 లో భూమికి మాత్రమే పరిమితం అని స్పష్టీకరించింది.

225. శ్రీ హేమేంద్రనాథ్ రెడ్డి వాదనలను జాగ్రత్తగా పరిశీలించాము. కానీ ఈ కింది కారణాల వల్ల మేము ఆయన వాదనలతో ఏకీభవించలేకపోతున్నాము:

( i) సీనియర్ న్యాయవాది వాదన ప్రకారం కూడా ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీ వంచనద్వారా నిష్ఫలమొనరించబడిందని ఆక్షేపిత తీర్పులో నమోదు చేయబడిన నిర్ధారణ హైదర్ నగర్ లోని సర్వే నంబర్ 172 లోని భూమికి మాత్రమే పరిమితం చేయబడింది. సీనియర్ న్యాయవాది వాదన ప్రకారం,

రిట్ పిటిషన్ నంబర్ 20707/2018 (బ్యాచ్) లో 30-3-2021 తేదీన వెలువరించిన తీర్పులో మరో ద్విసభ్య ధర్మాసనం (ఆక్షేపిత తీర్పును వెలువరించిన అదే ముఖ్య జడ్జి ప్రధానతన) ఈ విషయాన్ని స్పష్టీకరించింది. 31-3-2021 తేదీనాటి ఆ తీర్పులోని 169వ పేరాలో ,అనంతర ద్విసభ్య ధర్మాసనం ఈ కింది విధంగా నమోదు చేసింది:

"169. షహనాజ్ బేగమ్ (పైన పేర్కొన 10వది) కేసులో ఈ కోర్టు చేసిన పరిశీలనలు ప్రత్యేకించి హైదర్ నగర్ గ్రామంలోని సర్వే నంబరు.172 కు సంబంధించి ప్రత్యేక వాస్తవ పరిస్థితుల దృష్ట్యా మాత్రమే చేయబడ్డాయి మరియు ప్రతివాదులు వాటిని సందర్భం లేకుండా చదవడం సాధ్యం కాదు మరియు హఫీజ్పేట్ గ్రామంలోని భూమికి కూడా వర్తించదగినవే."

అందువల్ల , దరఖాస్తుదారు-సొసైటీ మా ముందు ఎందుకు ఉందో మాకు తెలియటంలేదు;

( ii) ఏదేమైనా , దరఖాస్తుదారు-సొసైటీ మా ముందు అనుసరించిన విధానాన్ని చట్టం గుర్తించదు. మేము ప్రారంభంలో వెల్లడించినట్లుగా , దరఖాస్తుదారు-సొసైటీ మూడు దరఖాస్తులతో ఈ అభ్యర్థనలతో మా ముందుకు వచ్చింది , (i) ఇంప్లీడ్ కావటానికి అనుమతి ; (ii) యస్ యల్ పి (సి) నంబర్లు 2373-2377/2020 నుండి ఉత్పన్నమయ్యే అప్పీళ్లలో ఇంప్లీడ్ కావటం ; మరియు(iii) ఆక్షేపిత తీర్పులోని పరిశీలనలు సర్వే నంబర్ 163లోని భూమికి వర్తించవని సముచిత వివరణ కోసం. మరూ మాటలో చెప్పాలంటే , హై కోర్టు తీర్పును స్పష్టం చేయాలని దరఖాస్తుదారు-సొసైటీ మా నుండి ఆశిస్తోంది. పెండింగులో ఉన్న అప్పీళ్లలో ప్రత్యేకించి ఈ తరహా విషయంలో తీసుకున్న దరఖాస్తు ద్వారా హైకోర్టు తీర్పును ఏ శాసనాన్ని అనుసరించి సుస్పష్టం చేయగలదో మాకు తెలియదు. హక్కులకు సంబంధించి వారి పూర్వీకులు దాఖలు చేసిన అప్పీళ్లలో ఈ దరఖాస్తులను దాఖలు చేయడంద్వారా , దరఖాస్తుదారు-సొసైటీ వారి విక్రేతలను ప్రయోజనం నిమిత్తం అనుసరించడానికి (పిగ్గీ బ్యాక్ రైడ్) లేదా వారి పూర్వీకులను హక్కుల విషయంలో ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. ఇది అనుమతించబడదు; మరియు

( iii) ఏ పరిస్థితిలోనైనా దరఖాస్తుదారు-సొసైటీ సర్వే నంబర్ 163 లోని వారి హక్కులను ప్రభావితం చేయలేదన్న కారణంగా ఆక్షేపిత తీర్పును పునస్సమీక్షకోసం ఒక పిటిషన్ ను దాఖలు చేసింది. అందువల్ల, దరఖాస్తుదారు-సొసైటీ మా ముందుకు రావడానికి అనుమతి లేదు , అది కూడా ఆదేశంకోసం దరఖాస్తు రూపంలో.అందువల్ల ఈ మూడు మధ్యస్థ దరఖాస్తులు (ఐ ఏ లు) కొట్టివేసేందుకు అర్హత కలిగి వున్నాయి. తదనుగుణంగా, వాటిని కొట్టివేయడమైనది.

**ముగింపు**

226. ఈ తీర్పులో తెలిపిన వాస్తవాల దృష్ట్యా:

( i) ట్రినిటీ ఇన్ ఫ్రా వెంచర్స్ లిమిటెడ్ మరియు ఇతరులు దాఖలు చేసిన యస్ యల్ పి (సి) నంబర్లు 2373–2377 నుండి ఉత్పన్నమయ్యే అన్నీ అప్పీల్లు కోటివేయడమైనది. తెలంగాణ రాష్ట్రం దాఖలు చేసిన ఐ.ఏ.నంబర్ 75869/2002 కొట్టివేయడమైనది.

( ii) సమీన కౌసర్ మరియు ఇతరులు దాఖలు చేసిన యస్ యల్ పి (సి) నంబర్లు.8884–8887 /2002 నుండి ఉత్పన్నమయ్యే అన్ని అప్పీళ్లు కొట్టివేయడమైనది. ప్రృవసనంలో , ఐ.ఏ.నంబరు 118143/2002 కొట్టివేయడమైనది.

( iii) ఫరీదుద్దీన్ ఖాన్ మరియు ఇతరులు దాఖలు చేసిన యస్ యల్ పి (సి) నంబర్లు 8888–8891/2002 నుండి ఉత్పన్నమయ్యే అన్నీ అప్పీళ్లు కొట్టివేయడమైనది.

( iv) తెలంగాణ రాష్ట్రం దాఖలు చేసిన యస్ యల్ పి (సి) డైరీ నంబరు 19266/2022 నుండి ఉత్పన్నమయ్యే మొత్తం ఐదు అప్పీల్లు మరో అప్పీలుతో కలిపి పేరా 244 లో వెల్లడించిన నిర్ణయం మరియు ఆక్షేపిత తీర్పులోని పేరా 414 (డి)లో నమోదు చేయబడిన ముగింపు రాష్ట్ర ప్రభుత్వానికి కట్టుబడి ఉండాల్సిన అవసరం లేదని తీర్పునిస్తూ కొట్టివేయడమైనది.

( v) సాహెబ్జదీ హమీదున్నిస్సా బేగమ్ యొక్క శాసనరీత్యా వారసులు దాఖలు చేసిన యస్ యల్ పి (సి) నంబరు.24098/2022 నుండి ఉత్పన్నమయ్యే అప్పీలు కొట్టివేయడమైనది.

( vi) టి.పండరీనాథం మరియు ఇతరులు దాఖలు చేసిన యస్ యల్ పి (సి) నంబరు.2203/2002; కె.సుధన్ రెడ్డి మరియు ఇతరులు దాఖలు చేసిన యస్ యల్ పి (సి) నంబర్256/2002; జి.అరుణ కుమారి మరియు ఇతరులు దాఖలు చేసినయస్ యల్ పి (సి) నంబరు.1584/2022 ; జి.రామకృష్ణ రెడ్డి మరియు ఇతరులు దాఖలు చేసిన యస్ యల్ పి (సి) నంబర్ 980/2022 ; సత్యసాయి కొ ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ నుండి వ్యక్తిగత ప్లాట్లు కొనుగోలు చేసిన కె. పార్థసారధి మరియు ఇతరులు దాఖలు చేసిన యస్ యల్ పి (సి) నంబరు. 8872/2022 వారి ఇంప్లీడ్ కోసం దాఖలు చేసిన దరఖాస్తులను కొట్టివేసినప్పటికీ, ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీ మరియు తుది (ఫైనల్) డిక్రీలు

చెల్లనివిగా నిర్ధారించబడినందున మరియు పేరాలు 414(జి) మరియు 414 (ఐ) లలో "తృతీయ పక్షాలు) అన్న పదంఉపయో గించినందున వాళ్ళు సంరక్షితులే.

( vii) అసెట్ రీకన్ స్ట్రక్షన్ కంపెనీ దాఖలు చేసిన అప్పీలు నంబర్లు 2373-2377/2020 నుండి ఉత్పన్నమయ్యే అప్పీళ్లలో చట్టానికి అనుగుణంగా ఋణ గ్రహీతలు మరియు తనఖాదారులకు వ్యతిరేకంగా కొనసాగడానికి అసెట్ రీకంస్ట్రక్షన్ కంపెనీకి ఉన్న హక్కులకు ఎటువంటి భంగం కలగకుండా ఐ.ఏ.నంబరు 112090/2022 కొట్టివేయడమైనది.

( viii) దుర్గా మాతా హౌస్ బిల్డింగ్ రీకన్ స్ట్రక్షన్ కొ ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ దాఖలు చేసిన యస్ యల్ పి (సి) నంబర్లు 2373-2377/2020 నుండి ఉత్పన్నమయ్యే అప్పీల్లలోని ఐ.ఏ.నంబర్లు 36417, 36419 మరియు 36422/2022 కొట్టివేయడమైనది.

.....న్యాయమూర్తి
(వి.రామసుబ్రమనీయన్)

.....న్యాయమూర్తి
(పంకజ్ మిత్తల్)

న్యూఢిల్లీ;
జూన్15,2023.